ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

# సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

సోమవారం 6 జులై 2026 | సంపుటి: 1 సంచిక: 19 పేజీలు 12 వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar Adilabad

## ముంబైకి రెడ్ అలర్ట్

### ముంచెత్తిన కుండపోత వర్షం

**23 గంటల్లో 300 మి.మీ. వరకు వర్షపాతం.. లోతట్టు ప్రాంతాలు జలమయం**

ఆర్థిక రాజధాని ముంబైని భారీ వర్షాలు ముంచెత్తాయి. శనివారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వానలతో నగరం అతలాకు తలమైంది. దీంతో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముంబైకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. రానున్న గంటల్లోనూ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

– ముంబై, సింగిడి



2



## ఖమేనీ అంత్యక్రియల్లో కనిపించని మొజ్తబా!

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ పార్థివ దేహాన్ని చూసేందుకు లక్షలాదిగా అభిమానులు తరలివస్తున్నారు. అయితే, ఈ కార్యక్రమంలో ఖమేనీ కుమారుల్లో ముగ్గురు పాల్గొన్నప్పటికీ.. మరో తనయుడు, ప్రస్తుత సుప్రీం లీడర్ మొజ్తబా మాత్రం హాజరుకాలేదు

- టెహ్రాన్, సింగిడి

2

## కమీషన్ల కోసమే ప్రాజెక్టుల నిర్మాణం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులను రైతుల కోసం కాకుండా కమీషన్ల కోసమే నిర్మించిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. పదేళ్లలో ప్రాజెక్టుల పేరిట రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేశారన్నారు. కాళేశ్వరం డిజైన్ చేసింది.. కట్టింది.. కూలింది.. ఆ పార్టీ హయాంలోనేనని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు కాళేశ్వరం పేరిట రూ.లక్ష కోట్లు నాశనం చేసి ఇప్పుడు నాటకాలాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన తప్పిదాల వల్లే మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు పనికిరాకుండా పోయాయన్నారు. - హైదరాబాద్, జులై 5 (సింగిడి)

2



## పదవి లేకున్నా పార్టీ కోసం పని చేస్తా

### కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

'నాకు పదువులిచ్చినా, ఇవ్వకున్నా రాహుల్‌గాంధీ నాయకత్వంలో పని చేస్తా, నేను కాంగ్రెస్ పార్టీకి దూరంగా లేను' అని మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. చౌటుప్పల్‌లో కోమ టిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ, ఫీనిక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ''కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, కార్యకర్తలను కాపాడుకునేందుకు కృషి చేస్తున్నాను. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావాలంటే ఏం చేయాలి.. ఇచ్చిన హామీలను ఎంత వరకు నెరవేర్చాం.. ప్రజల మనసులను గెల్చుకునేందుకు ఇంకేం చేయాలి.. ప్రభుత్వం నుంచి వాళ్లేం ఆశిస్తు న్నారు అని నిత్యం ఆలోచిస్తున్నాను.

- చౌటుప్పల్, జులై 5 (సింగిడి)

2





**మెట్రో రైలుపై అధ్యయన బాధ్యతలు**

## ఎస్‌బీఐ క్యాప్స్‌కు అప్పగించండి

- **హైదరాబాద్ మెట్రో స్వాధీనంపై కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ**
- **ఫేజ్-1 టేకోవర్, ఫేజ్-2 విస్తరణపై ఎస్బీఐ క్యాప్స్‌తో అధ్యయనం చేయించాలని విజ్ఞప్తి**
- **ప్రక్రియ ఆలస్యం వల్ల నిర్వహణలో అనిశ్చితి, వ్యయం పెరుగుతుందని ఆందోళన**
- **జూన్ 24 సమావేశంలో కుదిరిన అంగీకారాన్ని అమలు చేయాలని కోరిన సీఎం**

హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్–1 స్వాధీనం, ఫేజ్–2 విస్తరణకు సంబం ధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్‌కు ఆదివారం ఆయన ఒక లేఖ రాశారు. మెట్రో ఫేజ్–1 స్వాధీనానికి వీలుగా దాని విలువను లెక్కించేందుకు, అలాగే ఫేజ్–2 ఆర్థిక నిర్మాణాన్ని పరిశీలించేందుకు ఎస్బీఐ క్యాపిటల్ మార్కెట్స్ కు తక్షణమే బాధ్యతలు అప్పగించాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

- హైదరాబాద్, జులై 5 (సింగిడి)

2

**విజయవాడ-హైదరాబాద్ హైవేపై**

## ఘోర ప్రమాదం

### చిన్నారితో సహా నలుగురు మృతి

- **కారును వెనుక నుంచి ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు**
- **నల్గొండ జిల్లా చిట్యాల మండలం వద్ద ఘటన**

2

# ప్రచార హంగు... పరిష్కార రంగు..!

EXCLUSIVE

### రెండేళ్ల ముందే ఎన్నికల రణభేరి

- మాటల యుద్ధంతో పెరుగుతున్న వేడి
- ఎత్తుకు పైఎత్తుతో అధికార—ప్రతిపక్షాల వ్యూహాలు
- ప్రజా సమస్యలా..? ఎన్నికల ఎత్తుగడలా..?
- రాష్ట్రంలో రెండేళ్ల ముందే ప్రచార పర్వానికి తెర




*ఒక చేత్తో చప్పట్లు పడవు అంటారు... నిప్పు లేనిదే పొగ రాదు అంటారు. ప్రస్తుతం తెలంగాణలో కనిపిస్తున్న పరిణామాలు కూడా అదే సామెతలను గుర్తు చేస్తున్నాయి. అధికార పక్షం ఒక నిర్ణయం తీసు కుంటే... దానిపై వెంటనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ వ్యాఖ్యలకు అదే స్థాయిలో సమాధానాలు వస్తున్నాయి. సవాళ్లు, ప్రతిసవాళ్లు, మాటల తూటాలతో రాజకీయ వాతావరణం రోజురోజుకూ వేడెక్కుతోంది. సంక్షేమం, అభివృద్ధి, రైతు సమస్యలు, ఉద్యోగాలు, ఎన్నికల హామీలు... ఏ అంశాన్ని తీసుకున్నా అది వెంటనే చర్చనీయాంశంగా మారుతోంది. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని పార్టీలు ముందస్తు వ్యూహాలకు పదును పెడుతుండటంతో రాష్ట్రంలో ప్రచార హోరు ఇప్పటినుంచే కనిపిస్తోంది.*

హైదరాబాద్ బ్యూరో, జులై 5 (సింగిడి)

**ప్రభుత్వ నిర్ణయాలపై ప్రశ్నల వర్షం..!**

సంక్షేమ పథకాల అమలు, రైతుల ఇబ్బందులు, నిరుద్యోగం, ఆర్థిక పరిస్థితి, అభివృద్ధి పనులు... ఇలా వివిధ అంశాలపై ప్రతిపక్షాలు వరుసగా ప్రశ్నలు సంధిస్తున్నాయి. ఎన్నికల హామీలు పూర్తిగా అమలు కాలేదంటూ ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తున్నాయి.

**విమర్శలకు అధికార పక్షం ధీటైన సమాధానం..!**

ఈ ఆరోపణలన్నీ రాజకీయ ప్రయోజ నాల కోసమే చేస్తున్నవేనని కాంగ్రెస్ నాయకత్వం చెబుతోంది. గత పాలన లోని లోపాలను సరిదిద్దుతూ ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని స్పష్టం చేస్తోంది. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన వారే అనవ సర విమర్శలకు దిగుతున్నారని ఎదు రుదాడి చేస్తోంది.

**ప్రతి పరిణామం ప్రచార అస్త్రమేనా..?**

చిన్న సంఘటన జరిగినా... పెద్ద నిర్ణయం వచ్చినా... వెంటనే అది చర్చకు కేంద్రబిందు వుగా మారుతోంది. పరిపాలన, సంక్షేమం, నియామకాలు, బదిలీలు, అభివృద్ధి పనులు... దాదాపు ప్రతి అంశంపైనా మాటల పోరు కొనసాగుతోంది. దీంతో ప్రజా సమస్యల కంటే రాజకీయ వాదోపవా దాలకే ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోందనే అభి ప్రాయాలు వినిపిస్తున్నాయి.

**సభలు... మీడియా వేదికగా మాటల పోరు!**

ప్రెస్‌మీట్లు, సభలు, మీడియా సమావేశాలు పరస్పర విమర్శలకు ప్రధాన వేదికలుగా మారాయి. ఒకవైపు చేసే వ్యాఖ్యలకు మరోవైపు వెంటనే ప్రతిస్పందన వస్తోంది. దీంతో రాష్ట్రంలో రాజకీయ వేడి ఎప్పటికప్పుడు కొన సాగుతోంది.

**ప్రజా సమస్యలా... ప్రచార వ్యూహాలా..?**

రైతులు, ఉద్యోగాలు, పెట్టుబడులు, పరిశ్ర మలు, విద్య, వైద్యం వంటి అంశాలపై విస్తృత చర్చ జరగాల్సిన సమయంలో విమర్శలు, ప్రతి విమర్శలే ప్రధాన అజెండాగా మారుతున్నా యనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పరిష్కా రాల కంటే ప్రచారానికే అధిక ప్రాధాన్యం ఇస్తు న్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

**లక్ష్యం ఎన్నికలేనా..?**

స్థానిక సంస్థలు, ఎమ్మెల్సీ ఎన్నికలు, ఆ తర్వాతి అసెంబ్లీ ఎన్నిక లను దృష్టిలో పెట్టుకుని అన్ని పార్టీలు తమ బలాన్ని పెంచుకునే పనిలో ఉన్నాయి. అధికార పక్షం తన పాలనను ప్రజల్లోకి తీసు కెళ్తుండగా... ప్రత్యర్థులు వైఫల్యాలను ప్రధాన అస్త్రంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు.

**ఎత్తుకు పైఎత్తుతో సాగుతున్న రాజకీయ చదరంగం!**

ఒకరి వ్యాఖ్యలకు మరొకరు వెంటనే స్పందించడం... ఆధారాలతో ఎదురుదాడి చేయడం... ప్రతి పరిణామాన్ని తమకు అనుకూలంగా మలచుకోవడం ఇప్పుడు సాధార ణంగా మారింది. ఈ మాటల యుద్ధం రానున్న రోజుల్లో మరింత ఉధృతం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. చివరకు ఈ రాజకీయ చదరంగంలో ఎవరి వ్యూహం ఫలిస్తుంది... ప్రజలు ఎవరిని ఆదరిస్తారు అన్నది ఎన్నికల సమరంలో తేలనుంది.

**వారం రోజుల పాటు ప్రాజెక్టును**

## కేసీఆర్ కు అప్పగించండి



### నీరు అందించి చూపిస్తాం: కేటీఆర్

- **కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిన కేటీఆర్ బృందం**
- **పర్యటనను అడ్డుకునేందుకు పోలీసుల యత్నం, చోటుచేసుకున్న ఉద్రిక్తత**
- **లక్ష క్యూసెక్కుల గోదావరి నీటిని ప్రభుత్వం వృథా చేస్తోందని కేటీఆర్ ఆరోపణ**
- **చేతకాకపోతే వారం రోజులు ప్రాజెక్టును కేసీఆర్‌కు అప్పగించాలని సవాల్**
- **ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాళేశ్వరం పర్యటనలో ఉద్రిక్తత నెలకొంది. హైదరాబాద్ నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కన్నెపల్లి పంప్‌హౌస్‌కు వెళుతున్న కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతల కాన్వాయ్‌ను పోలీసులు పలుచోట్ల అడ్డుకునే ప్రయత్నం చేయడంతో వాగ్వాదం జరిగింది. కాళేశ్వరం వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొల గించుకుని బీఆర్ఎస్ నేతలు పంప్‌హౌస్ వైపునకు దూసుకెళ్లారు.

- భూపాలపల్లి, జూలై 5 (సింగిడి)

2

## బీజేపీ వస్తే కూల్చివేతలు ఖాయం

### ఒవైసీ సోదరులకు భయమంటే ఏంటో చూపిస్తాం: బండి సంజయ్

ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, ఆ పార్టీ తీరుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న రాజకీయ అండతోనే ఒవైసీ బరితెగించి మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. చివరికి న్యాయస్థానాలను కూడా గౌరవించకుండా, హైకోర్టునే బెదిరించేలా ఒవైసీ వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు.

- హైదరాబాద్, జులై 5 (సింగిడి)



2

## ఒకటి కూల్చితే వంద సంస్థలు కడతాం


### విద్యాసంస్థలను ఎలా కాపాడుకోవాలో మాకు తెలుసు

**ఫాతిమా కాలేజీ అంశంపై అక్బరుద్దీన్ ఒవైసీ హాట్ కామెంట్స్**

ఫాతిమా కాలేజీ అంశంపై చాంద్రయణగుట్ట ఎమ్మెల్యే, ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ స్పందించారు. మా విద్యాసంస్థలను కూల్చివే స్తామని అంటున్నారని ఒక సంస్థను కూల్చేస్తే వందల విద్యా సంస్థలు కడతామన్నారు.

- హైదరాబాద్, జులై 5 (సింగిడి)





**పేదరికంపై**

## పీ4 అస్త్రం

**ప్రకటించిన సీఎం చంద్రబాబు**

- **బంగారు కుటుంబాలకు అండగా నిలుస్తున్న మార్గదర్శులు, కార్పొరేట్ సంస్థలు**
- **కుప్పం ఉద్యాన ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం ఐటీసీ సంస్థతో ఒప్పందం**
- **గంగా-కావేరి నదుల అనుసంధానం జరగాలని ఆకాంక్షించిన ముఖ్యమంత్రి**
- **రైతులు ప్రకృతి సేద్యం వైపు మళ్లాలని, ఆధునిక పద్ధతులు పాటించాలని పిలుపు**

2

**జర్నలిస్టుల సంక్షేమానికి**

## సమష్టి కృషి అవసరం

### రైల్వే రాయితీ పాసుల కోసం కేంద్రంతో చర్చిస్తా: బండారు దత్తాత్రేయ




ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు, మీడియా యాజమాన్యాలు, పాత్రికేయ సంఘాలు సమన్వయంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీజేఏ) రాష్ట్ర కార్యవర్గ సమా వేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

- హైదరాబాద్, జూలై 5 (సింగిడి)

2

## ప్రమాదకర దిశలో పోలీసు వ్యవస్థ

### వైసీపీ అధినేత జగన్ విమర్శ

- **రాజకీయ ప్రత్యర్థులను అణచివేసేందుకే ఈ ధోరణి అని ఆరోపణ**
- **నిజమైన నేరాలను వదిలేసి సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెడుతున్నారని ధ్వజం**
- **ఇది ప్రజాస్వామ్యంపై దాడి అని, రాజ్యాంగ హక్కులను కాలరాయడమేనని వ్యాఖ్య**



2

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం Singidi ఆదివారం 5 జులై 2026



# జర్నలిస్టుల సంక్షేమానికి సమష్టి కృషి అవసరం

జర్నలిస్టుల వృత్తి గౌరవాన్ని కాపాడుతూ వారి సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని దత్తాత్రేయ పేర్కొన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా పాత్రికేయులు తమ నైపుణ్యాలను మరింత మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, గృహ వసతి, పెన్షన్ వంటి సంక్షేమ పథకాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు సానుకూలంగా వ్యవహరించాలని కోరారు. గతంలో అమలులో ఉన్న జర్నలిస్టుల రైల్వే ప్రయాణ రాయితీ పాసుల పునరుద్ధరణ అంశాన్ని మరోసారి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. వృత్తిపరమైన అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ సౌకర్యం పునరుద్ధరణకు తనవంతు ప్రయత్నం కొనసాగిస్తానన్నారు. టీజేఏ అడ్వైజరీ కమిటీ చైర్మన్ ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం టీజేఏకు గుర్తింపు ఇవ్వడంతో అన్ని జిల్లాల్లో అక్రిడిటేషన్ కమిటీలు ఏర్పాటయ్యాయని తెలిపారు. జిల్లా స్థాయిలో సభ్యత్వ విస్తరణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్‌యూజే(ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు ఉక్కల్కర్ రాజేందర్ నాథ్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు. రైల్వే రాయితీ పాసుల పునరుద్ధరణ అంశాన్ని పలుమార్లు కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. టీజేఏకు ప్రభుత్వ గుర్తింపు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సహకరించిన బండారు దత్తాత్రేయకు కృతజ్ఞతలు తెలిపారు. టీజేఏ రాష్ట్ర అధ్యక్షుడు రమణరావు మాట్లాడుతూ, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాల్లో ఎదురయ్యే సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ నిజాముద్దీన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఏఎస్ రావు జర్నలిస్టుల సంక్షేమంపై మాట్లాడారు. ఈ సమావేశంలో ఎన్‌యూజే(ఐ) కార్యవర్గ సభ్యుడు ధన్నారపు రాజలింగం, టీజేఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీ, ఉపాధ్యక్షుడు ఖాసీం, కార్యదర్శి నాగస్వామి, కోశాధికారి ఖలీల్ అహ్మద్, మాజీ ఉపాధ్యక్షుడు చింతల నీలకంఠం, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.

# మెట్రో రైలుపై అధ్యయన బాధ్యతలు ఎస్‌బీఐ క్యాప్స్‌కు అప్పగించండి



ఫేజ్-1 స్వాధీన ప్రక్రియ సుదీర్ఘంగా సాగడం వల్ల ప్రాజెక్టు నిర్వహణలో రోజువారీ సవాళ్లు, అనిశ్చితి నెలకొంటున్నాయని సీఎం తన లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. "ఈ జాప్యం ఫేజ్-2 డీపీఆర్‌ల ఆమోదం, నిధుల సమీకరణ ఏర్పాట్లపై ప్రభావం చూపుతోంది. దీనివల్ల ప్రాజెక్టు అమలు ఆలస్యమై, కాలాతీతం కావడం వల్ల ఫేజ్-2 వ్యయం పెరిగే ప్రమాదం ఉంది" అని ఆయన పేర్కొన్నారు. జూన్ 24న ఢిల్లీలో కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, కిషన్ రెడ్డిల సమక్షంలో మంత్రి మనోహర్ లాల్‌తో జరిగిన చర్చలను రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆ సమావేశంలో, మెట్రో ఫేజ్-1 స్వాధీనం, దాని అధిక వడ్డీ రుణాల రిఫైనాన్సింగ్‌తో పాటు ఫేజ్-2 విస్తరణకు నిధుల సమీకరణపై అధ్యయనం చేసే బాధ్యతను ఎస్బీఐ క్యాప్స్‌కు అప్పగించాలని అంగీకారం కుదిరిందని తెలిపారు. సమావేశం జరిగి చాలా కాలం గడిచినా, ఎస్బీఐ క్యాప్స్‌కు ఇప్పటికీ బాధ్యతలు అప్పగించలేదని, విధివిధానాలు ఖరారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయలేదని సీఎం తన లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రక్రియ సమన్వయం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నోడల్ అధికారిగా నియమించిందని గుర్తు చేశారు. ఢిల్లీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వేగంగా అమలు చేసి, ఫేజ్-1 స్వాధీన ప్రక్రియను పూర్తి చేసి, ఫేజ్-2 విస్తరణకు మార్గం సుగమం చేసేలా చూడాలని కోరారు. ఇదే అంశంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కూడా సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాసి, సంబంధిత మంత్రిత్వ శాఖలతో మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు.

# పదవి లేకున్నా పార్టీ కోసం పని చేస్తా

మొదట్నుంచీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న కార్యకర్తలు చాలా మంది ఉన్నారు. వాళ్లకు అన్యాయం జరుగకూడదనే తప్పనిసరి పరిస్థితుల్లో యాదగిరిగుట్ట దేవస్థాన కమిటీ గురించి మాట్లాడాల్సి వచ్చింది. అది పార్టీకి వ్యతిరేకం చేయాలనో, ముఖ్యమంత్రికి వ్యతిరేకమో, ప్రభుత్వానికి చెడ్డ పేరు రావాలనో అలా మాట్లాడలేదు. నేను ఇటీవల రాహుల్‌గాంధీని కలిశాను. ఆయన నాకిచ్చినంత సమయం తెలంగాణ రాష్ట్రంలో ఇంకెవ్వరికీ ఇచ్చి ఉండరు. పార్టీ, ప్రభుత్వ పనితీరుపై, నా కుటుంబ నేపథ్యం గురించి అడిగారు. రాబోయే రోజుల్లో పార్టీ కోసం ఎలా.. ఏం చేస్తే బాగుంటుందని అడిగారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలనే లక్ష్యంతో నేను పని చేస్తా'' అని అన్నారు.

# కమీషన్ల కోసమే ప్రాజెక్టుల నిర్మాణం

సచివాలయంలో జలవనరులశాఖ అధికారులతో కలిసి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ''మూడు బ్యారేజీల్లో నీరు నిల్వ చేయొద్దని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) చెప్పింది. ఫౌండేషన్‌లో లోపాలు ఉన్నాయని నిపుణులు తెలిపారు. నీరు నిల్వ చేస్తే మేడిగడ్డ కొట్టుకుపోతుందని.. భద్రాచలంతో పాటు పలు గ్రామాలు మునిగిపోతాయని ఇంజినీర్లు చెప్పారు. బీఆర్ఎస్ నేతల కక్కుర్తితో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగింది. కమీషన్ల కోసమే ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చారు. ఎక్కువ ఖర్చు చేస్తే ఎక్కువ కమీషన్లు వస్తాయని భావించారు. ప్రాజెక్టు సరిగా నిర్మించి ఉంటే వినియోగించేందుకు మాకు అభ్యంతరం లేదు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లు దింపే పరిస్థితి లేదు. గేట్లు దింపి నీరు నిల్వ చేయకుండా ఎత్తిపోయలేం. ప్రాణహిత- చేవెళ్లపై రూ.11వేల కోట్లు ఖర్చు చేశాక ప్రాజెక్టును మార్చారు. రీడిజైనింగ్ చేసిన కొత్త ప్రాజెక్టు పూర్తికి రూ.1.20లక్షల కోట్లు అవసరమని కాగ్ ఆనాడే చెప్పింది'' అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

# ఖమేనీ అంత్యక్రియల్లో కనిపించని మొజ్తబా!

ఇరాన్ అధికారిక మీడియా ప్రకారం.. ప్రార్థనల వేళ అలీ ఖమేనీ శవపేటిక వద్ద ముగ్గురు కుమారులు మొస్తఫా, మెయిసమ్, మసౌద్ ఖమేనీలు నిలబడి కనిపించారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్, పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘెర్ ఘాలిబఫ్, విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ, ఐఆర్‌జీసీ చీఫ్ కమాండర్ అహ్మద్ వాహిదీలు కూడా పాల్గొన్నారు. అయితే, సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మొజ్తబా ఖమేనీ బహిరంగంగా కనిపించకపోవడం, తాజాగా తండ్రి అంత్యక్రియలకు దూరంగా ఉండటంపై చర్చ జరుగుతోంది. వారం క్రితం ఆయన సతీమణి అంత్యక్రియల్లోనూ మొజ్తబా కనిపించలేదు. అయితే, భద్రతా కారణాల వల్ల ఆయన హాజరుకావడం లేదని ఇరాన్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించినట్లు తెలిసింది. అలీ ఖమేనీకి ఇద్దరు కుమార్తెలు ఉండగా వీరిలో ఒకరు ఫిబ్రవరి 28 నాటి దాడుల్లోనే ప్రాణాలు కోల్పోయారు.

**అమెరికా ఎన్నటికీ అర్థం చేసుకోదు..**

మరోవైపు, తాము అనుకుంటే ఖమేనీ అంత్యక్రియల సమయంలోనే అక్కడున్న నాయకులందరినీ ఒక్కదెబ్బతో చంపేవాళ్లమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ మండిపడింది. ఖమేనీ మరణంతో ఆయన అభిమానులు పడుతున్న వేదనను అమెరికా ఎన్నటికీ అర్థం చేసుకోలేదని పేర్కొంది.

# వారం రోజుల పాటు ప్రాజెక్టును కేసీఆర్‌కు అప్పగించండి

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో భయం మొదలైందని, అందుకే తమ పర్యటనను అడ్డుకుంటోందని విమర్శించారు. లక్ష క్యూసెక్కుల గోదావరి జలాలు వృథాగా సముద్రంలోకి పోతుంటే, ఎగువన ఉన్న మిడ్ మానేరు, కాళేశ్వరం సహా ఏ రిజర్వాయర్‌లోనూ నీరు లేదని అన్నారు. దీంతో రైతులు విత్తనాలు కూడా వేయలేని దుస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "కన్నెపల్లి పంప్‌హౌస్‌లోని మోటార్లు ఆన్ చేస్తే తెలంగాణ మొత్తం సస్యశ్యామలం అవుతుంది. మాజీ సీఎం కేసీఆర్ ఆ విధంగా ప్రాజెక్టును డిజైన్ చేశారు. ప్రభుత్వానికి చేతకాకపోతే వారం రోజుల పాటు ప్రాజెక్టును కేసీఆర్‌కు అప్పగించండి, రైతులకు నీరందిస్తాం" అని కేటీఆర్ సవాల్ విసిరారు. రైతులకు నీళ్లిస్తే యూరియా, మద్దతు ధర, బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే భయంతోనే సీఎం కావాలనే నీటిని వృథా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని, తమను అడ్డుకోవడం ద్వారా తన అసమర్థతను బయటపెట్టుకుంటోందని విమర్శించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీటిని వృథాగా సముద్రంలోకి వదులుతోందని ఆరోపిస్తూ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని వివరించేందుకు కేటీఆర్ ఈ పర్యటన చేపట్టారు. సుమారు 40 కార్లతో కూడిన కాన్వాయ్‌ను వరంగల్ జిల్లా పెంబర్తి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఇంత పెద్ద కాన్వాయ్‌కు అనుమతి లేదని చెప్పగా, కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాసేపు వాగ్వాదం అనంతరం కాన్వాయ్ ముందుకు సాగింది.



# పేదరికంపై పీ4 అస్త్రం



**కుప్పం, జులై 5 (సింగిడి)**

పేదరిక నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యంతో కూడిన శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 'పీ4' (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్ ఫర్ ప్రాస్పెరిటీ) కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. ఒకవైపు పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేస్తూనే, మరోవైపు రైతుల ఆదాయాన్ని పెంచేలా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. తన కుప్పం పర్యటనలో భాగంగా ఆదివారం ఆయన వేర్వేరు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా 'బంగారు కుటుంబాలు', 'మార్గదర్శుల'తో సమావేశమవగా, అనంతరం రైతులతో ఆత్మీయ పలకరింపులో మాట్లాడారు. పేదల జీవితాలను బంగారు మయం చేయాలనే లక్ష్యంతోనే పీ4 విధానాన్ని అమలు చేస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం కింద ఎంపిక చేసిన 'బంగారు కుటుంబాల' ఆర్థిక, సామాజిక అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ సమావేశంలో బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న మెగా, అదానీ, టీవీఎస్ మోటార్స్ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. "బంగారు కుటుంబాలు కేవలం ప్రభుత్వ సాయంపై ఆధారపడకూడదు. ఆర్థికంగా ఎదిగి ఇతరులకు సాయం చేసే స్థాయికి చేరుకోవాలి. ఇందుకోసం మార్గదర్శులు, బంగారు మిత్రలు ప్రతి కుటుంబాన్ని అధ్యయనం చేసి, వారి అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించాలి," అని సీఎం సూచించారు.

సమాజంలోని ఉన్నత వర్గాల్లోని 10 శాతం మంది, పేదరికంలో ఉన్న 20 శాతం కుటుంబాలకు అండగా నిలవాలనే 'ఎంబీకే-10:20' నమూనాతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 12 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించగా, వారికి చేయూతనివ్వడానికి 1.10 లక్షల మంది మార్గదర్శులు ముందుకు రావడం శుభపరిణామమని అన్నారు. కుప్పం నియోజకవర్గంలో 9 వేల బంగారు కుటుంబాల అభివృద్ధి బాధ్యతను అదానీ, టీవీఎస్, మెగా సంస్థలకు అప్పగించినట్లు తెలిపారు.

**కుప్పం ఉత్పత్తులకు జాతీయ మార్కెట్**

అనంతరం రైతులతో జరిగిన సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కాడా), ప్రముఖ సంస్థలైన ఐటీసీ, వీఐఎస్వీలతో ముఖ్యమంత్రి సమక్షంలో కీలక ఒప్పందాలు జరిగాయి. కుప్పంలోని పండ్లు, కూరగాయల క్లస్టర్ల నుంచి ఉత్పత్తులను బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి మెగాసిటీలకు మార్కెటింగ్ చేసేందుకు ఐటీసీతో ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా, 1000 ఎకరాల్లో 10 వేల టన్నుల టమాటాలను పండించి ఎగుమతి చేసేందుకు ఐటీసీ ప్రణాళికలు సిద్ధం చేసింది. దీనికోసం రూ.8 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయనుంది.

**నదుల అనుసంధానం జరగాలి**

దేశంలో కరవును శాశ్వతంగా తరిమికొట్టాలంటే నదుల అనుసంధానం జరగాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. "గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రహదారుల తరహాలోనే గంగా-కావేరి, మహానది-కావేరి నదులను అనుసంధానిస్తే దేశంలో నీటి సమస్య తీరుతుంది. హంద్రీనీవా నీటిని కుప్పం ప్రాంతానికి తీసుకొచ్చాం. త్వరలోనే శ్రీశైలం నుంచి తిరుపతిలోని కల్యాణి డ్యామ్ వరకు నీటిని తరలిస్తాం," అని ఆయన హామీ ఇచ్చారు. రైతులు ఆధునిక పద్ధతులతో పాటు ప్రకృతి సేద్యం వైపు మళ్లాలని సీఎం పిలుపునిచ్చారు. పురుగుమందులు లేని సేద్యంతో పండించిన పంటలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉందని గుర్తు చేశారు. కుప్పం ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్, పౌల్ట్రీ, డెయిరీ రంగాల్లో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, 'పూర్వోదయ స్కీమ్' కింద రాయలసీమకు లక్ష కోట్ల పెట్టుబడులు రానున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్, జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదకర దిశలో పోలీసు వ్యవస్థ

## వైసీపీ అధినేత జగన్ విమర్శ

**విజయవాడ, జులై 5 (సింగిడి)**

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వంలో పోలీసు యంత్రాంగం అత్యంత ప్రమాదకరమైన దిశగా పయనిస్తోందని వైసీపీ అధినేత జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన 'ఎక్స్' వేదికగా చంద్రబాబు పాలనపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తనను ప్రశ్నించిన వారిని, రాజకీయంగా వ్యతిరేకించే వారిని అణచివేసేందుకు చంద్రబాబు పోలీసు వ్యవస్థను ఒక సాధనంగా మార్చుకుంటున్నారని, ఇది రాష్ట్రాన్ని పెను ప్రమాదంలోకి నెడుతోందని ఆరోపించారు.

"చంద్రబాబు గారూ... రాష్ట్రానికి కావాల్సింది 'రౌడీ పోలీసింగ్' కానీ, 'జంగిల్ రాజ్' కానీ కాదు. ప్రజలకు భద్రత కల్పించే పరిపాలన, బాధితులకు న్యాయం చేసే వ్యవస్థ, చట్టం ముందు అందరూ సమానమే అని విశ్వసించే సమాజం కావాలి. రాజకీయ ఆదేశాలతో కాకుండా రాజ్యాంగబద్ధంగా పనిచేసే పోలీసు వ్యవస్థ మనకు అవసరం" అని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు. చంద్రబాబు తన దుర్మార్గపు పాలనతో రాష్ట్రవ్యాప్తంగా విష బీజాలు నాటారని, అవి క్రమంగా మొలకెత్తి విష వృక్షాలుగా మారుతున్నాయని జగన్ అభివర్ణించారు. పోలీసుల పనితీరును ప్రశ్నిస్తూ జగన్ పలు ఘటనలను ఉదహరించారు. "పిల్లలు కనపించకుండా పోతే దర్యాప్తులో వేగం ఉండదు. మహిళలపై నేరాలకు సంబంధించి ఫిర్యాదులు చేసినా చర్యలు శూన్యం. గిరిజన మహిళను వివస్త్రను చేసి కొట్టినా అరెస్టులు జరగవు. కానీ, సోషల్ మీడియాలో మిమ్మల్ని ప్రశ్నిస్తే మాత్రం కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం, చిత్రహింసలకు గురిచేయడం, నాన్-బెయిలబుల్ సెక్షన్లు ప్రయోగించడం వంటివి చేస్తారా?" అని జగన్ ప్రభుత్వాన్ని నిలదీశారు.

ఈ సందర్భంగా కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో నెల రోజుల క్రితం అదృశ్యమైన చిన్నారి జ్ఞానేశ్వరి కేసు, పెద్దాపురంలో మానసిక వికలాంగురాలిపై జరిగిన లైంగిక దాడి కేసు నమోదులో జాప్యం, నెల్లూరు జిల్లాలో మాజీ టీడీపీ కౌన్సిలర్ ఒక గిరిజన మహిళను వివస్త్రను చేసి దాడి చేసిన ఘటనను ఆయన ప్రస్తావించారు. సాయి కృష్ణ కస్టడీ మరణం, అతని మృతదేహం అదృశ్యం కావడం రాష్ట్రాన్ని కుదుపునకు గురిచేసిందని, అతని తల్లి అడిగే ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం లేదని అన్నారు.

క్రాంతి కుమార్ ఆత్మహత్య, అతను ఇచ్చిన మరణ వాంగ్మూలం, దాన్ని ప్రజలు సోషల్ మీడియాలో ప్రత్యక్షంగా చూడటం తీవ్రంగా కలచివేసిందన్నారు. గంగమ్మ, తిరుపతమ్మ కస్టడీ మరణాలు, పోలీసు వేధింపుల కారణంగా కళావతి ఆత్మహత్య చేసుకోవడం వంటి ఘటనలు రాష్ట్ర పోలీసు వ్యవస్థకు తీవ్ర అప్రతిష్టను తెచ్చిపెట్టాయని, అయినా మీ తీరు మారడం లేదని మండిపడ్డారు.

ప్రజల దృష్టిని మళ్లించేందుకే చంద్రబాబు ఈ పంథాను ఎంచుకున్నారని జగన్ ఆరోపించారు. సాధారణ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయకుండా, ప్రతి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను ఆదేశించి సోషల్ మీడియా కార్యకర్తలపై నాన్-బెయిలబుల్ సెక్షన్లు పెట్టించి, వారి కేసులను వ్యవస్థీకృత నేరాలతో ముడిపెడుతున్నారని, ఇది అత్యంత ప్రమాదకరమైన ధోరణి అని హెచ్చరించారు. "ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వారిని భయపెట్టాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడమే అవుతుంది" అని జగన్ తెలిపారు. యూట్యూబర్, జర్నలిజంలో ఉస్మానియా యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్ట్ అయిన కేవీఆర్‌ను ఎలాంటి చట్టపరమైన ప్రక్రియలు పాటించకుండా భారీ పోలీసు బలగంతో హైదరాబాద్ నుంచి తీసుకువచ్చి, అతను చేయని నేరాలకు ఎఫ్ఐఆర్‌లో ఇరికించి జైల్లో పెట్టడం అత్యంత దారుణమని జగన్ ఖండించారు. మరో యూట్యూబర్ రావణ్ విషయంలో నాలుగు వేర్వేరు కోర్టులు బెయిల్ మంజూరు చేసినా, విపరీతమైన అహంకారంతో మీ అనుచరులు నేరుగా పోలీస్ స్టేషన్లపై దాడి చేశారని, పోలీసులు మౌన ప్రేక్షకులుగా మిగిలిపోయారని ఆరోపించారు.

"చంద్రబాబు గారూ... గతంలో మీరు, పవన్ కల్యాణ్, లోకేశ్, మీ పార్టీ నాయకులు ఉపయోగించిన పదాలు, అడిగిన ప్రశ్నలనే ఇప్పుడు ఈ వ్యక్తులు అడుగుతున్నారు. ఆ లెక్కన మీ మీద కూడా అవే కేసులు పెట్టాలి కదా? విమర్శించే వారిని నేరస్థులుగా చిత్రీకరించడం, చంపాలనే ఉద్దేశంతో పోలీస్ స్టేషన్లపై మీ వాళ్లను పంపడం, పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం ప్రజాస్వామ్యానికి ప్రమాద సంకేతాలు. ఇది రాజ్యాంగ హక్కులపై దాడి, ప్రజాస్వామ్య విలువలపై దాడి" అని జగన్ ఉద్ఘాటించారు.





**విజయవాడ-హైదరాబాద్ హైవేపై**

# ఘోర ప్రమాదం

**నల్గొండ, జులై 5 (సింగిడి)**

నల్గొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై జరిగిన ఈ దుర్ఘటనలో ఎనిమిదేళ్ల బాలుడితో సహా నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాద ఘటన చిట్యాల మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రాథమిక సమాచారం ప్రకారం.. చిట్యాల మండలం పెద్దకాపర్తి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. హైదరాబాద్ వైపు వెళ్తున్న కారును వెనుక నుంచి అతివేగంగా వచ్చిన ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద ధాటికి కారు పూర్తిగా నుజ్జునుజ్జయింది. ప్రమాదంలో మృతి చెందిన వారంతా తూర్పుగోదావరి జిల్లా కాకినాడకు చెందిన ఒకే కుటుంబ సభ్యులుగా గుర్తించారు. వీరు ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నట్లు సమాచారం. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కారు డ్రైవర్‌ను నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ముంబైకి రెడ్ అలర్ట్

ఆదివారం ఉదయం 8 గంటల వరకు నగరంలోని పలు ప్రాంతాల్లో 200 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. అత్యధికంగా విక్రోలి వెస్ట్‌లో 310.6 మి.మీ. వర్షం కురవగా, కొలాబా పంపింగ్ స్టేషన్ వద్ద 306.6 మి.మీ., టాగోర్ నగర్‌లో 301.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. పలుచోట్ల ఇళ్లు కూలగా, చెట్లు విరిగిపడ్డాయి. రోడ్లు, రైల్వే ట్రాక్‌లపైకి నీరు చేరడంతో రవాణా వ్యవస్థకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సబర్బన్ రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ప్రజలను అప్రమత్తం చేసింది. అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించింది. సహాయం కోసం 1916 హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించాలని తెలిపింది. ఆదివారం మధ్యాహ్నం 3:22 గంటలకు సముద్రంలో 4.19 మీటర్ల ఎత్తున అలలు ఎగిసిపడే అవకాశం ఉందని, తీర ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. గంటకు 55 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. థానే, నవీ ముంబై, పాల్ఘర్ వంటి సమీప ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

# బీజేపీ వస్తే కూల్చివేతలు ఖాయం

అడ్డగోలుగా తప్పులు చేస్తూ మళ్లీ హైకోర్టునే ప్రశ్నిస్తారా? అంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఐఎం నేతలకు కోర్టులు అన్నా, చట్టాలు అన్నా అస్సలు గౌరవం లేదని ధ్వజమెత్తారు. చెరువులను ఆక్రమించుకుని విద్యాసంస్థలను నిర్మించడమే ఒక పెద్ద తప్పని, దీనిపై హైకోర్టు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా ఒవైసీ ఎందుకు జాప్యం చేస్తున్నారని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో ఫాతిమా విద్యా సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నోరెదపడం లేదని ఆయన నిలదీశారు. గండిపేట ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న విద్యాసంస్థలకు కూల్చివేస్తామంటూ నోటీసుల మీద నోటీసులు ఇస్తున్న ప్రభుత్వం.. ఒవైసీ ఆధ్వర్యంలోని ఫాతిమా విద్యా సంస్థల జోలికి ఎందుకు వెళ్లడం లేదు? ఒవైసీకి ఒక న్యాయం.. ఇతరులకు ఇంకో న్యాయమా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఒవైసీ నేతృత్వంలోని సదరు విద్యాసంస్థ గతంలో మిలిటెంట్లకు షెల్టర్ ఇచ్చింది నిజం కాదా? అని బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. అక్కడ విద్యార్థులకు చదువు చెప్పే ముసుగులో మిలిటెంట్లను తయారు చేస్తున్నారా? అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. తెలంగాణలో రేపు బీజేపీ అధికారంలోకి రాగానే అక్రమంగా కట్టిన ఫాతిమా విద్యాసంస్థలను కూల్చివేస్తామని బండి సంజయ్ స్పష్టం చేశారు. అక్రమార్కులకు, అవినీతిపరులకు భయమంటే ఏమిటో చూపిస్తామన్నారు. అయితే, ఆ విద్యా సంస్థల్లో చదువుకుంటున్న అమాయక విద్యార్థుల భవిష్యత్తు చెడిపోకుండా, వారికి ప్రభుత్వం తరఫున ప్రత్యామ్నాయ విద్యావకాశాలను చూపిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు.

# ఒకటి కూల్చితే వంద సంస్థలు కడతాం

విద్యాసంస్థలను ఎలా కాపాడుకోవాలో మాకు తెలుసన్నారు. మమ్మల్నీ భయపెట్టాలని చూస్తున్నారని ఇలాంటి బెదిరింపులు గతంలో చాలానే చూశామన్నారు. మీ బెదిరింపులకు మేం లొంగం అని హెచ్చరించారు. మేం అవినీతికి పాల్పడలేదని ఎలాంటి మోసాలు చేయలేదన్నారు. మా విద్యాసంస్థలు ఉన్నా లేకపోయినా విద్యార్థులకు చదువు చెప్పిస్తామన్నారు.

**వారం రోజులు గడువు విధించిన హైకోర్టు:**

కాగా చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ స్థలాల కాపాడటమే లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రా.. ఒవైసీ కుటుంబానికి చెందిన ఫాతిమా కాలేజీ సల్కం చెరువు ఎఫ్టీఎల్ లో నిర్మించారని దీన్ని తొలగిస్తామని గతంలో ప్రకటించింది. అయితే అక్కడ ఎలాంటి కూల్చివేతలు జరపకపోవడంతో ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్. పేదల కోసం పని చేస్తున్న కాలేజీ కాబట్టి సామాజిక కోణంలో ఆలోచించి చర్యలు తీసుకోలేకపోతున్నామని ప్రకటించారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం పాతిమా విద్యాసంస్థల విషయంలో తెలంగాణ పాఠశాల విద్యాశాఖ హైకోర్టుకు కీలక వివరణ ఇచ్చింది. హైదరాబాద్ జిల్లా బండ్లగూడ మండలం బండ్లగూడ విలేజ్ సర్వే నెంబర్ 62లోని సల్కం చెరువు ఎఫ్టీఎల్‌లో కట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఫాతిమా ఒవైసీ విద్యాసంస్థకు ఎలాంటి అనుమతి లేదని పాఠశాల విద్యాశాఖ హైకోర్టుకు వెల్లడించింది. ఈ క్రమంలో భవన అనుమతులు, ఎఫ్టీఎల్ నిర్ధారణ తదితర అంశాలపై వారం రోజుల్లోగా కౌంటర్లు దాఖలు చేయాలని ఆయా శాఖలను ఆదేశించింది. లేనిపక్షంలో ఈనెల 9వ తేదీ వరకు అందుబాటులో ఉన్న సమాచారంతోనే ఉత్తర్వులు జారీ చేస్తామని హెచ్చరించింది. ఈ క్రమంలో అక్బరుద్దీన్ ఒవైసీపై వ్యాఖ్యలు చేయడం ఆసక్తిగా మారింది.

# బంగాళాఖాతంలో వాయుగుండం..

## ఉత్తరాంధ్రకు భారీ వర్ష సూచన

**విజయవాడ, జులై 5 (సింగిడి)**

వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ఈ వాయుగుండం ఉత్తర ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉన్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) ఆదివారం వెల్లడించింది. ప్రస్తుతం ఇది ఒడిశాలోని బాలాసోర్‌కు 50 కిలోమీటర్ల దూరంలో, చాంద్‌బలి, దిఘాలకు చెరో 60 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని అధికారులు తెలిపారు. ఈ వాయుగుండం పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ రానున్న 24 గంటల్లో చాంద్‌బలి-దిఘా మధ్య బాలాసోర్ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలోని ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ పేర్కొంది. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలిక పాటి జల్లులు పడే అవకాశం ఉందని తెలిపింది.

ప్రభాతనవ
SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం
6-7-2026



రావుల శేషగిరి గారి ప్రజాసేవా ప్రయాణాన్ని ప్రత్యేకంగా కొనియాడుతూ, ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ వరుసగా ఎన్నికల్లో విజయం సాధించడం ఆయనకు ప్రజల్లో ఉన్న అపార ఆదరణకు నిదర్శ నమని అన్నారు. ఒకసారి కౌన్సిలర్‌గా, మూడు సార్లు కార్పొరేటర్‌గా, ఒకసారి జీహెచ్ఎంసీ నాలా కమిటీ చైర్మన్‌గా, మూడు సార్లు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యునిగా బాధ్యతలు నిర్వహించి గాజుల రామారం ప్రాంత అభివృద్ధికి విశేష సేవలందించారని ఎంపీ ఈటల రాజేందర్ ప్రశంసించారు.

# ఘనంగా గడపగడపకు..
# బిజెపి సంకల్పయాత్ర

## సంకల్ప యాత్రలో పాల్గొన్న ఎంపీ రాజేందర్

**కుత్బుల్లాపూర్, జూలై 5 (సింగిడి):** భారతీయ జనతా పార్టీ మున్సిపల్ సెల్ కో-కన్వీనర్, గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు బిజెపి "సంకల్ప యాత్ర కార్యక్రమం మహాదేవపురం, గాజులరామారం, రామ్‌కీ ఉషోదయ కాలనీ, హెచ్ఏఎల్ కాలనీ, రోడ్ మేస్త్రీ నగర్, శ్రీరామ్ నగర్, ఎన్టీఆర్ నగర్, శ్రీనివాస్ నగర్, చంద్రగిరి నగర్ ప్రాంతాల్లో అపూర్వ ప్రజాద రణతో, భారీ జనసందోహం మధ్య విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ యాత్రలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు పాల్గొని ప్రజలను, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. గడపగడపకు బిజెపి సంకల్పయాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ మహాదేవపురం చౌరస్తాలో ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీజేపీ జెండాను ఆవిష్కరించి "భారత్ మాతాకీ జై", "వందే మాతరం", "జై శ్రీరామ్" నినాదాల మధ్య భారీ ర్యాలీని ప్రారంభించారు. మహాదేవపురం, గాజులరామారం, రామ్‌కీ ఉషోదయ కాలనీ, హెచ్ఏఎల్ కాలనీ, రోడ్ మేస్త్రీ నగర్, శ్రీరామ్ నగర్, ఎన్టీఆర్ నగర్, శ్రీనివాస్ నగర్ మీదుగా సాగిన ఈ యాత్ర చంద్రగిరి నగర్‌లో ఘనంగా ముగిసింది. యాత్రకు స్థానిక ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. మహిళలు, యువత, వృద్ధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేశారు.

యాత్ర సందర్భంగా రావుల శేషగిరి ఇంటింటికీ వెళ్లి ప్రజ లను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు,



రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త, ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం, ప్రతి కుటుంబంతో మమేకమవుతూ బీజేపీ సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం అభినందనీ యమని పేర్కొన్నారు. ప్రజలతో నిరంతరం అనుసంధా నమై పనిచేసే నాయకత్వమే భారతీయ జనతా పార్టీ ప్రత్యేకత అని చెప్పారు. రావుల శేషగిరి చేపట్టిన "సంకల్ప యాత్ర గడప గడపకు బీజేపీ" కార్యక్రమం గాజులరామారం ప్రాంతంలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసే నాయకుడిగా రావుల శేషగిరి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఇలాంటి సేవా దృక్పథం కలిగిన నాయకత్వం భారతీయ జనతా పార్టీకి గొప్ప బలమని, పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి ప్రతి కార్యకర్తకు ఆదర్శమని కొనియాడారు. భారతీయ జనతా పార్టీ మాత్రమే దేశ అభివృద్ధి, జాతీయత, పారదర్శక సుపరిపాలనకు కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని, ఆ అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికీ చేరవేయడమే ఇలాంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్య క్షులు డా.మల్లారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మహంకాళి జిల్లా ఇంచార్జి నందనం దివాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు జే.కే. శేఖర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్, సుమన్ రావు,మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, పద్మా ప్రసాద్, రవి, ఎం.ఎస్. వాసు, రఘుపతి, కంది శ్రీరాములు,యాదగిరి, సాయినేత, కట్ట కుమార్, కేశవ్ యాదవ్, రావుల పృథ్వీ, చక్రి, మురళి కృష్ణ, రామదేవి, సరోజిని, చంపా, మహేందర్, మంజునాథ్, గోపాల్ కృష్ణ, భాస్కర్, సునీల్ పాటిల్, సాయి ప్రతాప్, వాసు ,నరేష్ గౌడ్, సునీల్ పాటిల్, నవీన్, రమేష్, యాది రెడ్డి,చారి, సత్యనారాయణ, జగన్, రవికాంత్, పరమేశ్, సురేష్, మహేష్, రవి పాలవలస, శివానంద్, శ్రీనివాస్, బాలకృష్ణ జోగారావు, శంకర్ నాయుడు, సోమేశ్, నాగేష్, జగదీష్ , ఓంకార రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వాసు, కోటేశ్వరరావు ,ఈశ్వర్ , రాంబాబు, శ్రీనివాస్ రెడ్డి, సతీష్ ,రామకృష్ణ చైతన్య ,శ్రీనివాస్ , రవితేజ,చరణ్, కార్తీక్ , రామారావు,వినయ్, ప్రదీప్ ఉదయ్, శ్రీను, అంజి రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీను,కుమార్ యాదవ్,అరుణ్,గురు ప్రసాద్ రేవతి రెడ్డి,అన్నపూర్ణ, షమంతుల రాజు,చంటి ,సందీప్ పవార్ అభిషేక్ గుప్తా తో పాటు పలువురు ముఖ్య నాయకులు, ప్రజాప్రతి నిధులు, సీనియర్ నాయకులు, మహిళా మోర్చా నాయకులు, యువ మోర్చా కార్యకర్తలు, బూత్ స్థాయి కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు భరోసా..

## ఉద్యోగ సాధనకు దిక్సూచి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**ఆమనగల్లు, జూలై 05(సింగిడి):** ఆమనగల్లు పట్టణ కేంద్రంలో గత 70 రోజులుగా నిర్విరామంగా కొనసాగిన ఉచిత పోలీస్ ఎస్ఐ,కానిస్టేబుల్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ సి .ఓ .ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణను విజయవంతంగా పూర్తిచేసుకున్న అభ్యర్థులను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అభినందించారు. రాబోయే పోలీస్ నియామక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు, శిక్షణతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసమే విజయానికి పునాదులని పేర్కొంటూ, ప్రతి అభ్యర్థి లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగం అనేది కేవలం ఉపాధి మాత్రమే కాదని, ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే బాధ్యతతో పాటు సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశమని అన్నారు,పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే ప్రణాళికాబద్ధమైన చదువు, శారీరక దృఢత్వం, సమయపాలన, నిరంతర సాధన ఎంతో ముఖ్యమని తెలిపారు. అపజయాలను చూసి నిరుత్సాహపడకుండా, ప్రతి ప్రయత్నాన్ని విజయానికి మార్గంగా మలుచుకోవాలని యువతకు సూచించారు. గత 70 రోజులుగా శిక్షణ తరగతులను క్రమం తప్పకుండా సద్వినియోగం చేసుకున్న అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందించి,ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం, నైపుణ్యాలు వారి ఉద్యోగ సాధనలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో "స్కిల్ ఫ్యాక్టరీ" ద్వారా ఎఐ , ఐటి , భాషా నైపుణ్యాలు, ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి, కల్వకుర్తి నియోజకవర్గ యువతకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. "ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగి" అనే లక్ష్యంతో తమ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.

శిక్షణ పొందిన అభ్యర్థులు మాట్లాడుతూ.. ఉచితంగా నాణ్యమైన శిక్షణ అందించడంతో పాటు ఉచిత స్టడీ మెటీరియల్ కూడా అందించి తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ తమ ప్రభుత్వ ఉద్యోగ లక్ష్య సాధనకు ఎంతో ఉపయోగపడిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని కోరాతూ,ఖర్చు తో కూడా ఈ శిక్షణ తరగతులను మారుమూల గ్రామీణ యువతకు అందరికి అందుబాటులోకి తెచ్చి ఉద్యోగాల సాధనలో మన నియోజకవర్గ యువతకు దిక్సూచిగా మారిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రుణపడి ఉంటామని శిక్షణ విద్యార్థులు తెలిపారు .ఈ కార్యక్రమంలో.. అధ్యాపకులు విశ్వనాథ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మాజీ సర్పంచ్ శ్రీరాములు, భాస్కర్‌తో పాటు శిక్షణ పొందిన అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కాలనీలలో ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటన





## సమస్యల పరిష్కారానికి హామీ..

**పటాన్చెరు, జూలై 5 (సింగిడి):** అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తూ.. నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం బీరంగూడ డివిజన్ పరిధిలోని మారుతి నగర్, మధురా నగర్ కాలనీలో పర్యటించి.. ప్రజలతో నేరుగా సమావేశమయ్యారు. కాలనీలలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా కాలనీలు రోజురోజుకి అభివృద్ధి చెందిన మూలంగా పెరుగుతున్న జనాభాకి అనుగుణంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు పునర్నిర్మానం చేయాలని వారు ఎమ్మెల్యే జిఎంఆర్ ను కోరారు. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పన కోసం నిధులు కేటాయిస్తున్నామని ఆయన తెలిపారు. పై రెండు కాలనీలలో ప్రధాన సమస్యలైన యుజిడి, వర్షపు నీటి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్ ను ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. అతి త్వరలో వీటి నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. బీరంగూడ శివాలయం కమాన్ వద్ద డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిఈ వెంకటరమణకు సూచించారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే ప్రజల సమస్యలు అవగతమవుతాయని అధికారులకు తెలిపారు. ప్రతి కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల సైతం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, సీనియర్ నాయకులు జగదీష్, రమేష్ గౌడ్, సునీత, లక్ష్మీకాంత్ రెడ్డి, దాసు, మల్లేష్, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

# దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### ఘనంగా పోచమ్మ, నల్ల పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు





**పటాన్చెరు, జూలై 05 (సింగిడి):** దేవాలయాలు ఆధ్యాత్మికతకు, భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాల పరిరక్షణకు నిలయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం బొల్లారం డివిజన్ కేంద్రంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ, నల్ల పోచమ్మ ఆలయాల్లో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. దేవాలయాలు ప్రజల్లో భక్తి, నైతిక విలువలు, సామాజిక ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధి ద్వారా గ్రామాలు, పట్టణాల్లో ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలోపేతం అవుతుందని, భావితరాలకు మన గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను అందించేందుకు దేవాలయాలు వేదికలుగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జూలై 5 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామవరం డివిజన్ ఉషోదయ కాలనీలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం 11వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవ వేడుకలకు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ వెంకటేశ్వర స్వామివారి అనుగ్రహం ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# సర్‌పై అవగాహన సదస్సు విజయవంతం



**కుత్బుల్లాపూర్ జూలై 5 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ప్రగతి నగర్ 276వ డివిజన్‌లో కాలనీవాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన సర్ పై నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం కావాలంటే బిఎల్ఏ లు కీలక పాత్ర పోషించాలని, ప్రతి బూత్ స్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తూ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. పార్టీలో నిబద్ధతతో, కష్టపడి పనిచేసే కార్యకర్తలకే తగిన గుర్తింపు లభిస్తుందని, ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ 276వ డివిజన్ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (తాతిరెడ్డి), బాచుపల్లి డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మౌళేశ్వర్ రావు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఏ లు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# బీరప్ప ఆలయ మల్టీపర్పస్ హాల్ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు



**కుత్బుల్లాపూర్, జూలై 5 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ గ్రామంలోని శ్రీ బీరప్ప ఆలయ ప్రాంగణంలో మల్టీపర్పస్ హాల్ నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.02 కోట్ల నిధులను మంజూరు చేసింది. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సహకారంతో ఈ నిధులు మంజూరు కావడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆదివారం బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ బీరప్ప ఆలయ మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.02 కోట్ల నిధులు మంజూరు చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన సహకారం నిరంతరం అందిస్థామని వివరించారు. ఈ కార్యక్రమం లో



మాజీ కార్పొరేటర్ కే.ఎం. గౌరీష్, బట్ట పాల కృష్ణ, సీనియర్ నాయకులు దమ్మని శ్రవణ్, డివిజన్ అధ్యక్షులు సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, పిట్ల ప్రవీణ్ ముదిరాజ్, కుత్బుల్లాపూర్ కురుమ సంగం చైర్మన్, బి. నర్సింహా, వైస్ చైర్మన్ బాలరాజ్, నర్సింహా, రమేష్, సలహాదారులు ఎన్. పెంటయ్య, నగేష్, ప్రతాప్, అంజయ్య, సెలవోజీ జి.సత్తయ్య,అధ్యకులు, నార్లకంటి బాలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.సాయి కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎన్. చంద్రశేఖర్, బి యాదగిరి, సి నాగేందర్, ఎన్, విజయకృష్ణ,రామకృష్ణ జనరల్ సెక్రటరీ సి.మహేందర్,జాయింట్ సెక్రటరీ ఎన్. శంకర్, జి. మధు, ఎన్. బాలకృష్ణ, ఎన్. బీరప,ట్రీసురేర్, ఎన్. జగదీష్, మహిళా సెక్రటరీ కే.లక్ష్మి, కురుమ సంగం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్సీకి స్వల్పగాయాలు



**కుత్బుల్లాపూర్, జూలై 5 (సింగిడి):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కన్నెపల్లి రిజర్వాయర్ పర్యటనకు వెళు తుండగా కుత్బుల్లాపూర్ నుంచి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో భారీగా నాయకులు, కార్యకర్తలతో బయలుదేరి వెళ్లారు. మార్గమధ్యంలో యాదాద్రి జిల్లా భువనగిరి వివేరా హోటల్ వద్ద ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్వల్ప ప్రమాదానికి గురికాగా వెంటనే హైదరాబాద్ కు తిరుగుపయనమైన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు వైద్యపరీక్షల నిమిత్తమై కొంపల్లిలోని కిమ్స్ ఆసుపత్రికి చేరుకున్నారు. శంబిపూర్ రాజుకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్య బృందం విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ తో కలిసి బయలుదేరి వెళ్లారు.

# చంద్రపురి కాలనీ డివిజన్ అభివృద్ధే ధ్యేయం

## డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్



**జవహర్ నగర్, జులై 5 (సింగిడి):** కీసర సర్కిల్ పరిధిలోని చంద్రపురి కాలనీ డివిజన్ అభివృద్ధియే ధ్యేయంగా చేస్తామని చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ స్పష్టం చేశారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఇటీవల ఎన్నికైన సందర్భంగా జవహర్ నగర్ బిసి ఐక్యవేదిక కమిటీ సభ్యులు, కురుమ సాంఘిక సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, శ్రీ మల్లన్న యాదవ సంఘం బాలాజీ నగర్ కమిటీ సభ్యులు తదితరులు ఆదివారం చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైన మల్లెపూల శ్రీకాంత్ యాదవను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై బాధ్యతగా ఈ అవకాశాన్ని ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి ముఖ్యంగా జవహర్ నగర్ ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. అధ్యక్షునిగా బాధ్యతలను మరింత సమర్ధవంతంగా నిర్వహిస్తానని పార్టీని మరింత బలోపితం చేసి జవహర్ నగర్ లోని చంద్రపురి కాలనీ డివిజన్ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రపురి కాలనీ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

ప్రభాతనవ
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం
6-7-2026

# ఎడిటోరియల్

Editorial

## చీప్ .... లిక్కర్ పాలసీ కేసు !

లిక్కర్ కేసు ఉత్తిదే అని తేలిపోయింది. అభియోగాలు కాదు.. ఆధారాలు చూపండి అని కోర్టు వేసిన ప్రశ్నలకు సిబిఐ బిక్కచచ్చిందనే చెప్పాలి. అభియోగాలు సరే.. ఆధారాలు ఉన్నాయా అని నిలదీసింది. ఆధారాలు లేకుండా ఎలా కేసు నమోదు చేశారని ప్రశ్నించింది. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఢిల్లీ లిక్కర్ కేసును కొట్టివేసింది. ఈ వ్యవహారంతో ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా 23మంది నిర్దోషులగా కోర్టు తేల్చింది. ఇంతవరకు బాగానే ఉన్నా.. సిబిఐ ఎందుకింత నిర్లక్ష్యంగా, నిస్తేజంగా తయారయ్యిందన్న అనుమానం కలుగుతోంది. సిబిఐ లాంటి సంస్థ లిక్కర్ పాలసీ కేసులో పక్కా ఆధారాలు లేకుండా ఎందుకింత డ్రామా నడిపిందన్నదే అనుమానం. ఇక్కడే ఆధారాలు లేవని కోర్టు తేల్చింది. అయినా హైకోర్టులో సవాల్ చేస్తామని చెబుతోంది. అక్కడా ఇలాగే ఎదురుదెబ్బలు తప్పవంటే... ఆధారాలు రెడీ చేసుకోవాలి. అలాంటి ఆధారాలు ఉన్నాయా అన్నది సిబిఐకే తెలియాలి. నిజానికి ఈ కేసులో ఆధారాలు ఉండివుంటే సిబిఐ బలంగా పోరాడి ఉండేది. కానీ ఆధారాలు లేకుండా కేసులు పెట్టడం వల్ల కేజ్రీవాల్ రాజకీయ జీవితం దెబ్బతింది. కవిత రాజకీయ జీవితం దెబ్బతింది. అంటే ఇదంతా ఓ పద్ధతి ప్రకారం, ఓ ప్లాన్ ప్రకారం జరిగిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఆయేషా మీరా కేసు, వైఎస్ వివేకానంద కేసు, ఇప్పుడు లిక్కర్ పాలసీ కేసు కూడా తుస్సుమంది. ఏ విషయంలోనూ సిబిఐ విజయం సాధించలేదు. అయితే రాజకీయంగా మోడీ, అమిత్ షాలు విజయం సాధించారు. ఈ కేసులతో వారు రాజకీ యంగా లబ్ధి పొందారనే చెప్పాలి. ఇకపోతే ముఖ్యమం త్రిగా ఉన్న సమయంలో ఢిల్లీ సిఎంను ఆరు నెలలపాటు జైలులో పెట్టారు. మనీష్ సిసోడియాను రెండేళ్లకు పైగానే జైల్లో పెట్టారు. కవితను కూడా ఓ ఆరు నెలలు జైల్లో పెట్టారు. ఇప్పుడు వారి జీవితాల్లో ఓ మచ్చ పడింది. వా రు నిర్దోషుల ని కోర్టు తెలి పింది. అయితే ఈ జైలు జీవి తం అనుభవిం చడానికి కారణమైన సిబిఐ ఏం సమా ధానం చెబుతుందన్నదే ప్రశ్న. పలుకుబడి ఉన్నవారే ఇం తటి నరకానికి గురయితే ఇక, సామాన్యుల గతేం కాను. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను లిక్కర్ వ్యవహా రంలో ఈడీ అధికారులు అరెస్టు వెనక.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తలపెట్టిన రాజకీయ యాగం ఉందని ఆనాడు నమ్మని వారికి ఇప్పుడు నిజమని తోస్తున్నది. ఈ ప్రశ్నకు అప్పుడే సమాధానం లభించినా ఎవ్వరూ నమ్మలేదు. లిక్కర్ పాలసీ కేసు నిజమే కాబోలని అంతా అనుకున్నారు. ఎందు కంటే కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కాషాయ ఏలుబడి లోకి రావాలన్న మోదీ సంక ల్పంలో భాగంగానే కేసులని అర్థం అవుతోంది. యూపీఏ హయాంలో అన్నా హజారేతో కలసి అవినీతి వ్యతిరేక ఉద్యమం నడిపిన కేజ్రీవాల్... ఇప్పుడు అవే అవినీతి ఆరోపణలపై అరెస్టవడం మోదీ మహిమ కాక మరో టికాదని ఇప్పుడు తేలిపోయింది. అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరక ముందు ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారిగా పనిచేసిన కేజ్రీవాల్‌పై సర్వీస్‌లో ఉన్నప్పుడు అవినీతి ఆరోపణలు లేవు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత కూడా ఆయనపై అవినీతి ఆరోపణలు లేవు. ఆమ్ ఆద్మీ పార్టీని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలనుకున్న తర్వాతే ఆయనకు కష్టాలు మొదలయ్యాయి.

తనకు పోటీగా వస్తున్నాడని మోడీ భావించినందు వల్లనే పక్కాగా ఈ కేసు పథక రచన సాగిందని, తాజాగా ఢిల్లీ రౌస్ అవెన్యూ ఇచ్చిన తీర్పుతో స్పష్టం అయ్యింది. ఈలోగా కేజ్రీవాల్‌కు జరగాల్సిన డ్యామేజీ జరిగి పోయింది. మద్యం కేసులో స్వీకరించిన ముడుపుల మొత్తాన్ని పంజాబ్, గోవా ఎన్నికల్లో ఖర్చు చేశారని ఈడీ ఆరోపించడంతో పాటు, పెట్టిన కేసులతో ఆయన పరువు గంగలో కలిసింది. ఎంతగా అంటే ఆప్ పార్టీ అతః పాతాళానికి తొక్కివేయబడింది. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కుమార్తె కవితను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు లిక్కర్ కేసులో అరెస్టు చేసి ఢిల్లీ జైల్లో పడేశారు. ఆరు నెలలు ఆమె జైలులో మగ్గాల్సి వచ్చింది. కవిత అరెస్టు న్యాయమా? అన్యాయమా? అన్న చర్చ జరిగింది. ఈ దుస్థితికి ఆమె స్వయంకృతాపరాధమే కారణం అన్న ప్రచా రం జరిగింది. పదేళ్లపాటు తండ్రి కేసీఆర్ ఏకఛత్రాధిపత్యంగా పాలించిన తెలంగాణలో సంపాదించుకున్నది చాలక లిక్కర్ కేసులో తలదూర్చారని అంతా న ఇందించారు. సంపాదించింది చాలదు అన్నట్టుగా ఆమె ఏకంగా దేశ రాజధాని ఢిల్లీలో లిక్కర్ వ్యాపారంలోకి కూడా చొరబడ్డారని దుమ్మెత్తి పోశారు. ఈడీ అధికారులు ఉద్దేశపూర్వకంగానే కవితకు న్యాయస్థానాలలో ఉపశమనం లభించకుండా అరెస్టు చేశారని కేటీఆర్ ఆరోపించారు. జార్ఖండ్ రాష్ట్రం కోసం పోరాడిన దివంగత శిబూ సోరెన్ జైలుకు కూడా వెళ్లారు. ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన కుమారుడు హేమంత్ సోరెన్‌ను కూడా జైల్లో పెట్టారు. ఇదంతా కూడా మోడీ రాజకీయ చతురతలో భాగమా అన్న అనుమానాలు ఉన్నాయి. జైలుకు వెళ్లిన వారు ఔననే అం టున్నారు. రాజకీయంగా బిజెపిని విస్తరించే క్రమంలో తమకు అడ్డుగా ఉన్న పార్టీలను అడుసు లోకి తొక్కే ప్రయత్నంలో భాగంగానే కేసులతో జైల్లో కుక్కారన్నది ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణలు ఎలా ఉన్నా కోర్టు తీర్పుతో ఇప్పుడది నిజమని స్పష్టం అవుతోంది. అదను చూసి దెబ్బ కొట్టాలని అంటారు. కేజ్రీవాల్, కవితలను అరెస్టు చేయడం, కేసు వీగి పోవడం వంటి పరిణామాలు ఇప్పుడు బీజేపీకి కీడు చేసే అవకాశం ఎక్కువగా ఉంది. వీరంతా మరోమారు మోడీ లక్ష్యంగా గళం విప్పే అవకాశం ఉంది. ప్రధాని మోదీని ఎదిరించడం అసాధ్యమని గుర్తించిన నాయకులు తమ సొంత రాష్ట్రాలకే పరిమితమై సామంత రాజులుగా మారిపోయి అధికారంలో కొన సాగగలుగుతున్నారు. అరవింద్ కేజీవ్రాల్ ఢిల్లీకే పరిమితమై ఉన్నట్టయితే గోవా, పంజాబ్ ఎన్నికల్లో తలదూర్చేవారు కాదు. ఢిల్లీని ఏలుకోమని ప్రజలు ఆశీర్వదిస్తే దేశాన్ని ఏలుతానని బయలుదేరి ఇప్పుడు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి కొనితెచ్చుకున్నారు. ఆమ్ ఆద్మీ పోటీ చేయడం వల్ల అనేక రాష్ట్రాలలో ప్రతిపక్ష ఓట్లు చీలి బీజేపీ లాభపడింది. ప్రతిపక్షాల అనైక్యత, రాజకీయ దురాశ వల్ల రాజకీయంగా పెనుభూతంగా మారిన ప్రధాని మోదీని ఇప్పుడు అందరూ ఏకమైనా కదిలించలేని పరిస్థితి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిన్నటి వరకు ఎగిరెగిరి పడ్డారు. ప్రధానమంత్రి అయిపోదామని కలలుగన్నారు. స్వరాష్ట్రంలో ఎదురు ఉండ కూడదని వామపక్ష కూటమిని దెబ్బతీశారు. అధికారంలో కొనసాగాలంటే నరేంద్ర మోదీ రాజకీయ చదరంగంలో ఆరితేరాలి.

## శాస్త్ర విజ్ఞానానికి మార్గదర్శి సర్ రామన్..!!

### జ్ఞానానికి వెలుగునిచ్చే జాతీయ సైన్స్ దినోత్సవం..!!

### శాస్త్ర విజ్ఞానానికి మార్గదర్శి చంద్రశేఖర వెంకట రామన్..!!



భారతదేశానికి చెందిన ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ చంద్రశేఖర వెంకట రామన్ సి. వి. రామన్ గారు 1888 నవంబర్ 7న తమిళనాడులోని తిరు చిరా పల్లిలో జన్మించారు. ఆయన కాంతిపై చేసిన పరిశోధనలు ప్రపంచా నికి కొత్త దారులు చూపించాయి. కాంతి పారదర్శక పదార్థాన్ని దాటిన ప్పుడు విక్షేపం చెందిన కొంత కాంతి తరంగ దైర్ఘ్యంలో మార్పు చెందుతుం దని కనుగొనడం జరిగింది.

ముఖ్యంగారామన్ గారు 1928లో కనుగొన్న రామన్ ఎఫెక్ట్ శాస్త్రరం గంలో గొప్ప విప్లవాత్మక ఆవిష్కరణగా నిలిచింది. ఈ గొప్ప ఆవిష్కరణకు గాను 1930లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతిని అందుకున్నారు. భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన తొలి భారతీయుడిగా ఆయన చరిత్ర సృష్టించారు.

1986లో భారత ప్రభుత్వం ఈ దినాన్ని అధికారికంగా జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించింది. ఈ రోజు ప్రధాన ఉద్దేశ్యం ప్రజల్లో శాస్త్రంపై అవ గాహన పెంచడం మరియు విద్యార్థుల్లో ఆసక్తి కలిగించడం, శాస్త్రవేత్తల కృషిని గుర్తుచేసుకుని, కొత్త ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇవ్వడం ఈ రోజు ముఖ్య లక్ష్యం, శాస్త్రం సాంకేతికఅభివృద్ధి, ఆరో గ్యం, వ్యవసాయం, అంతరిక్షం వంటి రంగాల్లో కీలకపాత్ర పోషిస్తుంది. జాతీ య సైన్స్ దినోత్సవం దేశ అభివృ ద్ధికి శాస్త్రం ఎంత ముఖ్యమో గుర్తు చేసే ప్రత్యేక రోజు. సి. వి. రామన్ భారతదేశంలో శాస్త్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ స్థాపనలో ముఖ్య పాత్ర పోషించారు మరియు అనేక మంది శాస్త్రవేత్తలను ప్రోత్సహించారు. ఆయన ఆవిష్కరణ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న భారతదేశంలో జాతీయ విజ్ఞాన దినోత్సవంగా జరుపుకుంటారు.

భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. 1928 ఫిబ్రవరి 28 న ప్రముఖ భారత శాస్త్రవేత్త సర్ CV రామన్ గారు రామన్ ఎఫెక్ట్ అనే గొప్ప ఆవిష్కరణను ప్రపంచానికి పరిచయం చేసిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం శాస్త్రం ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం, విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తి పెంచడం మరియు కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడం. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు మరియు శాస్త్ర సంస్థల్లో ప్రదర్శనలు, సైన్స్ ఎగ్జిబిషన్లు, సదస్సులు నిర్వహిస్తారు.

శాస్త్రవేత్తలు దేశ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని, యువత శాస్త్రంపై దృష్టి పెట్టి కొత్త ఆవిష్కరణలతో దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఈ రోజు సందేశం ఇస్తుంది.


జాతీయ సైన్స్ దినోత్సవం భారత శాస్త్రవేత్తల గొప్ప కృషిని గుర్తు చేసే ముఖ్యమైన రోజు జ౦ రామన్ గారు 1970 నవంబర్ 21న మరణించినప్పటికీ ఆయన చేసిన పరిశోధనలు ప్రపంచ శాస్త్రరంగంలో చిరస్థాయిగా నిలిచాయి. రామన్ భారతదేశానికి గర్వకారణమైన గొప్ప శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

**సొప్పరి నరేందర్**
**హైదరాబాద్ విశ్వవిద్యాలయం**
**9553958648**



## యంత్రాల రాజ్యమేలుతున్న వేళ..
## మనిషి మనుగడ ప్రశ్నార్థకం!

ప్రస్తుత భారత ఆర్థిక వ్యవస్థ ఒక విలక్షణమైన, వికృ తమైన మలుపులో ఉంది. ఒకవైపు జీడిపి అంకె లు ఆకాశాన తాకుతున్నాయి, దేశం ప్రపంచ అగ్రగామి గా ఎదుగుతోందని పాలకులు గణంకాలు చూపిస్తుం టే, మరోవైపు సామాన్యుడి బతుకు భారమై, ఉపాధి దొరక్క వీధిన పడుతునాశీడు. ఇది ౧జమైన అభివృద్ధి కాదు, అభివృద్ధి ముసుగులో జరుగుతున్న ఒక వ్యవస్థీ కృత సామాజిక విధ్వం సం. ఐక్యరాజ్య సమితి లేద ప్రపంచ వాణిజ్య సంస్థ వంటి అంతర్జా తీయ సంస్థలు తమ పట్టును కోల్పో యి, ప్రపంచం ఒక అస్థిరమైన నూతన క్రమం' వైపు వెళ్తన్న తరుణంలో, భారతదేశం తన ఆర్థిక రథ౦శి ఒక అగాధం వైపు నడిపిస్తోంది. 'ఉపాధి



స్థితిస్థా పకత' మచ్చుకైనా లేద ఈ వృద్ధి నమూనా, కేవలం ధనవంతుల సంపదను పెంచడా౦కి తప్ప, పేదవాడి కడుపు నింపడా౦కి పనికిరాదని స్పష్టమవుతోంది.

మేధస్సుపై సాంకేతిక గొడ్డలిపెట్టుసాంకేతిక విప్లవం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆవిష్కరణలు మానవ మేధస్సుక౦ వరాలుగా ప్రచారం చేయబ డుతున్నాయి. కానీ, వాస్తవానికి ఇవి మానవ శ్రమను, మేధస్సును కొలువునా కబళించే రాక్షస శక్తు లుగా మారుతునాశీయి. పెట్టుబడిదారులు లాభాల పిచ్చితో మనుషుల కంటే యంత్రాలకే పెద్దపీట వేస్తు న్నారు. యంత్రాలు అలసిపోవు, సెలవులు అడగవు, హక్కుల కోసం పోరాడవు వీటికి ఎటువంటి భావోద్వే గాలుండవు. పెట్టుబడిదారుల దృష్టిలో ఇది గొప్ప అవకాశంగా క౦పిస్తోంది. కానీ, హెన్రీ ఫోర్డ్ కాలం నాటి దోపిడీ బుద్ధి నేడు ఆధు౦క రూపంలో రాజ్య మేలుతోంది. మనిషి కేవలం 'రెండు చేతులు' కాదు, అతనో సంపూర౦ మానవు డనే కార్పొరేంట్ సంస్థలు విస్మరిస్తున్నాయి. టెకా లజీ పెరుగుతున్న కొద్దీ లాభాలు కేవలం 1 శాతం సంపన్నుల జేబుల్లోకి వెళ్తన్నాయి తప్ప, కష్టపడే కార్మికుడికి దక్కాల్సిన కనీస వేతనం కూడా దక్కడం లేదు. ఇది ఆర్థిక వ్యవస్థ మెరు గుపడటం కాదు, దేశ సంపదను కొద్దిమంది దోచుకో వడం! మెషిన్ లెర్నింగ్ మరియు ఆటోమేషన్ వల్ల ఉత్పాదకత పెరిగినప్పటికీ, ఆ పెరిగిన సంపద ప్రజ లందరికీ సమానంగా అందకపోతే, అది దేశ ఆర్థిక వ్యవస్థకు 'వృద్ధి'గా కాకుండా 'విధ్వంసం'గా మారుతుంది.

**కుటుంబ వ్యవస్థపై..**

అభివృద్ధి పేరిట మనం చేస్తున్న మరో పెద్ద తప్పు 'సంరక్షణ' రంగాన్ని విస్మరించడం. మహిళలను ఇంటి పనుల నుండి బయటకు లాగి, గొర్రెల్లా ఫ్యాక్టరీ ల్లోనో, ఆఫీసుల్లోనో పడేస్తే జిడిపి పెరుగుతుందని సిద్దాంతాలు రాస్తున్నారు. కానీ, ఆ క్రమంలో ఇంట్లోని పసిపిల్లలకు, ముసలివారికి అందాల్సిన సహజసి ద్ధమైన మమకారం కరువవు తోంది. ఆ ఖాళీ పూరించడానికి మళ్లీ మార్కెట్‌లోకి కృత్రిమ సేవలపై వేల రూపాయలు క౦మ్మరించాల్సి వస్తోంది. అంటే, సహ జంగా లభించే చిత సంరక్ష ణను మార్కెట్ వస్తువుగా మార్చడం వల్ల క౦టుంబాల పై ఆర్థిక భారం పెరు గుతోంది. వృద్ధుల సం ఖ్య పెరుగుతున్న ఈ కాలంలో, వారి సంరక్షణను కూడా ఒక వ్యాపారంగా మార్చాలంటూ చూడటం ఆర్థిక వెర్రితనం తప్ప మరొకటి కాదు. క౦టుంబ వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తూ, మనుషులను యంత్రా లుగా మారుస్తూ సాధించే ఈ అభివృద్ధి ఎవరి కోసం సమాజంలో పెరిగిపోతునశీ మానసిక ఒత్తిడి, అభద్రతాభావం వంటివి ఈ తప్పుడు ఆర్థిక విధ౦నాల ఫలితమే.

**అగాధంలోకి..**

అభివృద్ధి అంటే కేవలం అంకెలు పెరగడం కాదు; ల, మత, వర్గ భేదం లేక౦ండా పత్రి పౌరుడికి రాజకీయ, సామాజిక, ఆర్థిక స్వేచ్ఛను అందించ డం. కానీ నేడు మనం చూస్తున్నది 'మిస్సింగ్ మిడిల్' సంక్షోభం. చిన్న పరిశ్రమలు చచ్చిపోతు న్నాయి, భారీ కార్పొరేట్లు రాజ౦మేలుతున్నాయి. యువతలో నిరు ద్యోగం ఒక టైమ్ బాంబులా మారుతోంది. చేతిలో లేక, మేధస్సుకు గుర్తింపు లేక యువత మానసిక కుంగుబాటుకు లోనవుతుంటే, మనం మాత్రం 2047 నాటికి 'వికసిత్ భారత్' అవుతామ౦ నినాదా చేస్తు న్నాం. మారుతున్న కాలానికి అనుగుణంగా యువతకు కొత్త నైపుణ్యాలు నేర్పించడంలో విద్యావ్యవస్థ విఫలవ౦వుతోంది. కేవలం ఒక డిగ్రీ లేదా ఒక నైపుణ్యాలకే పరిమితం కాకుండా, 'నిరంతర అభ్యాసం' అలవడేలా విద్యా సంస్కరణలు చేయాల్సిన అవసరం ఉంది. లేదంటే, మన జనాభా సాంద్రత మనకే శాపంగా మారుతుంది.

**పరిష్కార మార్గం ఎక్కడ?**

మనం మారాల్సిన సమయం ఆసన్నమైంది. కేవలం స్టాక్ మార్కెట్ పెట్టుబడిద౦రుల కోసం కాక౦ండా, కార్మిక౦లే యజమానులుగా ఉండే సహకార సంస్థ లను ప్రోత్సహించాలి. ఇది సంపదను సమానంగా పంపిణీ చేస్తుంది. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతా ల్లో వ్యవసాయం, తయారీ రంగాలను అనుసంధ౦స్తూ స్థా౦క 'ఆర్థిక వెబ్‌సైట్‌లను' సృష్టించాలి. పరా౦వరణ సమస౦ల వంటి వాటిని ఎదుర్కోవడా నికి స్థానిక ప్రజ ల భాగస్వామంతో కూడిన పద్ధతులను అనుసరిం చాలి. అత్యంత సాంకేతిక రంగాలు మినహా, మిగిలిన చోట్ల యంతా౦ల కంటే ఎక్కువ మందికి ఉపాధినిచ్చే 'శ్రమ సాంద్రత' కలిగిన పద్ధతులను ప్రోత్సహించాలి. ప౦ప్రంచ దేశాలతో పోటీ పడేలా మన దేశీయ సంస్థలు తమ సామర్థ్యాలను వేగంగా పెంచుకునేలా ప్రభుత్వం మద్దతునివ్వాలి. యంతా౦ల కంటే మనుషులకంటే, అంకెల కంటే -పాధికి ప్రాధాన్యత ఇవ్వాలి. ప౦జల కొనుగోలు శక్తి చంపేసి, కేవలం రోబోలతో ఉత్పత్తి చేస్తే.. ఆ -త్పత్తులను కొనే మనుషులు మిగలరనే చేదు గుర్తించాలి. మానవత్వాన్ని మంటగలిపే ఏ ఆర్థిక వ్యవ స్థ అయినా పేకమేడలా కూలిపోక తప్ప దు. 2047 నాటికి భారతదేశం ౧జమైన వికసిత్ భారత్ గెలవా లంటే, అది కేవలం ఆర్థిక శక్తిగానే కాకుండా, సామా జికంగా అత్యంత సురక్షితమైన సమ్మిళిత దేశంగా ఎదగాలి. అప్పుడే మనం కలలు గన్న సమసమాజం సాధ౦మవుతుంది. లేదంటే, ఈ 'అభివృద్ధి' ఒక తరం భ౦విష౦త్తును బలితీసుక౦నే సామాజిక వినాశనంగా మిగిలిపోతుంది.

**– వెంకగారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863**

## వార్త రాస్తే ఆధారాలడుగుతారా?

### వ్యవస్థల వైఫల్యానికి బలవుతున్న జర్నలిజం

### కలెక్టరేట్లలో నొక్కుకుపోతున్న గొంతుకలు..

### విచారణ వార్తపైనా? జర్నలిస్టుపైనా?



సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, ప్రభుత్వ పాలనలోని లోపాలను వెలుగులోకి తేవడం జర్నలిజం ప్రధాన బాధ్యత. క్షేత్రస్థాయిలో వాస్తవాలను సేకరించి ప్రజల ముందుకు తీసుకురావడమే విలేకరుల పని. అయితే ఇటీవల కొందరు జిల్లా ఉన్నతాధికారులు వార్తల్లోని అంశాలపై విచారణ చేయాల్సింది పోయి, “దీనికి ఆధారాలేమిటి?” అంటూ జర్నలిస్టులనే ప్రశ్నించడం ఆందోళన కలిగిస్తోంది.

పత్రికలో వచ్చిన వార్త ఒక ప్రాథమిక సమాచారంగా పరిగణించి, అధికార యంత్రాంగంతో నిజానిజాలు నిర్ధారించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. జర్నలిస్టులు విచారణ సంస్థలు కాదు. వారు సమాజ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వారధి మాత్రమే. వార్తలకు ప్రామాణికత ఇవ్వకుండా విలేకరులపైనే భారం మోపడం బాధ్యతారాహిత్యమే.

అవినీతి, అక్రమాలు లేదా ప్రజా సమస్యలపై కథనాలు వచ్చినప్పుడు సంబంధిత శాఖలు విచారణ జరపాలి. కానీ తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు జర్నలిస్టులనే ఆధారాలు అడగడం, నోటీసులు ఇవ్వడం పత్రికా స్వేచ్ఛను దెబ్బతీసే చర్య. మీడియా సమాజానికి అద్దం. అద్దంలో లోపం కనిపిస్తే ముఖాన్ని సరిచేసుకోవాలి గానీ, అద్దాన్నే పగులగొట్టాలని చూడకూడదు.

ప్రభుత్వ శాఖలే అందించిన సమాచారంతో రాసిన వార్తల్లో లోపాలుంటే బాధ్యులైన అధికారులను ప్రశ్నించాలి తప్ప, జర్నలిస్టులను వేధించడం సమంజసం కాదు. ఈ ధోరణి కొనసాగితే అవినీతి, అక్రమాలను ప్రశ్నించే స్వరం బలహీనపడుతుంది.

జర్నలిస్టులను ప్రత్యర్థులుగా కాకుండా వ్యవస్థను ప్రక్షాళన చేసే భాగస్వాములుగా అధికారులు చూడాలి. వార్తల్లోని అంశాలపై నిష్పాక్షిక విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవడమే ప్రజాస్వామ్య స్ఫూర్తి. పత్రికా స్వేచ్ఛను గౌరవించినప్పుడే ప్రజల్లో ప్రభుత్వం, మీడియాపై విశ్వాసం మరింత బలపడుతుంది.



వెంక గారి భూమయ్య,
సీనియర్ జర్నలిస్ట్

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం Singidi సోమవారం 6-7-2026

# పే అప్‌గ్రేడేషన్ అమలు చేయాలి

## జనసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.కే. సాగర్



**గోదావరిఖని, జూలై 05(సింగిడి):** సింగరేణి అధికారులకు కోల్ ఇండియా అధికారులతో సమానంగా పే అప్‌గ్రేడేషన్ అమలు చేసి, పెండింగ్‌లో ఉన్న పీఆర్పీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జనసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.కే. సాగర్ డిమాండ్ చేశారు. రామగుండంలోని ఆర్జీ–1 జీఎం కార్యాలయం ఎదుట కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి అధికారులకు రావాల్సిన పీఆర్పీ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని,. అధికారుల న్యాయమైన డిమాండ్లకు జనసేన పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. దీక్షలో డా. రావుల దామోదర్, డా. సందీప్, బైరి రాజు, కె. రాజేశ్వర్ రావు, హేమంత్ పాల్గొన్నారు.

# మొక్కలే జీవకోటికి ప్రాణాధారం...

## మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్





**జమ్మికుంట, జులై 5 (సింగిడి):** మొక్కలే జీవకోటికి ప్రాణాధా రమని ప్రతిఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఆదివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ఆయన పలుచోట్ల మొక్కలను నాటారు. పట్టణ పరిధిలో నిర్వహించిన వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన చైర్మన్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో ప్రతి కౌన్సిలర్ ప్రతి పౌరుడు ప్రతి మహిళ తప్పకుండా వారి నివాసం ఉంటున్న గృహాలలో భాగస్వాములై మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన పేర్కొ న్నారు. తల్లి జన్మనిస్తే మొక్కలు పునర్జన్మ ఇస్తాయంటూ పట్టణంలో పెరుగుతున్న జనాభాకు దృశ్య కాలుష్యం నివారించాలంటే తప్పనిసరిగా మొక్కలు నాటాలంటూ ఖాళీ ప్రదేశాలలో గృహాలలో ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కొలుగురి సురేష్, చందా రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్,బొళ్ళ సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సి ఎల్ ఆర్ పి లు ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.



# దమ్ముంటే కన్నెపల్లి రండి..

# నీళ్లు చూపిస్తాం..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కాళేశ్వరం ప్రాజెక్టును

రాజకీయ కక్షతో నిర్వీర్యం

రైతులకు నీళ్లు ఇవ్వకపోతే 50 వేల మందితో

కన్నెపల్లి పంపుహౌస్

ముట్టడి చేస్తామని హెచ్చరిక





**మంథని, జూలై 5(సింగిడి):** దమ్ముంటే కన్నెపల్లి పంప్‌హౌస్‌కు రండి... ఇక్కడ నీళ్లు ఉన్నాయో లేదో ప్రత్యక్షంగా చూపిస్తాం" అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు.ఆదివారం కేటీఆర్ పర్యటనను అడ్డుకోవాలని ప్రయత్నించినప్పటికీ, ఆయన పార్టీ నేతలతో కలిసి కన్నెపల్లి పంపుహౌస్‌ను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్యం చేస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు.హైదరాబాద్ నుంచి కన్నెపల్లికి వచ్చే మార్గంలో పలు ప్రాంతాల్లో పోలీసులు అడ్డుకున్నారని, ప్రభుత్వ ఆదేశాలతోనే తమ పర్యటనను అడ్డుకున్నారని కేటీఆర్ విమర్శించారు. తాము రాజకీయ కక్షతో రాలేదని, రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతోనే వచ్చామని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అని, మూడు బ్యారేజీలు, 21 పంపుహౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 1,531 కిలోమీటర్ల కాల్వలతో నిర్మించిన ఈ ప్రాజెక్టు ద్వారా ఏడు జిల్లాలకు సాగు, తాగునీరు అందించవచ్చన్నారు. ప్రస్తుతం కన్నెపల్లి వద్ద సమృద్ధిగా నీరు ఉన్నప్పటికీ ప్రభుత్వం మోటార్లు ఆన్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు దెబ్బతిన్నా రూ.400 కోట్లతో మరమ్మతులు చేయవచ్చని, ఎల్అండ్‌టీ సంస్థ కూడా ముందుకు వచ్చినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. కాళేశ్వరం వల్లే రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగిందని, రైతుల ఆత్మహత్యలు తగ్గాయని, హైదరాబాద్‌కు తాగునీటి భద్రత కూడా ఈ ప్రాజెక్టుపైనే ఆధారపడి ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, వెంటనే కన్నెపల్లి పంపుహౌస్ మోటార్లు ప్రారంభించి నీటిని ఎత్తిపోసే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే 50 వేల మంది రైతులతో కలిసి కన్నెపల్లి పంపుహౌస్‌ను ముట్టడించి మోటార్లు ఆన్ చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడుతూ, "నీళ్లు లేవని చెప్పే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ దమ్ముంటే కన్నెపల్లి పంపుహౌస్‌కు రావాలి. అక్కడ ఎంత నీరు ఉందో ప్రత్యక్షంగా చూపిస్తాం" అని సవాల్ విసిరారు. కేటీఆర్ పర్యటనను పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతుల ప్రయోజనాల దృష్ట్యా కాళేశ్వరం ద్వారా నీటి సరఫరా పునరుద్ధరించాలని ఆయన కోరారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లను లిఫ్ట్ చేసి రైతులను అదుకోవాలి

## బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకులు జెకె



**జమ్మికుంట, జులై 5 (సింగిడి):** కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని ఉద్దేశపూర్వకంగా పంపింగ్ చేయడంలేదని వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని బి ఆర్ ఎస్ రాష్ట్ర యూత్ నాయకులు జెకె అన్నారు. ఆదివారం కాళేశ్వరం ప్రాజెక్టు కన్నేపల్లి పంపు హౌజ్ ను సందర్శించడం జరిగిందని పోలీస్ లు ఎన్ని అడ్డంకులు సృష్టించి ప్రాజెక్టు వద్దకు వెళ్లకుండా ఆపాలని ప్రయత్నంచిన ఆగకుండా ముందుకు వెళ్ళామని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే నీళ్లు నిధులు ప్రతిపాదికగా పోరాటం చేయడం జరిగిందని సరైన వర్షాలు పడక రైతంగమంత కన్నీరు పెడుతున్నారని అన్నారు.రైతు కంట కన్నీరు రావొద్దు నీళ్ల కోసం నింగి వైపు చూస్తూ తల్లడిల్లోద్దు అని అపర భగీరధుడు లాగా మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కడితే నేడు ఆ ప్రజెక్ట్ పై కుట్ర పూరిత అలోచన ల తో కాంగ్రెస్ ప్రభుత్వం..రేవంత్ రెడ్డి రైతు లను అరిగోస పెడుతున్నారని మండిపడ్డారు. వెంటనే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని పంపింగ్ చేసి రిజర్వయర్లు నింపి తద్వారా రైతంగానికి నీటిని అందజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు జిల్లా వైస్ చైర్మన్ పింగిలి రమేష్. మాజి మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వమి..మాజి సర్పంచ్ దిలీప్ రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జేకే ఎండి జానీ వొళ్ళాల శ్రీకాంత్. జోడు కుమారుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భోనం ఎత్తి ఉత్సవాలను ప్రారంభించిన మేయర్, డిప్యూటీ మేయర్

## వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవం



**కరీంనగర్, జులై5(సింగిడి):** నగరంలోని భగత్‌నగర్, రామచంద్రపూర్ కాలనీల్లో ఆదివారం శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. భగత్‌నగర్ పట్టణ ముదిరాజ్ సంఘం, రామచంద్రపూర్ కాలనీలోని హస్నాపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సాంప్రదాయ వస్త్రధారణలో మహిళలు నెత్తిపై భోనాలు మోసుకుంటూ, డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల నడుమ ఊరేగింపుగా పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో నగరంలో భక్తిమయ వాతావరణం నెలకొంది.మహోత్సవాలకు కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై స్వయంగా భోనం ఎత్తి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం భగత్‌నగర్, రామచంద్రపూర్ కాలనీల్లోని పెద్దమ్మ తల్లి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, ప్రతి ఏడాది ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే పెద్దమ్మ తల్లి బోనాల జాతర భక్తిశ్రద్ధలతో కొనసాగుతోందన్నారు. నగర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ–వేణు, పొన్నం లక్ష్మి–మొండయ్య గౌడ్, నాంపల్లి రేణుక–శ్రీనివాస్, ముదిరాజ్ సంఘాల ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శస్త్రచికిత్స విజయానికి అనస్థీషియా వైద్యుల పాత్ర అత్యంత కీలకం

## ఆధునిక వైద్య పరిజ్ఞానంతో నాణ్యమైన సేవలు అందించాలి

## అనస్థీషియా వైద్యులకు శాస్త్రీయ సదస్సులు విజ్ఞాన విస్తరణకు కీలకం

## కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ రమేష్ రెడ్డి



**కరీంనగర్, జులై5(సింగిడి):** కరీంనగర్‌లోని ప్రతిమ వైద్య కళాశాలలో భారతీయ అనస్థీషియా వైద్యుల సంఘం (ఐఎస్ఏ) తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 3నుండి 5వరకు నిర్వహించారు. ఆదివారం రోజున ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ రమేష్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్య రంగంలో వేగంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా వైద్యులు నిరంతరం తమ పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటూ ఆధునిక వైద్య సేవలు అందించాలని సూచించారు.ప్రతి శస్త్రచికిత్స విజయానికి అనస్థీషియా వైద్యుల పాత్ర అత్యంత కీలకమని, రోగుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అత్యాధునిక వైద్య విధానాలను అందిపుచ్చు కోవాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రీయ సదస్సులు వైద్యుల విజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు అనుభవాల పరస్పర మార్పిడికి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు.ప్రతిమ ఆసుపత్రుల డైరెక్టర్ డాక్టర్ బోయినపల్లి హరిణి మాట్లాడుతూ, నాణ్యమైన వైద్య సేవలకు నిరంతర శిక్షణ, ఆధునిక చికిత్సా విధానాలపై అవగాహన అవసరమని చెప్పారు. ఇటువంటి సదస్సులు యువ వైద్యుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించి, వైద్య నైపుణ్యాలను మెరుగుపరుస్తాయని తెలిపారు. సదస్సులో ఆధునిక అనస్థీషియా విధానాలు, అత్యవసర వైద్య సేవలు, రోగి భద్రత, నొప్పి నివారణలో తాజా పద్ధతులపై నిపుణులు శాస్త్రీయ ప్రసంగాలు నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి అనస్థీషియా వైద్యులు, అధ్యాపకులు, స్నాతకోత్తర విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా సదస్సు విజయవంతానికి సహకరించిన అతిథులు, అధ్యాపకులు, వైద్యులు, నిర్వాహకులు, మీడియా ప్రతినిధులు, స్వచ్ఛంద సేవకులకు నిర్వహణ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేష్ కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా వైద్యుల విజ్ఞానాభివృద్ధికి ఇలాంటి శాస్త్రీయ సదస్సులను కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# క్రీడలు ఆరోగ్యంతో పాటు పోటీతత్వం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి

## కరీంనగర్‌లో వీఎన్ఆర్ బ్యాడ్మింటన్ కప్ ప్రారంభం

## వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా. నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జులై5(సింగిడి):** కరీంనగర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో వీఎన్ఆర్ బ్యాడ్మింటన్ కప్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, కరీంనగర్ జిల్లా బ్యాడ్మింటన్ సంఘం చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించి, ఒత్తిడిని తగ్గిస్తాయని అన్నారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని పోటీతత్వాన్ని పెంపొందించుకోవడంతో పాటు ఉపాధి అవకాశాలను కూడా మెరుగుపరుచుకోవాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన అనేక మంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారని గుర్తుచేశారు.ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా వీఎన్ఆర్ బ్యాడ్మింటన్ కప్‌ను నిర్వహిస్తున్నామని, విజేతలకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామని తెలిపారు. ప్రపంచ బ్యాడ్మింటన్ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ క్రీడాస్ఫూర్తిని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ సంఘం కార్యదర్శి గుంటపల్లి స్వామి, మాస్టర్స్ బ్యాడ్మింటన్ సంఘం కార్యదర్శి బాబు, శంకర్, రాజిరెడ్డి, శంకర్‌రావు, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, నరేష్, క్రాంతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుందిళ్ల బీఆర్ఎస్ నేతల అరెస్ట్





**మంథని, జూలై 05(సింగిడి):** మంథని నియోజకవర్గంలోని కన్నెపల్లి పంప్‌హౌస్ సందర్శనకు కేటీఆర్ రాక సందర్భంగా సుందిళ్లకు చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోగిరి భాస్కర్, గర్రెపల్లి నందం గౌడ్,గర్రెపల్లి సుమన్ గౌడ్, మేకల నరసయ్య, అలుగువెల్లి హరీష్ రెడ్డిని చెన్నూర్ పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సభకు వెళ్లకుండా అడ్డుకునేందుకే తమను అరెస్ట్ చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

# కాలనీ అభివృద్ధికి మరో ముందడుగు

## రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించిన 11డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఆకుల నర్మద నరసన్న



**కరీంనగర్, జులై5(సింగిడి):** రామచంద్రపూర్ కాలనీ అభివృద్ధిలో భాగంగా రోడ్డు నంబర్ 21/7లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం, రోడ్డు నంబర్ 21/9లో చేపట్టనున్న నూతన అభివృద్ధి పనులకు ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 11వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఆకుల నర్మద నరసన్న ముఖ్య అతిథిగా హాజరై, కాలనీ సమగ్ర అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు, యువత, స్థానిక ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, కాలనీ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

# శ్రీ కాశీ విశ్వేశ్వర మడేలేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు

## ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై కమిటీ సభ్యులతో చర్చ

## మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్, జులై5(సింగిడి):** కరీంనగర్ నగరంలోని 57వ డివిజన్ పరిధిలో అంబేద్కర్ స్టేడియం ఎదురుగా ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర మడేలేశ్వర స్వామి దేవస్థానాన్ని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు మేయర్‌కు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులు, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాల కల్పనపై కమిటీ సభ్యులతో మేయర్ చర్చించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొలిపాక రమ్యశ్రీ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, కొత్తకొండ రాజయ్య, దుడ్డల శ్రీధర్, పూసాల సంపత్, కొత్తకొండ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

**ఆమనగల్లు, జూలై 05 (సింగిడి):** జులై 7న జరగనున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని మాదిగ జాతి పండుగగా ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఆమనగల్ మండ లంలో కావలి శ్రీశైలం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వర్గీకరణ ఫలాలను అందిపుచ్చుకుని విద్యా, ఉద్యోగాల్లో మాదిగలు రాణించాలని కోరారు.ఈ సభలో చదువే మాదిగల అభివృద్ధికి మార్గమని, రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా సాగాలని ఉపేందర్ దిశానిర్దేశం చేశారు. పీడిత వర్గాల విముక్తి కోసం మాదిగలే కాకుండా సమాజంలో ఉన్న సబ్బండ వర్గాల కోసం నిలబడి పోరాటం చేసిన అతి పెద్ద సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ అని, ఉద్యమాన్ని మందకృష్ణ మాదిగ సమర్థవంతమైన నాయకత్వంలో మూడు దశాబ్దాలుగా మడుమతిప్పకుండా పోరాటాన్ని నడిపి ఎస్సి వర్గీకరణ విజయ ఫలాలను మన జాతులకి అందించిన నేపథ్యంలో ఎంఆర్పిఎస్ జెండాను గ్రామ గ్రామాన ఎగరవేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ, ఆమనగల్లు మండల అధ్యక్షుడు కావలి శ్రీశైలం ఉపాధ్యక్షుడు శ్రీరామ్,రాకేష్, వంశీ, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# బొగతకు జలకళ





తెలంగాణ నయాగారగా పేరుగాంచిన 'బొగత' జలపాతం కనులవిందు చేస్తున్నది. ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లిలో ఉన్న బొగతలో జలకళ ఉట్టిపడుతున్నది. ఎగువన అటవీ ప్రాంతంలో రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ జలపాతానికి జీవం వచ్చినట్టయింది. ఆదివారం సెలవు కావడంతో సందర్శకుల తాకిడితో బోగత కిటకిటలాడింది.

– అజ్మీరా దాకు నాయక్
జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

## ముత్తారం పీఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ



**మంథని, జూలై 05(సింగిడి):** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదివారం ముత్తారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, పెండింగ్ కేసులు, రికార్డులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల నియంత్రణ, గ్రామాల్లో శాంతిభద్రతల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది విధుల నిర్వహణను కూడా సమీక్షించారు.

## ఘనంగా ప్రపంచ మెకానిక్స్ దినోత్సవం

### రక్తదానంలో పాల్గొన్న టూ వీలర్ మెకానిక్స్



**ఎల్బీనగర్, జూన్ 5 (సింగిడి):** రక్తదానం చేయండి ప్రాణదాతలు కావాలని టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి అన్నారు. ప్రపంచ మెకానిక్ దినోత్సవం సందర్భంగా వనస్థలిపురం టూ వీలర్ మెకానిక్స్ ఆటోమొబైల్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఎల్ బినగర్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో హయత్ నగర్, వనస్థలిపురం హస్తినాపురం బి.యన్.రెడ్డి నగర్ టూ వీలర్స్ మెకానిక్స్ పాల్గొని రక్తదానం చేశారు. మిత్ర బ్లడ్ బ్యాంక్ వైద్య బృందంచే రక్తదానం సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ రాజశేఖర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు చింతల రవి వనస్థలిపురం ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని వారు తెలిపారు. సుమారు 50 మంది పైగా పాల్గొని రక్తదానం చేశారు. టూ వీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణంగా ఉందని అధ్యక్షుడు అరవింద్ రెడ్డి పేర్కొన్నారు. యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి మోయిన్, కోశాధికారి నరేందర్ రెడ్డి, ఆర్గనైజర్ నరసింహ యాదవ్, అడ్వైజర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కన్వీనర్‌గా మల్లేష్ యాదవ్



**కొడంగల్, జులై 05 (సింగిడి):** ఎస్ఐఆర్ కొడంగల్ నియోజకవర్గ కన్వీనర్ గా విద్యావేత్త మాణిక్యం మల్లేష్ యాదవ్ నియామకం అయ్యారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారాసింగ్ నియామక పత్రం అందజేసినట్లు మల్లేష్ యాదవ్ తెలిపారు. ఈసందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను బాధ్యతాయుతంగా తనవంతు కృషి చేస్తానని అన్నారు.

## డంపింగ్ యార్డ్ పోరాటంలో అందరూ భాగస్వాములవ్వండి

### అహ్మద్‌గూడ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సమావేశం

### జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్షావలి




**జవహర్ నగర్, జూలై 5 (సింగిడి):** జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ఎత్తివేత గురించి జరిగే పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు అవ్వాలని తద్వారా డంపింగ్ భూతాన్ని దూరంగా పార ద్రోలాలని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్షావలి పిలుపునిచ్చారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ అహ్మద్ గూడ డబుల్ బెడ్ రూమ్ ఫేస్ వన్ లో ఆదివారం జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ కో కన్వీనర్ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి డబల్ బెడ్ రూమ్ ఫేస్ 1 నాయకులు విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్షావలి కోకన్వీనర్లు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ షేక్షావలి మాట్లాడుతూ జవహర్ నగర్ రాంకీ చెత్త డంపింగ్ యార్డ్ తొలగింపుకై జరుగుతున్న పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు అవ్వాలని, డంపింగ్ యార్డ్ ను బేషరతుగా ఎత్తివేసి శాస్త్రీయమైన పద్ధతిలో కలుషితమైన భూమి నీరు గాలిని శుద్ధి చేయాలని ఆరోగ్య భద్రత,పర్యావరణ పరిరక్షణ భారత రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి వెంటనే చెత్త రవాణాను దుర్వాసనను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఉపసర్పంచ్ ఆర్. నరసింహ గౌడ్, కన్వీనర్లు పి. సునీత, సిపిఐ తోటపల్లి శంకర్, సిపిఎం టి. శివన్నారాయణ, డబుల్ బెడ్ రూమ్ కాలనీ డైరెక్టర్లు విజయ్ కుమార్, రమణ, సంధ్య, నాగరాజు పాల్గొన్నారు.



# ప్రజల కోసం.. ప్రభుత్వం గ్రామబాట...

## ములుగులో వినూత్న ప్రజాదర్బార్ మోడల్, రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్న మంత్రి సీతక్క







**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (సింగిడి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా ప్రజాకేంద్రీకృత పరిపాలనలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే వినూత్న కార్యక్రమాన్ని అమలు చేసింది. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి సమస్యలు చెప్పాల్సిన సాంప్రదాయ విధానానికి భిన్నంగా, "ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలి" అనే ఆలోచనతో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో గ్రామ స్థాయిలో ప్రత్యేక ప్రజాదర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అడవులు, గిరిజన తండాలు అధికంగా ఉన్న ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో మారుమూల గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రాలకు పలుమార్లు వెళ్లి సమస్యలు వినిపించడం కష్టసాధ్యమనే అంశాన్ని గుర్తించిన మంత్రి సీతక్క, ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**రాష్ట్రంలోనే తొలిసారిగా ములుగు జిల్లాలో...**

రాష్ట్రంలోనే తొలిసారిగా ములుగు జిల్లాలోని వెంకటాపురం, మంగపేట, కన్నాయిగూడెం, ఏటూరునాగారం, ములుగు, తాడ్వాయి, వెంకటాపూర్, మల్లంపల్లి మండలాల పరిధిలోని మొత్తం 63 గ్రామపంచాయతీలలో ప్రత్యేక ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో స్థానిక మంత్రి దనసరి అనసూయ సీతక్క స్వయంగా పాల్గొని, అప్పటి జిల్లా కలెక్టర్ ప్రస్తుతం ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ప్రస్తుత జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావుతో కలిసి గ్రామాల్లోనే ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వినతిపత్రాలను స్వీకరించారు. ప్రత్యేక ప్రజాదర్బార్‌లో ప్రజలు భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, నూతన పెన్షన్లు, తాగునీరు, అంతర్గత రహదారులు, విద్యుత్, రెవెన్యూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు వంటి అనేక అంశాలపై అర్జీలు సమర్పించారు. అందిన ప్రతి దరఖాస్తుకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే చర్యలు చేపట్టాలని మంత్రి, జిల్లా కలెక్టర్లు ఆదేశాలు జారీ చేస్తూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు.

### ప్రజల వద్దకే అధికార యంత్రాంగం...

సాధారణంగా ప్రజలు జిల్లా కేంద్రాలకు లేదా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి సమస్యలు వినిపించే విధానానికి భిన్నంగా, ప్రభుత్వ యంత్రాంగమే గ్రామాలకు చేరుకుని సమస్యలను నేరుగా స్వీకరించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది. అడవులు, గిరిజన తండాలు అధికంగా ఉన్న ఏజెన్సీ ప్రాంత ప్రజలు కార్యాలయాలకు పలుమార్లు వెళ్లాల్సిన ఇబ్బందులను ఈ కార్యక్రమం గణనీయంగా తగ్గించింది. రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పౌర సరఫరాలు, సంక్షేమ శాఖలు ఇతర అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతి వినతిపై ప్రత్యేకచర్యలు చేపట్టాయి. ప్రజాదర్బార్‌లో స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు ప్రత్యేక నమోదు వ్యవస్థ ఏర్పాటు చేసి, దరఖాస్తు దారులకు వాటి పరిష్కార స్థితిని నిరంతరం తెలియజేసే విధంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేశారు. న్యాయ బద్ధమైన సమస్యలను తక్షణమే పరిష్కరిస్తూ, ఇతర పెండింగ్ అంశాలపై నిరంతర ఫాలోఅప్ కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, కొత్త రేషన్ కార్డులు, నూతన పెన్షన్ల కోసం వచ్చిన వినతులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీ లనలు నిర్వహిస్తున్నారు. అర్హులైన లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, వేగం తీసు కొచ్చే దిశగా ఈ ప్రత్యేక ప్రజాదర్బార్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోంది.

**మహిళల జీవితాల్లో ఉపాధి వెలుగులు...**

ప్రత్యేక ప్రజాదర్బార్ కార్యక్రమం కేవలం సమస్యల స్వీకరణకే పరిమితం కాకుండా, ప్రజల జీవనోపాధికి ప్రత్యక్ష పరిష్కారాలు అందించే వేదికగా కూడా నిలిచింది. ములుగు మండలం రాయినిగూడెం గ్రామానికి చెందిన మహిళలు, మంగపేట మండలానికి చెందిన మహిళలు తమకు సరైన ఉపాధి అవకాశాలు లేక కుటుంబ పోషణ కష్టంగా మారిందని, జీవనోపాధి కల్పించాలని మంత్రి సీతక్కకు ప్రజాదర్బార్‌లో వినతిపత్రాలు సమర్పించారు. ఈ వినతిపై వెంటనే స్పందించిన మంత్రి సీతక్క, రోటరీ క్లబ్ అనే స్వచ్ఛంద సంస్థతో సమన్వయం చేసి కేవలం 48 గంటల వ్యవధిలోనే మంగపేట మండలానికి చెందిన 10 మంది మహిళలకు, ములుగు మండలం రాయినిగూడెం గ్రామానికి చెందిన 15 మంది మహిళలకు మొత్తం 25 ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేసేలా చర్యలు చేపట్టారు. అర్జీ స్వీకరణ నుంచి పరిష్కారం వరకు అత్యంత వేగంగా స్పందించి సహాయం అందించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది. ప్రస్తుతం ఆ మహిళలు కుట్టు వృత్తి ద్వారా స్వయం ఉపాధి పొందుతూ తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల కుట్టింపు పనులను మహిళా సంఘాల ద్వారా చేపట్టే విధంగా ప్రోత్సహిస్తూ, మహిళలకు మరింత స్థిరమైన ఆదాయ వనరులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తోంది. ఈ చర్యలు మహిళల ఆర్థిక సాధికారతకు కొత్త దిశను చూపించాయి.

**ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా..**

ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గడమే కాకుండా, గ్రామ స్థాయిలోనే సమస్యల నమోదు, పరిశీలన, పరిష్కార ప్రక్రియ వేగవంతమైంది. శాఖల మధ్య సమన్వయం పెరిగి, సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలు వెలుగులోకి వచ్చి పరిష్కార దిశగా అడుగులు పడ్డాయి. ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ప్రారంభమైన ఈ ప్రజాకేంద్రీకృత పరిపాలన విధానం ప్రస్తుతం రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు కూడా ఆదర్శంగా నిలుస్తూ, ప్రజా పాలనలో కొత్త ప్రమాణాలను సృష్టించింది. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని తీసుకెళ్లి, సమస్యల పరిష్కారంతో పాటు జీవనోపాధి అవకాశాలు కల్పించిన ఈ ప్రత్యేక ప్రజాదర్బార్ కార్యక్రమం "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" విజయవంతమైన అమలుకు ములుగు జిల్లా నిలువెత్తు ఉదాహరణగా నిలిచింది.

# రేవంత్ రెడ్డి.. చేతకాకపోతే తప్పుకో..

## కాళేశ్వరం ప్రాజెక్టును సరిదిద్దే సత్తా కేసీఆర్‌కు ఉంది..





- పల్లపు నీరును ఎగువకు ఎక్కించిన ఘనత కేసీఆర్‌ది
- నీ పదవి మాకొద్దు.. రైతుల సంక్షేమం మాకు ముఖ్యం
- అవగాహన లేక ప్రాజెక్ట్‌పై ఆరోపణలు చేయడం దుర్మార్గం
- రూ.94 వేల కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్ట్‌లో లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందో చెప్పాలి
- నిజాలు ప్రజలకు చూపించడానికి వస్తుంటే అడ్డుకున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (సింగిడి):** తెలంగాణ రాష్ట్రానికి జలసౌదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ను వినియోగంలోకి తీసుకురావడానికి చేతకాకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తప్పుకోవాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నేపల్లి పంప్ హౌస్ ను ఆదివారం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, మాజీ మాజీ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన సందర్శించారు. కన్నేపల్లి పంప్ హౌస్ లో నీటి నిల్వను ఆయన పరిశీలించారు. అనంతరం పంప్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో దశాబ్దాలుగా నీళ్ల కోసం పోరాటాలు సాగాయని ప్రతి ఏడాది గోదావరి నుండి వేలాది టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తూనే ఉందని అన్నారు. తెలంగాణ భౌగోళిక పరిస్థితుల్లో గోదావరి, కృష్ణా నదులు ప్రవహిస్తున్న నీళ్లు కింద ఉండగా భూములు ఎత్తులో ఉన్నాయని, పల్లపు ప్రాంతంలో ప్రవహిస్తున్న నీరు ఎత్తుకు ప్రవహించేలా ప్రాజెక్ట్ నిర్మించిన ఘనత కేసీఆర్ ది అన్నారు. అలాంటి కేసీఆర్ కు ప్రాజెక్ట్ ను సరిదిద్దే సత్తా ఉందని ఒక వారం రోజులు తమకు ఇస్తే తాము ఏంటో చూపిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం నీ పదవి, నీ కుర్చీ వద్దని తమకు రైతుల సంక్షేమం ముఖ్యమన్నారు. మండుటెండల్లోనూ, కరువు పరిస్థితుల్లోనూ నీటి లభ్యత ఉండే ప్రాంతంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించామని అన్నారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అని పేర్కొన్నారు. కాళేశ్వరం అంటే మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌస్లు, సబ్ స్టేషన్లు, 1,531 కిలోమీటర్ల కాల్వల సమాహారమని వివరించారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగిపోయినా ఇప్పటివరకు మరమ్మతులు చేయలేదని విమర్శించారు. ఆ బ్లాక్ లు పునర్నిర్మించడానికి రూ.400 కోట్లు సరిపోతాయని, ఎల్ అండ్ టీ ముందుకు వచ్చినా ప్రభుత్వం మరమ్మతులు చేపట్టలేదన్నారు. కాళేశ్వరం కూలేశ్వరం అయింది.. అంటూ చేస్తున్న విమర్శలు అవాస్తవమని అన్నారు. కాళేశ్వరం ద్వారా కొత్తగా 40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగిందన్నారు. మూడు కాలాలపాటు నిలబడేలా ప్రాజెక్టును నిర్మించామని తెలిపారు. మిడ్ మానేరు నుంచి ఎక్కడికైనా నీటిని తరలించవచ్చని, ఫ్లడ్ ఫ్లో ద్వారా పంపులు ఆన్ చేయకుండానే నీటిని తరలించే అవకాశం ఉందన్నారు. కరువు పరిస్థితుల్లోనూ నీటి నిల్వ ఉండే ప్రాంతం కన్నెపల్లి అని పేర్కొన్నారు. ప్రస్తుతం 98 వేల క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రంలో కలుస్తోందన్నారు. మేడిగడ్డ అవసరం లేకుండానే కన్నెపల్లి నుంచి నీటిని తరలించవచ్చని చెప్పారు. కన్నెపల్లి వద్ద నీళు ఉన్నప్పటికీ పంపులను ఆన్ చేయాలని రైతులు ఆందోళనలు చేసినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. మిడ్ మానేరు నింపాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ మంత్రి గంగుల కమలాకర్ కోరినా ప్రయోజనం లేకపోయిందన్నారు. ఎక్కడ నీటి లభ్యత లేకపోయినా కన్నెపల్లి నుంచే నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందన్నారు. ఎస్ఆర్ఎస్పీలోనూ నీరు లేకుంటే రివర్స్ పంపింగ్ ద్వారా నిల్వ చేసుకోవచ్చన్నారు. ఏడు జిల్లాలకు సాగునీరు, తాగునీరు అందించే ప్రాజెక్టు కాళేశ్వరం అని చెప్పారు. కాకతీయ కాల్వల్లో నీళ్లు లేని సమయంలో నీటిని అందించింది కాళేశ్వరం ప్రాజెక్టేనని, అప్పర్ మానేరు అలుగు పొంగిందంటే దానికి కారణం కూడా కాళేశ్వరమేనని అన్నారు. హైదరాబాద్లో తాగునీటి అవసరాల కోసం ప్రస్తుతం రోజుకు 15 వేల వాటర్ ట్యాంకర్లు తిరుగుతున్నాయని తెలిపారు. కాళేశ్వరం నిర్మాణానికి రూ.94 వేల కోట్లు ఖర్చయితే, రూ.లక్ష కోట్లు అవినీతి జరిగిందని ఎలా చెబుతారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి సోయి లేదా? మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డికి స్పృహ లేదా? అని ప్రశ్నించారు. 2014కు ముందు రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పంటలు ఎందుకు పండలేదని నిలదీశారు. సూర్యాపేట జిల్లాకు కాళేశ్వరం వచ్చిన తర్వాతే సాగునీరు అందిందన్నారు. కాళేశ్వరం వల్ల రైతుల జీవితం మెరుగుపడిందని, రాష్ట్రం అధిగమించి వరి ఉత్పత్తిలో పంజాబ్ ను అగ్రస్థానానికి చేరిందన్నారు. రైతుల ఆత్మహత్యలు కూడా గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అసమర్థత వల్ల ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది మృతి చెందారని, ఇప్పటికీ వారి మృతదేహాలను వెలికితీయలేని పరిస్థితి ఉందన్నారు. మీ హయాంలో సుంకిశాల గోడ కూలలేదా? వట్టెం పంప్ హౌస్ కొట్టుకుపోలేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ పై రాజకీయ కక్షతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కన్నెపల్లి గేట్లు ఎత్తితే నీరు వస్తుందని కాంగ్రెస్ నాయకులకు కూడా తెలుసన్నారు. నీళ్లు ఇస్తే యూరియా ఇవ్వాలి, పంట పండితే మద్దతు ధర ఇవ్వాలి, విద్యుత్ ఇవ్వాలి, బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే భయంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఎన్డీఎస్ఏ, ఎన్డీఏలను అడ్డం పెట్టుకుని ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందన్నారు. రేవంత్రెడ్డి రాష్ట్రానికి పట్టిన శనేశ్వరంలా మారారని విమర్శించారు. కేసీఆర్ కు కాళేశ్వరం ప్రాజెక్టును వారం రోజుల పాటు అప్పగిస్తే తెలంగాణ అంతటికీ నీళ్లు పారించి చూపిస్తామని సవాల్ విసిరారు. మూడు నెలల క్రితమే ఎల్నినో, సూపర్ ఎల్నినో ప్రభావం ఉంటుందని చెప్పామని గుర్తుచేశారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. కాళేశ్వరం ద్వారా హైదరాబాద్ తాగునీటితో పాటు ఉమ్మడి ఏడు జిల్లాలకు నీరు అందించే సామర్థ్యం ఉందన్నారు. హుస్సేన్సాగర్ సామర్థ్యం ఒక టీఎంసీ మాత్రమేనని, ఈ పంపుల సామర్థ్యం రెండు టీఎంసీల వరకు ఉందన్నారు. సాగునీటికే కాకుండా హైదరాబాద్ తాగునీటికీ సంక్షోభం ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే 50 వేల మంది రైతులతో కలిసి కన్నెపల్లి పంపులను ముట్టడించి ఆన్ చేయిస్తామని హెచ్చరించారు. రైతుల కోసం రూ.5 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసేందుకు రూ.లక్ష కోట్లు, 24 గంటల ఉచిత విద్యుత్ కోసం రూ.50 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. కాళేశ్వరం సహా అన్ని సాగునీటి ప్రాజెక్టులపై మొత్తం రూ.1.80 లక్షల కోట్లు వ్యయం చేశామని పేర్కొన్నారు. రైతుబంధు కోసం రూ.72 వేల కోట్లు, రైతుబీమా కోసం రూ.30 వేల కోట్లు అందించామని తెలిపారు. ఏ విధమైన సమగ్ర పరిశీలన చేయకుండానే 48 గంటల్లో ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిందని ఆరోపించారు. మేడిగడ్డ మరమ్మతులకు ఎల్ అండ్ టీ ముందుకు వచ్చినా ప్రభుత్వం వాటిని చేపట్టలేదని కేటీఆర్ విమర్శించారు. కేటిఆర్ వెంట మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, తదితరులు ఉన్నారు.

ఉదయాన్నే దానిమ్మ జ్యూస్
# తాగుతున్నారా?
### ఆరోగ్యానికి బంగారు ప్రయోజనాలు తెలిస్తే..

**దానిమ్మ ఒక సూపర్ ఫుడ్ కంటే తక్కువ కాదు. జ్యూసిగా ఉండి ఎర్రటి విత్తనాలతో నిండిన ఈ పండు యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాల నిధి. అందువల్ల, ఇది ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ, ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో దానిమ్మ రసం తాగడం ప్రారంభిస్తే మీ ఆరోగ్యానికి ఎంత మేలు జరుగుతుందో మీకు తెలుసా? అవును, ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో దానిమ్మ రసం తాగడం వల్ల శరీరం పోషకాలను వేగంగా గ్రహించి మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో దానిమ్మ రసం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం..**





ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాస్ దానిమ్మ రసం తాగడం వల్ల జీర్ణవ్యవస్థ ఉత్తేజితమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. ప్రేగులు శుభ్రపడి, టాక్సిన్లు బయటకు వెళ్లి లివర్ పనితీరు మెరుగుపడుతుందంటున్నారు. ఇందులో విటమిన్ జ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండి, ఇన్ఫెక్షన్లను తట్టుకునే శక్తిని పెంచి, వాపులను తగ్గిస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో దానిమ్మ రసం తాగడం వల్ల జీర్ణక్రియ సరిగ్గా పనిచేస్తుంది. పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. దానిమ్మపండు తినడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడు తుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దానిమ్మలో విటమిన్ సి, ఫోలేట్ పుష్కలంగా ఉంటాయి. ఇది ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. దానిమ్మలో ఉండే మంచి ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.

చక్కెర కలపని తాజా రసాన్ని ఉదయం 100–150 మి.లీ. తాగిన 20–30 నిమిషాల తర్వాత అల్పాహారం తీసుకోవడం మంచిదంటున్నారు. దానిమ్మ శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ మొటిమలను తగ్గించడానికి, చర్మాన్ని ప్రకాశవంతం చేయడానికి, వృద్ధాప్య సంకేతాలను నివారించడానికి సహాయపడుతుంది. దానిమ్మపండు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. అధిక రక్తపోటు (బిపి) ఉన్నవారికి దానిమ్మ మంచి పండు.

## రోజూ ఒక నారింజ తింటే
# ఇన్ని లాభాలా..?
### ఏయే రోగాలను నయం చేస్తుందో తెలిస్తే అవాక్కే..!



**నారింజ తినడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. దీనిని రోజూ తీసుకోవడం వలన అనేక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. చర్మానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఇది రోగనిరోధకశక్తిని పెంచుతుంది. జలుబు, దగ్గు, వైరల్ ఇన్ఫెక్షన్లు, ఇతర అంటువ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఆరెంజ్?లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.**



ఆరెంజ్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. ఆరెంజ్ చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది. ముఖంపై ముడతలు, నల్ల మచ్చలను తొలగించడంలో సహాయపడుతుంది. ఆరెంజ్ లోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. యాంటీఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి.

ఆరెంజ్‌లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. ఆరెంజ్‌లో ఉండే సిట్రేట్, కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆరెంజ్‌లో ఫైబర్ ఎక్కువ, కేలరీలు తక్కువ. అందుకే ఇవి తిన్నప్పుడు కడుపు నిండిన భావన కలుగుతుంది. ఫలితంగా బరువు నియంత్రణలో ఉంటుంది.

ఆరెంజ్‌లోని కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ డి ఎముకలను స్ట్రాంగ్ చేస్తాయి. కీళ్లనొప్పులను దూరం చేస్తాయి. రోజుకో పండు తినటం వల్ల చర్మం కాంతివంతంగా మారుతంది. అంతేకాకుండా వృద్ధాప్యఛాయలు దూరమవుతాయి. ఆరెంజ్?లలోని ఫ్లేవనాయిడ్స్ బీపీనీ, కొలెస్ట్రాల్?ని కంట్రోల్ చేసి గుండె సమస్యలను దూరం చేస్తాయి. ఆరెంజ్‌లలోని విటమిన్ సి రోగనిరోధక శక్తినిపెంచి..

హెల్తీగా ఉండడంలో హెల్ప్ చేస్తుంది. కేలరీలు తక్కువగా ఉండి ఫైబర్ పుష్కలంగా ఉండే వీటిని తింటే బరువు కూడా కంట్రోల్ అవుతుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు పలు రకాల క్యాన్సర్లను దూరం చేయడంలో హెల్ప్ చేస్తాయి. ఇవి కేవలం అవగాహన కోసమే. నిపుణుల సహాయం తీసుకుంటే మంచిది. ఈ మేరకు బయోమెడ్ సెంట్రల్‌లో ప్రచురించిన అధ్యయనం వివరాలు వెల్లడిస్తున్నాయి. ఆరెంజ్ తినడం వల్ల డిప్రెషన్‌కు గురయ్యే ప్రమాదం 20 శాతం వరకు తగ్గుతుందని అధ్యయనం వెల్లడించింది. నారింజ పండ్లు మన పొట్టలో ఒక రకమైన బ్యాక్టీరియా పెరిగేలా చేస్తాయి. ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

## మగవారికి ఈ కూర బెస్ట్ మెడిసిన్..
### వారంలో ఒక్కసారి తింటే చాలు

కూరగాయలు, ఆకు కూరలు మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వేసవికాలంలో ఈ ఆకుకూరలను ఎంత ఎక్కువ తీసుకుంటే అంత మంచిది ఎందుకంటే.. ఈ టైం లో ఎండలకు అలసిపోతాము ఏ పనులు కూడా సరిగా చేయలేము.

పాలకూరలో ఉండే ఐరన్ అధికంగా దొరుకుతుంది. ఇవి హిమోగ్లోబిన్ లెవెల్స్ ను ఫాస్ట్ గా పెంచగలవు. అంతే రక్తహీనత సమస్య ఉన్న వారికీ ఇది అమృతం అని చెప్పాలి. కాబట్టి, వారంలో ఒక్కసారైనా వీటిని తినాలి.

కంటి చూపు: పాలకూరలో ఉండే లూటిన్ అనే సమ్మేళనాలు కళ్ళను కాపాడుతాయి.ఇంకా చెప్పాలంటే కంటి చూపును కూడా మెరుగుపరుస్తుంది.

ఇమ్యూనిటీ పవర్: పాలకూరలో ఉండే విటమిన్ సి, ఎ అధికంగా ఉంటాయి. నీరసం అలసట సమస్యలతో బాధ పడే వారు వీటిని తినడం చాలా మంచిది. ఇమ్యూనిటీ పవర్ ను పెంచి ఆరోగ్యంగా ఉంచుతుంది.

పాలకూరలో ఉండే విటమిన్–కె ఎముకలను బలపరుస్తుంది. వీటిని మగవారు వారంలో ఒకసారి తింటే శరీరంలో అనేక మార్పులు వస్తాయి



## ఇలా చేస్తే ఉదయం వేళల్లో
# 2నిమిషాల్లోనే బ్రేక్ ఫాస్ట్ రెడీ..

ఆరోగ్యంగా ఉండటానికి ఏం తింటాం, ఎలా తింటాం అనే విషయాలు చాలా ముఖ్యం. రోజువారీ ఆహారంలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని నిపుణులు అంటున్నారు.



దాదాపు అందరూ ప్రతిరోజు ఉదయం అల్పాహారం కోసం ఇడ్లీ, దోస వంటి వాటిని ఎంపిక చేస్తుంటారు. అయితే ఉదయం పూట నూనె ఆహారాలను తినడానికి కొందరు ఇష్టపడరు. అయితే నేటి కాలంలో అనారోగ్య సమస్యల కారణంగా ప్రతి ఒక్కరూ అల్పాహారం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు.

ముఖ్యంగా నేటి బిజీ జీవనశైలి కారణంగా చాలా మందికి ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేసేందుకు ఎక్కువ సమయం ఉండదు. దీంతో షార్ట్‌కట్‌లు వెతుకుతారు. అయితే బ్రేక్‌ఫాస్ట్‌లో మాత్రం ఎప్పుడూ షార్ట్‌కట్‌లు అస్సలు తీసుకోకూడదు. ఎందుకంటే ఉదయం తీసుకునే అల్పాహారం ఆరోగ్యానికి చాలా ముఖ్యం.

ఉదయం త్వరగా ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవాలనుకునే వారికి బెస్ట్ హెల్దీ బ్రేక్ ఫాస్ట్ ఓట్స్. ముందుగా రాత్రి నిద్రకు ముందు పాలలో ఓట్స్ నానబెట్టి ఆ తర్వాత దానిని ఫ్రిజ్‌లో ఉంచాలి. ఉదయం నిద్రలేచిన తర్వాత అందుబాటులో ఇంట్లో ఉన్న ఏ పండ్లనైనా కట్ చేసుకుని తినేయవచ్చు.


ఆపిల్, స్ట్రాబెర్రీ, జామ, అరటిపండు, దానిమ్మ, ప్లం వంటి మొదలైన పండ్లను ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో తీసుకోవచ్చు. ఈ పండ్లను చిన్న ముక్కలుగా కట్ చేసి ఓట్స్‌తో కలపవచ్చు. ప్రయాణిస్తున్నప్పుడు కూడా మీరు దీన్ని హాయిగా తినవచ్చు.

# భక్తుల కల్పతరువు నారసింహుడు

**ఫాల్గుణ శుద్ధ ద్వాదశి...**
**నృసింహ ద్వాదశి**

ఫాల్గుణ శుద్ధ ద్వాదశిని నృసింహ ద్వాదశి అంటారు. నరసింహ ద్వాదశీగా ప్రసిద్ధి చెందిన గోవింద ద్వాదశి హోలీకి ముందు ఫాల్గుణ మాసంలోని శుక్ల పక్ష ద్వాదశి తిథి నాడు వస్తుంది. భారత దేశంలోని అనేక వైష్ణవాలయాల్లో ఈ రోజున విశేషంగా ఉత్సవాలు జరుపు తారు. ఫాల్గుణ మాసంలో వచ్చే నృసింహ ద్వాదశి వైష్ణవ ఆలయా లను సందర్శించడం ద్వారా శు భఫలితాలు చేకూరుతాయని సాంప్రదాయ ఆచరణాసక్తుల విశ్వాసం.

భగవంతుని అవతారాలలో అత్యద్భుత అవతారంగా చెప్పగలిగే అవతారం నారసింహావ తారం. సగం మనిషి సగం మృగం ఆకారంలో రూపు దాల్చడం నరసింహావతార ప్రత్యేకం. దుష్ట శిక్షణ శిక్ష రక్షణ సర్వాంత ర్యామిత్వం, భక్తుని మాటను నిజం చేయడం... నమ్మిన బంటును శాప విముక్తుని గావించడం, ఎన్ని నియంత్రణలు, వరాలున్నా వాటిని అధిగమించి భక్తుడు లేక వైరి కోరుకున్న విధంగానే శత్రు వధ చేయడం, సూక్ష్మం నుండి స్థూల రూపాన్ని ఏదైనా ధరించడం నరసింహావతారంలో విశిష్టతలు.
శ్రీహరి (మనిషి జంతువు కాని) నరసింహ రూపంలో, పగలూ రాత్రిగాని సంధ్యా సమయాన, ఇంటా బయటా గాని గుమ్మంలో, భూమ్యాకాశాలు కాని తన తొడపై, హిరణ్య కశిపుని సంహరించాడు. ప్రహ్లాదుని మాటను యధార్ధం చేసి, బ్రహ్మవరాన్ని గౌరవించి, తన అవతార తత్వాన్ని చాటాడు మహా విష్ణువు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో కదిరి, అహోబిలం, యాదగిరి గుట్ట, సింహాచలం, మంగళగిరి, ధర్మపురి, జగ్గయ్యపేట, పాలెం, సింగరాయ కొండ, పెంచల కోన, చీర్యాల తదితరాలే గాక కర్నాటకలో మేల్కొటె, ఉడుపి, సావన దుర్గ, దేవరాయన దుర్గ తదితర నృసింహాలయాలు ప్రఖ్యాతాలు. భక్తుల కోరికలు నెరవేర్చే కల్పతరువులు.
నృసింహ ద్వాదశి పవిత్ర దినాన గంగా, సరస్వతి, యమునా, గోదావరి వంటి పవిత్ర నదులలో స్నానాలు ఆచరిస్తారు. సూర్యోదయానికి ముందే లేచి నదుల్లో స్నానాలు చేస్తారు. నదులు అందుబాటులో లేనివారు సరస్సులోనైనా, నదుల దగ్గర కూడా స్నానాలు చేయవచ్చు. అలా చేస్తున్నప్పుడు గంగా దేవి, విష్ణువులను స్మరించుకోవాలి. ఈ రోజు భక్తులు గోవింద ద్వాదశి వ్రతం ఆచరిస్తారు. ఉపవాసాలు కూడా పాటిస్తారు. ఈ రోజున



భక్తులు సాయంత్రం విష్ణు దేవాలయాలను సందర్శించి పూజల్లో, ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ రోజున విష్ణు నామ స్మరణ, శ్రీ నరసింహ కవచం పఠించడం విశేష ఫలితాలనిస్తుంది. శ్రీమహావిష్ణువు దశావతారాల్లో ఒకటైన నరసింహస్వామిని ఈ రోజున పూజించే వారికి అష్టైశ్వర్యాలు చేకూరుతాయి. ద్వాదశి నాటి గంగాస్నానం పాపాలను నశింపజేస్తుందని పురాణ వచనం. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం, మహిళలు సీతామాత పూజ, విష్ణుపూజ చేయడం వలన సకల సంపదలు చేకూరుతాయి.

నృసింహ ద్వాదశి వ్రతమాచరించే భక్తులకు స్వామివారు ధైర్యం, నమ్మకం, భద్రత కల్పిస్తారని విశ్వసిస్తారు. నరసింహస్వామి సంబంధిత శ్లోకాలు రోజంతా చదువుకుంటూ ధ్యానం చేస్తే విశేషంగా లబ్ధి పొందుతారు. వ్రతం చేసుకునే వారు వేకువ ఝామునే నిద్రలేవాలి. పారే నదిలో కానీ చెరువులో లేదా బావి వద్ద శిరస్నానం చేయాలి.. ఇలా చేస్తే దేహంశుద్ధి అవడమే కాకుండా పూజపై మనసు లగ్నమవుతుందని పెద్దలు చెబుతారు.

నరసింహస్వామి దేవాలయంలో కానీ, ఇంటివద్ద స్వామి వారి పటం పెట్టుకొని వివిధ రకాల పూలు, పండ్లు ఉంచి నరసింహస్వామి శ్లోకాలను భక్తి శ్రద్ధలతో చదువుతూ పూజ చేయాలి. స్వామివారిని తులసిమాలతో అలంకరించి, వడపప్పు, పానకం నైవేద్యంగా సమర్పించాలి. నరసింహ గాయత్రిని కానీ, శ్రీలక్ష్మి నరసింహ కరావలంబ స్తోత్రం, నరసింహ అష్టోత్తరం, నరసింహ సహస్ర నామాలను గానీ పఠిస్తే చాలామంచిదని పురాణాలు పేర్కొంటున్నాయి.

ఉగ్రం వీరం మహావిష్ణం
జ్వలంతం సర్వతోముఖం
నృసింహం భీషణం భద్రం
మృత్యుమృత్యుం నమామ్యహం

ఉగ్రం అంటే... నృసింహుడు ఉగ్రమూర్తి. నరసింహుని హుంకారాన్ని విన్నంత మాత్రంలోనే అంతర్గత, బహిర్గత శత్రునాశనం జరుగుతుంది. వీరం అంటే.. సకల కార్యకారణాలకు మూలంగా వున్న శక్తినే వీరం అంటారు. నరసిం హుడు వీరమూర్తి. కనుక సకల కార్యకారణ స్వరూపుడు ఆయనే. మహావిష్ణం అంటే... అన్ని లోకాల్లో అంతటా వుండే నరసింహ తత్వానికి ఈ నామం ప్రతీక. సకల జీవరాశులన్నిటిలోనూ తానే వ్యక్తంగానూ, అవ్యక్తంగానూ పరమాత్మ భాసిస్తాడు. జ్వలంతం అంటే... సకల లోకాల్లో, సర్వాత్మల్లో తన తేజస్సును ప్రకాశింపజేయడం ద్వారా వాటి ప్రకాశానికి కారణమైన తత్త్వమే జ్వలంత శబ్దానికి అర్థం. సర్వతోముఖం అంటే... ఇంద్రియ సహాయం లేకుండా సకల విశ్వాన్ని చూడగల పరమాత్మ తత్త్వమే సర్వతోముఖత్వం. నృసింహం అంటే.. సకల జీవుల్లో సింహం చాలా శ్రేష్ఠమైనది. అందుకనే పరమాత్మ లోకాలను ఉద్ధరించ డానికి శ్రేష్టమైన సింహాకృతి ప్రధానంగా నరసింహుడుగా ఆవిర్భవించాడు. భీషణం అంటే... నరసింహుని శాసనశక్తి ప్రతీక భీషణత్వం.

అత్యంత భయంకరమైన రూపం ఇది. భద్రం అంటే.. భయాన్ని కలిగించే భీషణుడైన పరమాత్మే ఆ భయాన్ని పోగొట్టి అభయాన్ని కూడా ఇస్తాడు. ఇదే భద్రత్వం. మృత్యుమృత్యుం అంటే.. స్మరణ మాత్రం చేత అప మృత్యువును దూరం చేసేవాడు. మృత్యువుకే మృత్యువైన వాడు నరసింహుడు మాత్రమే. మృత్యువును కలిగించేదీ, మృత్యువును తొలగించేది కూడా ఆ స్వామి అనుగ్రహమే.

ఓం నమో నృసింహాయ నమః అని 108 సార్లు స్వామి వారిని ధ్యానిం చినా విశేష ఫలితం లభిస్తుంది. అలాగే ఈ రోజున నరసింహ – స్వామి వారి దేవాలయాలను దర్శిస్తే వారి కృపకు పాత్రుల వుతారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# మహిళలకు బంపర్ ఆఫర్
### పది పాసైతే చాలు.. నెలకు రూ.7 వేల ఆదాయం.. ఇలా అప్లై చేసుకోండి..

భారతీయ జీవిత బీమా సంస్థ మహిళల ఆర్థిక సాధికారతను లక్ష్యంగా చేసుకుని సరికొత్త పథకాన్ని తీసుకువచ్చింది. బీమా సఖీ యోజన పేరుతో ప్రారంభించిన ఈ పథకం ద్వారా మహిళలు ఇంటి వద్దనే ఉంటూ స్థిరమైన నెలవారీ ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు.

డిసెంబర్ 2024లో నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు మారుమూల ప్రాంతాలకు కూడా బీమా సేవలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**ఏమిటీ బీమా సఖి పథకం?**
ఈ పథకంలో ఎంపికైన మహిళలకు ా×జ ప్రత్యేక శిక్షణ ఇస్తుంది. వారు బీమా ఏజెంట్లుగా వ్యవహరిస్తూ, ప్రజలకు పాలసీల గురించి అవగాహన కల్పిస్తారు. ఈ ప్రక్రియలో వారికి స్టైఫండ్‌తో పాటు కమీషన్ కూడా లభిస్తుంది.

**అర్హతలు:**
కేవలం మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. 18నుండి70 సంవత్సరాల మధ్య ఉండాలి. కనీసం 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.

**ఆర్థిక ప్రయోజనాలు:**
ఈ పథకం కింద ఎంపికైన మహిళలకు 3 సంవత్సరాల పాటు స్టైఫండ్ అందుతుంది.

**మొదటి సంవత్సరం:**
నెలకు రూ.7,000 స్టైఫండ్.
**రెండవ సంవత్సరం:**
నెలకు రూ.6,000 స్టైఫండ్. (మొదటి సంవత్సరంలో కనీసం 65 శాతం పాలసీలను పూర్తి చేస్తేనే ఇది వర్తిస్తుంది).
**మూడవ సంవత్సరం:**
నెలకు రూ.5,000 స్టైఫండ్.
**కమీషన్:**
స్టైఫండ్‌తో పాటు మొదటి సంవత్సరంలో రూ. 48,000 వరకు కమీషన్ (బోనస్ మినహా) పొందే అవకాశం ఉంది.

**దరఖాస్తు విధానం:**

LIC అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి. హోమ్ పేజీలో "క్లిక్ ఫర్ బీమా సఖి" ఎంపికపై క్లిక్ చేయండి.
దరఖాస్తు ఫామ్‌లో మీ వివరాలను సరిగ్గా నమోదు చేయండి.
అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేసి, ఫామ్‌ను సమర్పించండి.
సమీపంలోని LIC బ్రాంచ్ ఆఫీసులో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఎవరు దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులు?**
ప్రస్తుతం LIC ఏజెంట్లుగా లేదా ఉద్యోగులుగా పనిచేస్తున్నవారు, వారి బంధువులు
రిటైర్డ్ LIC ఉద్యోగులు,
మాజీ ఏజెంట్లు.










# ఈబే సంస్థలోనూ లేఆఫ్స్!

ప్రముఖ ఈ–కామర్స్ సంస్థ ఈబే మరోసారి లేఆఫ్స్‌ను ప్రకటించింది. ఈమారు 800 మందిని తొలగించబోతున్నట్టు పేర్కొంది. వ్యూహాత్మక ప్రాధాన్యాలకు అనుగుణంగా సంస్థలో మార్పులు చేస్తున్నట్టు తెలిపింది .భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సిబ్బందిలో మార్పులు చేసేందుకు ఇది అవసరమని ఈబే ఒక ప్రకటనలో తెలిపింది. ఈ తొలగింపులు అన్ని విభాగాల్లో ఉంటాయని, ఏ ఒక్క శాఖకు ప్రత్యేకంగా పరిమితం కాదని పేర్కొంది.
సెకండ్ హ్యాండ్ దుస్తుల మార్కెట్‌ప్లేస్ డీపాప్‌ను 1.2 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేస్తున్నట్టు ఈబే ఇటీవలే ప్రకటించింది. జెన్ జీ, మిలీనియల్ తరానికి చెందిన కస్టమర్లకు చేరువయ్యే వ్యూహంలో భాగంగా ఈ డీల్‌ను ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఉద్యోగుల తొలగింపులకు శ్రీకారం చుట్టడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఈబేలో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 12,300 మంది ఉద్యోగులు ఉన్నారు. 2024లో కూడా ఈబే లేఆఫ్స్‌కు పూనుకుంది. అప్పట్లో సుమారు వెయ్యి మందిని తొలగించింది.
ఇక ఉద్యోగుల తొలగింపులతో పాటు ఇటీవల కాలంలో ఈబే కృత్రిమ మేధపై దృష్టి సారించింది. ఓపెన్ ఏఐతో పాటు ఇతర ఏఐ సంస్థలతో జట్టు కట్టింది. ఇప్పటికే ఈబేకు వాల్‌మార్ట్, అమెజాన్ సంస్థల నుంచి గట్టిపోటీ ఎదురవుతోంది. ఎట్సీ, టిక్‌టాక్ షాప్ వంటి ఆన్‌లైన్ వేదికలు కూడా వేగంగా ఎదుగుతూ ఈబేకు గట్టి పోటీ ఇస్తున్నాయి.

ఇటీవల ముగిసిన త్రైమాసికంలో సంస్థ ఆదాయం అంచనాలకు అనుగుణంగా పెరిగింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే ఆదాయం 15 శాతం మేర పెరిగి 3 బిలియన్ డాలర్లకు చేరుకుంది.

## ఏఐ వల్లే 4 వేల మందిని
# తీసేస్తున్నాము: జాక్ డోర్సీ

**ట్విటర్ వ్యవస్థాపకుడు, ఫిన్‌టెక్ సంస్థ బ్లాక్ అధినేత జాక్ డోర్సీ తాజాగా కీలక ప్రకటన చేశారు. బ్లాక్ నుంచి 4 వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు తెలిపారు.**



'మా సంస్థ చరిత్రలోనే అత్యంత కఠిన నిర్ణయాన్ని తాజాగా తీసుకున్నాము. సంస్థలో ఉద్యోగుల సంఖ్యను సగానికి తగ్గించేందుకు నిర్ణయించాము. ఉద్యోగుల సంఖ్య 10 వేల నుంచి 6 వేల దిగువకు చేరుతుంది. ఇందుకు సంబంధించి నా ముందు రెండు ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. ఒకటి.. రాబోయే నెలల్లో క్రమక్రమంగా ఉద్యోగుల్ని తొలగించడం లేదా నిజాయితీగా వెంటనే చర్యలు తీసుకోవడం. నేను రెండో మార్గాన్నే ఎంచుకున్నాను. సంస్థ ఇబ్బందుల్లో ఉన్నందుకు మేము ఈ నిర్ణయం తీసుకోవడం లేదు. వాస్తవానికి మా కార్యకలాపాలు చక్కగా జరుగుతున్నాయి. లాభదాయకత పెరుగుతోంది. కానీ ప్రస్తుతం కంపెనీ నిర్వహణకు సంబంధించి మౌలికమైన మార్పు కనిపిస్తోంది. ఇంటెలిజెంట్ టూల్స్ సాయంతో తక్కువ మంది సిబ్బందితో కంపెనీని నిర్వహించే స్థాయిలో మార్పులు వస్తున్నాయి'

# అభివృద్ధి ప్రధాన ధ్యేయం



**మంచిర్యాల (సింగిడి):** డివిజన్ అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నామని 34వ డివిజన్ కార్పొరేటర్ అగ్గు సాగర్ పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశుధ్యం కి పెద్దపీట వేస్తున్నానని పేర్కొన్నారు. డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. విద్యుత్ తీగలకు అనుకొని ఉన్న చెట్ల కొమ్మలను సిబ్బందితో తొలగింప చేశారు.

# చిల్లంచర్ల వరలక్ష్మి మృతి బాధాకరం .

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్న చంద్రశేఖర్



**కోదాడ, (సింగిడి):** తెలంగాణ సాయుధ పోరాట యోధులు స్వతంత్ర సమరయోధులు దివంగతకామ్రేడ్ చిల్లంచర్ల రఘునాథం సతీమణి చిల్లంచర్లవరలక్ష్మి మృతి అత్యంత బాధాకరమని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు, శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన ఆమె పార్థివ దేహాన్ని ఆయన సందర్శించి ఆమె పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్న చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు వరలక్ష్మి పార్థివదేహాన్ని సందర్శించి ఆమె మృతదేహం పై పార్టీ జెండాను కప్పి జోహార్లు అర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ మునగాల పరగాన ప్రజా పోరాటాల నిర్వహణలో రఘునాథం నిర్వహించిన ఉద్యమాలలో వరలక్ష్మి సహకారం మరువలేనిది అని, రఘునాథం అజ్ఞాతంలో ఉన్నప్పుడు 9 మంది సంతానంతో తన కుటుంబాన్ని అటు ఉద్యమానికి ఇటు కుటుంబానికి వారధిగా నిలిచిన ఉద్యమ శ్రేయోభిలాషివరలక్ష్మి అని వారన్నారు. ఆమె మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని, అయిన వారి జ్ఞాపకాలు చిరస్థాయిగా ఉంటాయి అన్నారు. సాయుధ పోరాట కాలంలో గానీ ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో గాని నిరంతరం రఘునాథం పోరాటంలో నిమగ్నమై ఉన్న సందర్భాలలో అనేకమంది నాయకులు కార్యకర్తలు, కుటుంబ శ్రేయోభిలాషులు కమ్యూనిస్టు ఉద్యమానికి కన్నతల్లిలా ఆదరించిందని ఆమె సేవలను ఈ సందర్భంగా కొనియాడారు, మునగాల పరగాన ప్రాంతంలో సిపిఐ పార్టీ విస్తరణ కోసం ఆమె నిర్వహించిన పాత్ర మరువలేనటువంటిది అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, సిపిఐ సీనియర్ నాయకులు మామిడి చిన్న రాములు, సిహెచ్ సీతారాం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు మరియు విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు అరవపల్లి శంకర్, ఓరుగంటి రవి, ఆమె కుటుంబ సభ్యులు ఠాగూర్ బాబు, కందిబండ సత్యనారాయణ, గిరి, అనసూయ, శ్రీదేవి, విజయలక్ష్మి, శారద, పద్మ, మణి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఆస్పత్రి నిర్మాణంలో నిర్లక్ష్యం

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్

**హైదరాబాద్,(సింగిడి):** వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనుల్లో జాప్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ప్రజారోగ్యంపై ఎందుకంత నిర్లక్ష్య ధోరణి అని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. 2021 జూన్ 21వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్‌లో దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. 24 అంతస్తులతో రెండు వేలకు పైగా పడకల సామర్థ్యంతో పలు జిల్లాల ప్రజలకు సేవలు అందించేలా ఈ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి రూపకల్పన చేశామని తెలిపారు. రెండేళ్లలో 75 శాతం నిర్మాణ పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. 2023 వరకు కూడా ఈ ప్రాజెక్టు వేగంగా సాగిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పనులు నెమ్మదించాయని చెప్పారు. కావాలనే ఈ ఆస్పత్రి నిర్మాణ పనులను ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు.

# చెన్నూర్ మున్సిపల్ చైర్మన్‌గా పెద్దింటి పద్మ బాధ్యతలు స్వీకరణ

## చెన్నూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం: మంత్రి వివేక్ వెంకటస్వామి







**చెన్నూర్ (సింగిడి):** రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా చెన్నూరు మున్సిపాలిటీనీ ముందుకు తీసుకెళ్తా మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు స్థానిక మున్సిపల్ పాలకవర్గశీ బాధ్యతలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి వివేక్ మంచిర్యాల జిల్లా చెన్నూరు మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ వైస్ చైర్మన్ నాయకపు వినయ్ కుమార్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం సందర్భంగా మంత్రి చైర్‌పర్సన్‌తో పాటు పాలకవర్గశీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.....మంత్రి మాట్లాడుతూ చెన్నూరు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను గెలిపించి మున్సిపాలిటీలో బాధ్యతలు అప్పగించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కౌన్సిలర్లు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించే దిశగా పని చేయాలని సూచించారు. చెన్నూరు మున్సిపాలిటీలో సుమారు రూ. 50 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అనేక వార్డుల్లో బోర్‌వెల్స్, సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమృత్ 2.0 పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందజేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరిట నిధులను దుర్వినియోగం చేసిందని విమర్శించిన మంత్రి, చెన్నూరు పట్టణ ప్రజలకు గోదావరి నుంచి శుద్ధజలాల పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. త్వరలో పట్టణంలో రోడ్ల విస్తరణ పనులు కూడా చేపడతామని వెల్లడించారు. పట్టణంలోని కుల సంఘాల భవనాల నిర్మాణానికి ఇప్పటికే నిధులు కేటాయించినట్లు తెలిపారు. మరో ఆరు నెలల్లో గోదావరి ఇసుకను అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. మారెమ్మవాడలో రహదారి సమస్యను పరిష్కరించామని గుర్తుచేశారు. మున్సిపాలిటీలో 100 కొత్త ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై కేబినెట్‌లో చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. దేవులవాడ, బబ్బేరు, చెలుక గ్రామాల రైతులకు సుమారు రూ. 18 కోట్ల పరిహారం మంజూరు చేసి పంపిణీ చేసినట్లు వివరించారు. మే నెలలో 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. కోటి ఇరవై లక్షల రూపాయలతో శ్మశానవాటిక అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. చెన్నూరులోని ప్రతి వార్డులో సమన్వయంతో పని చేసి మున్సిపాలిటీనీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదామని మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ తోపాటు మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ పాల్గొన్నారు....

# రహదారి భద్రత అందరి బాధ్యత: శ్రీరాంపూర్ సీఐ శ్రీలత



**మంచిర్యాల,(సింగిడి):** ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యాన్ని చేరాలని శ్రీరాంపూర్ సీఐ శ్రీలత పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల డ్రైవర్లకు అరైవ్– అలైవ్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు ఏర్పా టు చేయడంతో పాటు కంటి పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు అతివేగం, అజాగ్రత్త, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయరాదన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడపరా దన్నారు ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ ధరించి ప్రాణాలను కాపా డుకోవాలని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవడమే మనందరి లక్ష్యంగా మార్చుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం లో ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలతో పాటు ప్రతి వాహదరుడు తమ నేత్ర పరీక్షలు,కంటి చూపు విసి బిలిటీ వయసు పెగడంతోపాటు దగ్గరి, దూరం చూ పు మీద ప్రభావం ఉంటుందని ప్రతి డ్రైవర్ తప్పని సరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలి అని తెలి పారు. కొన్ని ప్రమాదలు మన కంటి చూపు సరిగా లేక కూడా జరిగిన సంఘటనలు ఉన్నాయని తెలిపి పోలీస్ స్టేషన్ కి వచ్చిన కొంత మంది డ్రైవర్లకు కంటి పరీక్షలు చేయించారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకో వాలని తెలిపి నారు. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం జరుగు తున్న రోడ్డు ప్రమాదాలు పెద్ద సమస్య మారిందని, ముఖ్యంగా ప్రమాదాలు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడమే కారణరమవుతోం దని ప్రధా నం హత్యలు కన్నా రోడ్డు ప్రమాదాల కారణంగా మరణించిన వారి సంఖ్య అధికమని. పోలీసులు, ప్రభుత్వాలు ఎన్ని చర్యలు చేపడితే కొద్ది వరకు రోడ్డు ప్రమాదాలను నివారించగలం కాని వాహనదారులు తమ వ్యక్తిగత బాధ్యతగా భావించి ట్రాఫిక్ నిబంధనలను పాటించడం అవలంబిస్తే ప్రస్తుతం జరిగే రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టగల మని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడవ టం కారణంగా వాహదారునితో పాటు ఇతరులు సైతం రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని. మైనర్లను వాహనాలను అందజేయవద్దని, కారు నడిపే సమయంలో తప్పని సరిగా సీట్ బెల్ట్ ధరించడంతో ఇతర ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా మీ ఇండ్లకు చేరుకోవాలని తెలియచేశారు. కార్యక్ర మంలో శ్రీరాంపూర్ ఎస్సైలు సంతోష్,లక్ష్మీ ప్రసన్న, పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

# మున్సిపల్ పట్టణ అభివృద్ధి కృషి

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన, చైర్ పర్సన్, సమత వెంకట్ రెడ్డి







**చేవెళ్ల (సింగిడి):** మున్సిపల్ పట్టణ అభివృద్దే లక్ష్యం మని చైర్ పర్సన్ సమతా వెంకట్ రెడ్డి పేకొన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కౌన్సిలర్ తో కలిసి సందర్శించారు.. ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ సాదరంగా ఆహ్వానించారు. మున్సిపల్ నూతన పాలకవర్గం, చైర్ పర్సన్ సమతా వెంకటరెడ్డి లకు పూల బొకే అందజేసి, శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెపద్యంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వంద పడకల నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు ఆసుపత్రి భవనాల మరమ్మతులు, కొత్త గదుల నిర్మాణం, ఆధునిక వైద్య పరికరాల ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్లు, బెడ్లు మాతా శిశు సంరక్షణ, రోగుల భద్రత కోసం పటిష్టమైన భద్రతా నాణ్యమైన వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు.. లిసూపర్డెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ఆస్పత్రిలో ఉన్న విద్యుత్, సరిపోవడంలేదని ఆసుపత్రులలో రోగుల ప్రాణాలను రక్షించడానికి వెంటిలేటర్లు, ఆక్సిజన్ ఈసీజీ యంత్రా లు, డయాలసిస్ మిషన్లు, శస్త్రచికిత్స పరికరాలు వంటి అనేక విద్యుత్ ఉపకరణాలను, విద్యుత్ సరిపోక జనరేటర్ల సహాయంతో) ఉపయోగిస్తారు.. ఆస్పత్రిలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులకు విద్యుత్ అందక, అంతరాయం కలుగుతుందని, నిర్మాణ పనులు సజావుగా జరగాలంటే, ఆస్పత్రికి సపరేటు ట్రాన్స్ఫార్మర్ అవసరమని,అన్నారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు అధికంగా నీళ్లు అవసరమని నీటి సౌకర్యం కల్పించాలని సూచించారు...

చైర్మన్ సమతా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ....

పట్టణ అభివృద్ధిలో భాగంగా నిర్మించబోయే వంద పడకల ఆసుపత్రి పనులకు ఆటంకం కలవకుండా, విద్యుత్ ట్రాన్స్ఫారం, (నూతన ట్రాన్స్ఫార్మర్) ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని, అలాగే నీటి సమస్యలు తలెత్తకుండా, సపరేట్ పైపులైన్ ద్వారా నీటిని అందిస్తామని అన్నారు.. పనులకు అసౌకర్యం కలవకుండా ఏలాంటి సమస్యలున్న మాకు తెలపాలని,ఎలాంటి సమస్యనైనా పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ రెడ్డి, ఫిజియోథెరపీ సుధీర్, వెంకటలక్ష్మి డాక్టర్ అరుణా,స్వర్ణలత ప్రశాంత్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ప్రాధాన్యతక్రమంలో నిర్మల్ పట్టణ అభివృద్ధికి శ్రీకారం

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

కోతుల సమస్య పరిష్కారానికి వారంలో చర్యలు

ప్రత్యేక పాలనలో చేసిన టెండర్లు... పట్టణంలో తైబజార్ వసూలు రద్దు

శివారు కాలనీలపై ప్రత్యేక దృష్టి

పార్కుల ఏర్పాటు, ప్రదేశాల అభివృద్ధి

“మీట్ ది ప్రెస్”లో నిర్మల్ మున్సిపల్ చైర్ పర్సన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి



**నిర్మల్ ప్రతినిధి, (సింగిడి):** చారిత్రక నేపథ్యం కలిగిన నిర్మల్ పట్టణాన్ని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తామని, ఇందుకు పట్టణవాసుల సహకారం ఉండాలని నూతన మున్సిపల్ చైర్ పర్సన్ అప్పాల కావ్య, వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం “మీట్ ది ప్రెస్” నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని సమస్యలపై తీసుకునే చర్యలు, అభివృద్ధి, ఆదాయ మార్గాలు తదితర అంశాలపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు వారు సమాధానమిచ్చారు.

**“ప్రత్యేక”టెండర్లు, తైబజార్ రద్దు......**

ప్రత్యేక అధికారుల పాలనలో చేసిన టెండర్లు, ప్రతిపాదనలతో పాటు పట్టణంలో వీధి వ్యాపారుల వద్ద నుంచి చేపట్టిన తైబజార్ వసూళ్లను కూడా పాలకవర్గం రద్దు చేసినట్లు ప్రకటించారు. ప్రజలు, చిరు వ్యాపారులకు ఇబ్బందులు కలిగించేలా చేపట్టిన వసూళ్లను తమ పాలకవర్గం రద్దు చేసినట్లు వివరించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో రోడ్లు, ఫుట్ పాత్, చౌరస్తాలలో ఇష్టారీతిన ఏర్పాటుచేసిన వీధి వ్యాపారాలు, తోపుడుబండ్ల పైన సరైన పరిష్కార చర్యలు తీసుకుంటామని చెప్పారు. వారికోసం ప్రత్యేకంగా “వెండింగ్ జోన్ల”ను ఏర్పాటు చేస్తామని వారు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించిన రూ 15 కోట్లకు సంబంధించి ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా ప్రతినిధుల ప్రమేయం లేకుండా స్థానిక సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన లేకుండా టెండర్లను, ప్రతిపాదనలను చేశారని, వాటన్నిటిని రద్దు చేస్తున్నామని వివరించారు. త్వరలోనే క్షేత్రస్థాయిలో పరిశీలించి, తగు ప్రతిపాదనలతో నూతన టెండర్లను వేస్తామని పేర్కొన్నారు.

**వారంలో కోతుల సమస్యపై చర్యలు.....**

నిర్మల్ పట్టణవాసులను ఇబ్బంది పెడుతున్న కోతుల సమస్యపై వారం రోజుల్లో పరిష్కార చర్యలను ప్రారంభించనున్నట్లు చైర్ పర్సన్ పేర్కొన్నారు. 2014 నుంచి 2019 వరకు తమ పాలనా కాలంలో చేపట్టినటువంటి కోతుల సమస్యల కట్టడి, తరలింపు వంటి కార్యక్రమాలను తిరిగి చేపడతామని వివరించారు. పట్టణంలో చాలా వీధులలో కోతులు కుక్కలు, పందులు ప్రధాన సమస్యగా మారాయని వీటిపై తమకు ఎన్నికల ప్రచారంలోనూ ఫిర్యాదులు వచ్చాయని వారు పేర్కొ న్నారు. మున్సిపల్ నూతన పాలకవర్గ తొలి సమావేశంలోనూ కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తీర్మానించామని తెలిపారు. ఈ మేరకు వారం రోజుల్లోనే సంబంధిత చర్యలను చేపడతామన్నారు.

**ప్రజాసమస్యలు పరిష్కారానికి మార్నింగ్ వాక్....**

గతంలో 2014-19 పాలనకాలంలో నిర్మల్ మున్సిపాలిటీలో తాము వార్డులవారీగా మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించామని, వీటి ద్వారా నేరుగా ప్రజా సమస్యలు తెలుసుకోవడంతో పాటు అదే రోజు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి పేర్కొన్నారు. ఇప్పుడు కూడా వార్డులలో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. నామమాత్రంగా కాకుండా మునిసిపల్ అధికారులు స్థానిక కౌన్సిలర్లతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. దాదాపుగా అదే రోజు సదరు సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపడుతామని చైర్ పర్సన్ తెలిపారు.

**శివారు కాలనీలపై ప్రత్యేక దృష్టి......**

నిర్మల్ జిల్లాకేంద్రంలో మొత్తం 42వార్డులు ఉండగా, ఇందులో 16 శివారు కాలనీలు ఉన్నట్లు తాము గుర్తించామని వారు పేర్కొన్నారు. ఇవన్నీ కూడా కొత్తగా ఏర్పడినవి కావడంతో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులు చాలావరకు లేవని, వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి సదరు సదుపాయాలను కల్పిస్తామని తెలిపారు. ఆయా కాలనీలలో స్థానికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి, ముందుగా వాటిపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. అలాగే మిగతా కాలనీలలో మౌలిక సదుపాయాలతో పాటు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

**త్వరలోనే ముఖ్యమంత్రి వద్దకు.....**

మున్సిపల్ కి సంబంధించి నిధుల కొరత వేధిస్తోందని, ఆదాయం సమకూర్చుకునేలా పన్నుల వసూళ్లను పకడ్బందీగా చేపడతామని చైర్ పర్సన్ తెలిపారు. నిర్మల్ పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయించాలని త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విన్నవిస్తామని వెల్లడించారు. అలాగే జిల్లా కేంద్రంలో ప్రజలకు ఆహ్లాదం కోసం ప్రత్యేకంగా పార్కులు, చారిత్రక ప్రదేశాల అభివృద్ధి, ఒక మ్యూజియం ఏర్పాటు కోసం ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. జిల్లా కేంద్రమైన నిర్మల్లో పెద్ద కార్యక్రమం నిర్వహించడానికి ఒక్క స్టేడియం కూడా లేదని, శివారు ప్రాంతాల్లో ఉన్నటువంటి అసైన్డ్ భూముల్లో అసైనీలతో మాట్లాడి, ఏర్పాటు చేసేలా ప్రత్యేక దృష్టి పెడతామని వెల్లడించారు.

**అవినీతి రహితంగా ఉండేలా......**

గత పాలకవర్గం హయాంలో మునిసిపల్ పైన అవినీతి ముద్రపడిందని, పలువురు అధికారులు సిబ్బంది ఏసీబీకి పట్టుపడటంపై ఫిర్యాదులు వచ్చాయని వారు తెలిపారు. ఇకనుంచి పురపాలక సంఘం ద్వారా పారదర్శకమైన పాలనతో పాటు, అవినీతి రహితంగా సేవలు అందించేలా చర్యలు చేపడుతున్నామని వారు వెల్లడించారు. ఎక్కడైనా మున్సిపల్ సిబ్బంది, అధికారులు లంచం అడిగినట్లు తెలిస్తే తమకు నేరుగా ఫిర్యాదు చేయాలని సూచించారు. రిసోర్స్ పర్సన్ ల పైన వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరుగుతోందని చెప్పారు. జిల్లా కేంద్రంలోని పాత బస్తీలో గల జౌళినాళా సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకునే దిశగా ప్రయత్నిస్తామన్నారు.

**ముంపు నివారణ చర్యలు చేపడతాం......**

నిర్మల్ జిల్లాకేంద్రంలో ప్రతి వర్షాకాలం పలు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నట్లు గుర్తించామన్నారు. ఇలాంటి ప్రాంతాలలో వరద నివారణ చర్యలను ప్రారంభిస్తామని, ముంపునకు గురికాకుండా శాశ్వత పనులు చేపడతామని చైర్ పర్సన్ పేర్కొన్నారు.

**ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి........**

నిర్మల్ జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగిందని ఈ సమస్యలను పరిష్కరించేందుకు పక్కాగా చర్యలు చేపడతామని మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు పేర్కొన్నారు. ప్రధాన రహదారి పైన ఆక్రమణల తొలగింపుతో పాటు, వీధి వ్యాపారులకు, తోపుడుబండ్లకు ప్రత్యేకంగా వెండింగ్ జోన్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. పాత బస్టాండ్ ఏరియాలో వన్ వే ఏర్పాటు చేయాలన్న సూచనలు వస్తున్నాయని వీటి పైన పరిశీలిస్తామని చెప్పారు. పోలీసుల సహకారంతో జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్వహణ అలాగే ట్రాఫిక్ సమస్యలు లేకుండా తగు చర్యలు చేపడుతామన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల మేరకు జిల్లాకేంద్రంలోని ప్రధాన రహదారిలో గల డివైడర్లపై ఉన్న కోనోకార్పస్ మొక్కలను తొలగించి, సైకస్ జాతికి చెందిన మొక్కలను నాటుతామని తెలిపారు. ప్రజారోగ్యం పైన ప్రత్యేక దృష్టి పెడతామని, ఫుడ్ ఇన్ స్పెక్టర్ అందుబాటులో ఉండేలా చూస్తామని చెప్పారు. అలాగే జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం, డిగ్రీ కళాశాల, ధర్మసాగర్ మినీ ట్యాంక్ బండ్ లపై వాకింగ్ ట్రాక్ లు, ఓపెన్ జిమ్ ల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు చేస్తున్నామన్నారు. నిర్మల్ ప్రజలందరి సహకారంతో రాష్ట్రంలోనే పట్టణాన్ని ప్రథమ స్థానంలో ఉంచేందుకు ప్రయత్నిస్తామని వారు పేర్కొన్నారు.

# మహిళ దినోత్సవం .. వ్యాసరచన పోటీలు



**భీమదేవరపల్లి,(సింగిడి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మహిళ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని మండలవ్యాప్తంగా మహిళలకు మహనీయుల చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో ఈ కార్యక్రమాన్ని చేప ట్టారు. ఈ సందర్భంగా పూర్వకాలంలో సమాజంలో పేరుకుపో యిన బాల్యవివాహాలు, సతీసహగమనం, జోగిని వ్యవస్థ వంటి దురాచారాలకు వ్యతిరేకంగా మహిళలు సాగించిన పోరాటాన్ని నిర్వాహకులు వివరించారు. అలాగే మహిళలకు చదువు, ఉద్యో గం, రాజకీయాల్లో పాల్గొనాల్సిన అవసరం లేదని వంటగదికే పరిమితం చేయాలనే మనువాద దృక్పథానికి ఎదురొడ్డి ఆనాటి మహిళా త్యాగమూర్తులు అలుపెరగని పోరాటం చేశారని పేర్కొన్నారు. ఆ మహనీయుల కృషి ఫలితంగానే నేడు మహిళలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలతో పాటు అంతరిక్ష గమనం చేస్తూ సమాజంలో శక్తివంతులుగా ఎదుగుతున్నారని తెలిపారు. కుటుంబానికి, దేశానికి అనేక విధాలుగా సేవలందిస్తున్న మహి ళల అభ్యుదయంలో ఆనాటి త్యాగమూర్తుల పాత్ర మరువలే నిదని పేర్కొన్నారు. మహిళా అభ్యుదయానికి మార్గం చూపిన ఆ మహనీయుల చరిత్రను నేటి తరం అధ్యయనం చేయాలని, తద్వారా నేటి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడే చైతన్యం కలగాలని లక్ష్యంగా ఈ వ్యాసరచన పోటీలు నిర్వహిం చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవ్వ లక్ష్మారెడ్డి, చెప్యాల ప్రకాష్, గాండ్ల పద్మ, ఏదులపురం తిరుపతి, కుమారస్వామి, పెట్టెం కుమారస్వామి, వేముల జగదీష్, బిల్ల శేఖర్, సర్పంచ్‌లు జాలి ప్రమోద్ రెడ్డి, గూడెల్లి కల్పన తిరుపతి రెడ్డి, సిద్ధమల్ల రమా రమేష్, ఉసిరెక్ల భారతి జయపాల్ రెడ్డి, మమత, ఏపీఎం వేణు, సీసీలు సదానందం, అశోక్, కమలాకర్, వి.సదానందం, వంగర గ్రామ సీఏలు చెప్యాల కమల, ఏనుక కవిత, మంచాల రజిత తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం
6-7-2026

## దస్తగిరిపల్లిలో పౌరహక్కుల దినోత్సవం, ఎస్సీ/ఎస్టీ చట్టంపై విస్తృత అవగాహన గ్రామ సమస్యల పరిష్కారానికి హామీ




**నల్లబెల్లి, (సింగిడి):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని దస్తగిరిపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ అధ్యక్షత వహించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పౌరహక్కులు ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని అన్నారు. ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం గురించి వివరంగా చర్చిస్తూ, సామాజిక వివక్ష, అన్యాయాలకు గురైన వారికి ప్రభుత్వం అందిస్తున్న చట్టపరమైన రక్షణలు, సహాయ చర్యలు ఏమిటో వివరించారు. ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, పింఛన్లు, భూ సమస్యలు, విద్యుత్ సరఫరా, సాగునీటి ఇబ్బందులు వంటి అంశాలపై ప్రజలు తమ వినతులను సమర్పించారు. సంబంధిత శాఖల అధికారులు ఒక్కొక్క సమస్యపై స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. శాఖల మధ్య సమన్వయంతో గ్రామాభివృద్ధి కార్యక్రమా లను వేగవంతం చేయాలని తహసీల్దార్ సూచించారు. గ్రామ సర్పంచ్ పులి రమేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సక్రమంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు చట్టాలపై అవగాహనతో ఉండి తమ హక్కులనువినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రావు, ఎస్ఐ లక్ష్మా రెడ్డి, ఎంపీవో రవి, ఎంఈఓ అనురాధ, ఎంఏఓ రజిత, ఏఈ (ఎలక్ట్రిసిటీ) మధుకర్, డాక్టర్ ఆచార్య, ఏపీఎం సుధాకర్, వీఏఎస్ డాక్టర్ వేణు, ఏపీఓ, ఏఈ (ఇరిగేషన్) భవాని, రెవెన్యూ, పోలీసు సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామస్తుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. పౌరహక్కుల దినోత్సవం ద్వారా గ్రామంలో చట్టపరమైన అవగాహన పెరిగిందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

### రైతు భరోసా జాప్యంపై

## బీఆర్ఎస్ ఆగ్రహం

### నిధులు వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు డిమాండ్




**అశ్వాపురం, (సింగిడి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. యాసంగి వరి నాట్లు పూర్తై రోజులు గడుస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా విడుదలలో జాప్యం చేయడం తగదని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం రైతుబంధు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. మొదట డిసెంబర్, తరువాత సంక్రాంతి, ఇప్పుడు మార్చి అంటూ రైతుబంధు చెల్లింపులను వాయిదా వేస్తూ ప్రభుత్వం మాట తప్పుతోందని ఆరోపించారు. రైతుబంధు చెల్లింపులు నిలిచిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పంచాయతీ ఎన్నికల సమయంలో రైతుల ఓట్ల కోసం ఒక్కసారి మాత్రమే రైతుబంధు ఇచ్చి, అనంతరం సహకార ఎన్నికలను కూడా రద్దు చేయడం వెనుక రైతుబంధు చెల్లించాలనే ఉద్దేశం లేదని ఆరోపించారు. రైతుబంధును కేవలం ఎన్నికల ఎరగా ఉపయోగిస్తున్నారని రైతులు, తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని, అలాగే రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేసి రైతులకు ఉపశమనం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

### అమెర్ధ గ్రామసభలో ప్రజా సమస్యలపై


## సుదీర్ఘ చర్చ మంచినీరు

### పారిశుద్ధ్యం, బెల్ట్ షాపులపై చర్యల డిమాండ్




**అశ్వాపురం, (సింగిడి):** అశ్వాపురం మండలం పరిధిలోని అమెర్ధ గ్రామపంచాయతీలో శుక్రవారం నాడు సర్పంచ్ కోర్స కృష్ణ అధ్యక్షతన సాధారణ గ్రామసభ నిర్వహించబడింది. ఈ గ్రామసభలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ముందుగా గ్రామపంచాయతీ నివేదికను పంచాయతీ కార్యదర్శి సైదులు చదివి వినిపించారు. అనంతరం శాఖల వారీగా అధికారులు తమ తమ విభాగాలకు సంబంధించిన వివరాలను గ్రామస్తులకు తెలియజేశారు. ముఖ్యంగా గ్రామంలో ఉన్న మంచినీటి సమస్య, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల సమస్యలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. గ్రామస్తులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ఆసరా పెన్షన్లు, కొత్తగా నిర్మించుకున్న ఇళ్లకు ఇంటి పన్నుల విధింపు వంటి అంశాలపై తమ సమస్యలను గ్రామపంచాయతీ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే కొరసావారిగూడెం యువకులు గ్రామంలో బెల్ట్ షాపులు ఇష్టానుసార ధరలకు మద్యం విక్రయిస్తున్నారని, వాటిని తక్షణమే నివారించి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. గ్రామ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించిన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వాటిపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజల సహకారం అవసరమని వారు పేర్కొన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం కోసం స్థల పరిశీలన



**కోదాడ, (సింగిడి):** అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో ప్రజల సౌకర్యార్థం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటు చేయటానికి శుక్రవారం స్థల పరిశీలన చేశారు. గ్రామ సర్పంచ్ లాజర్ ఉపసర్పంచ్ జగన్ రహదారి వెంట ఉన్న 300 గజాల స్థలాన్ని గ్రామపంచాయతీలో పాలకవర్గంతో సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేసి ఇవ్వ నుట్లు తెలిపారు. త్వరగా తీర్మానం అందజేస్తే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పనులు ప్రారంభమయ్యేలా చూస్తామనిమండల వైద్యాధికారి ఫిరోజ్ స్పష్టం చేశారు. సంబంధిత అధికారి ఉపేందర్, ఏఎన్ఎం పద్మావతి, మాజీ సర్పంచ్ రఘు ,వీరయ్య గౌడ్ ,మురళి, ఆరోగ్య సిబ్బంది స్వాతీ ,ముత్యాల రాణి ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

-ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి.
-మొయినాబాద్ మున్సిపల్ పాలకవర్గానికి ఘనంగా సన్మానం.







**చేవెళ్ల (సింగిడి):** పట్టణ గ్రామీణ ప్రాంతాలు కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంజనాదేవి గార్డెన్, మున్సిపల్ చైర్ పర్సన్ సోనియా, వైస్ చైర్మన్ రాజు, అన్ని పార్టీల కౌన్సిలర్స్ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీం భరత్ మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ తీగల అనితా రెడ్డి, మాజీ జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ లు పాల్గొని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాలు అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యమవుతుందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయని, గత పదేళ్ల టీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి కొంటూ పడిందని, అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కూర్చున్న రెండు సంవత్సరాల, ఇల్లు లేని నిరుపేదలకు, ఇందిరమ్మ 500 వంట గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం రేషన్ కార్డు, సన్నం బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. నాటికి నేటికి పేదలకు అండ దండ కాంగ్రెస్ ప్రభుత్వమేనని సూచించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్ కుమార్ యాదవ్ , మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య , షాబాద్ దర్శన్ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి సత్య నారాయణ , చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, మొయినాబాద్ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రాంపల్లి చౌరస్తా వద్ద చిన్నారి న్యాయం కోసం నిరశన

#### నేరస్తులకు కఠిన శిక్షపడే వరకు మా పోరాటం ఆగదు




**కీసర, (సింగిడి):** కీసర, నాగారం డివిజన్, రాంపల్లి చౌరస్తా వద్ద అన్నం రాజు రజక సేవా సంఘం నాగారం డివిజన్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లాలో రజక సంఘం కుటుంబం పై జరిగిన దాడిలో రెండు నెలల చిన్నారి ప్రాణాలు కోల్పోవడంతో వారి కుటుంబానికి న్యాయం జరిగే వరకు, నేరస్తులకు కఠిన శిక్ష పడే వరకు ఈ నిరసన పోరాటం కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నం రాజు రజక సేవా సంఘం కార్యకర్తలు, నాగారం మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### డ్రైవర్లకు కంటి పరీక్షలు

## చేయించిన ఎస్సై దివ్య



**భీమదేవరపల్లి (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి సూచనల మేరకు, వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల ప్రకారం, హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ దివ్య గొల్లిపెల్లి రహదారి భద్రతపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రహదారి భద్రత కోసం ప్రవేశపెట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమం రెండో విడతలో ఐదవ రోజు కార్యక్రమంగా, వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతకు సంబంధించిన సూచనలు తెలియజేశారు. అనంతరం వారిని ముల్కనూర్లోని శరత్ మ్యాక్సీ విజన్ కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచితంగా కంటి పరీక్షలు చేయించారు. డ్రైవర్లకు కంటి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, స్పష్టమైన చూపుతో వాహనం నడిపితే ప్రమాదాలను తగ్గించవచ్చని పోలీసులు వివరించారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొని పోలీసుల చర్యను అభినందించారు.

# సిల్వర్ జూబ్లీ వేడుకల్లో విద్యార్థులకు భరోసా

### నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి






**నల్లబెల్లి,(సింగిడి):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి హై స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య జీవితంలో మార్గదర్శక శక్తి అని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ఉన్నత విద్యలో వెనుకబడకూడదని, అవసరమైనప్పుడు ఆర్థికంగా తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.

విద్యతోనే సమాజంలో స్థిరమైన మార్పు సాధ్యమవుతుందని, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మలి దశ ఉద్యమం ప్రారంభమైన సంవత్సరం పాఠశాల స్థాపన సంవత్సరం ఒకటేనని పేర్కొంటూ, ఆ కాలంలో జరిగిన సంఘటనలను విద్యార్థులకు వివరించారు. తెలంగాణ సాధనలో ప్రజల పోరాటస్ఫూర్తి, యువ త పాత్ర గురించి చెప్పి, లక్ష్యసాధనకు అంకిత భావం ఎంత ముఖ్యమో తెలియజేశారు. తన విద్యాభ్యాసం, ప్రజా జీవన ప్రయాణాన్ని కూడా పంచుకుంటూ కష్టపడితే విజయమే ఫలితమని అన్నారు. పాఠశాల యాజమాన్యం గత 25 సంవత్సరాలుగా అందిస్తున్న విద్యా సేవలను అభినందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లోనాణ్యమైన విద్య అందించడం గొప్ప విషయమని కొనియాడారు. విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, భారత రాష్ట్ర సమితి గ్రామ పార్టీ అధ్యక్షులు క్యాతం శ్రీనివాస్, వార్డు సభ్యులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## పంచాయతీరాజ్ చట్టంపై వార్డు సభ్యులకు ద్విదశల శిక్షణ విజయవంతం

### సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న ఎంపీడీవో ముత్యాలరావు





**అశ్వాపురం, (సింగిడి):** : అశ్వాపురం మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల వార్డు సభ్యులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం విజయ వంతంగా ముగిసింది. తెలంగాణ పంచాయతీ రాజ్ యాక్ట్, 2018 పై వార్డు సభ్యులకు రెండు విడతల వారీగా ఎంపీడీవో సమగ్ర అవగాహన కల్పించారు. పంచాయతీరాజ్ చట్టంలోని అధికారాలు, బాధ్యతలు, గ్రామ సభల నిర్వహణ, నిధుల వినియోగం, పారదర్శకత వంటి ముఖ్య అంశాలపై వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా రెండవ బ్యాచ్కు చెందిన వార్డు సభ్యులకు ఎండీవో చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని అధికారులు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి, చట్టబద్ధంగా పరిష్కార మార్గాలు అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యు.డి.సి పద్మావతి, సంబంధిత శాఖల అధికారులు, మండల సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శిక్షణ ద్వారా తమ హక్కులు, బాధ్యతలపై స్పష్టత ఏర్పడిందని, గ్రామాభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని సభ్యులు హామీ ఇచ్చారు.

### ఎంపీడీవో సమక్షంలో బదిలీపై వెళ్తున్న

## పంచాయతీ కార్యదర్శులకు వీడ్కోలు సన్మానం



**అశ్వాపురం, (సింగిడి):** అశ్వాపురం మండలంలో నాలుగేళ్లుగా గ్రామపంచాయతీలకు సేవలు అందించిన అశ్వాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి డి. మల్లేశం, మొండికుంట గ్రామపంచాయతీ కార్యదర్శి ఏ. ప్రవీణ్ 317 జీఓ ప్రకారం బదిలీపై తమ స్వస్థల జిల్లాలకు వెళ్తున్నారు. ఈ సందర్భంగా మండల కార్యాలయంలో ఎంపీడీవో ముత్యాలరావు, యూడీసీ పద్మావతి, పంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బంది సమక్షంలో వారికి ఘన సన్మానం నిర్వహించారు. మండలంలోని గ్రామాల అభివృద్ధి, పరిపాలనలో వారు చూపిన కృషిని అధికారులు ప్రశంసించారు. సేవా కాలంలో ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేశారని, ప్రభుత్వ పథకాల అమలులో సమర్థంగా వ్యవహరించారని పేర్కొన్నారు. వారి భవిష్యత్ సేవలు మరింత సఫలీకృతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

### -దేవునిఎర్రవల్లి వార్డులో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్..

**చేవెళ్ళ (సింగిడి):** : చేవెళ్ల మున్సిపల్ పరిధి దేవునిఎర్రవల్లి 3వ వార్డులో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కౌన్సిలర్ కరికె మీనాక్షిసత్యనారాయణ సొంత నిధులతో శుక్రవారం పాత బోరుకు మరమ్మతులు చేయించి స్విచ్ ఆన్ చేసి నీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు కౌన్సిలర్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్ర మంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## కౌకూర్లో క్యాబ్ డ్రైవర్ అదృశ్యం

### పీఎస్ లో ఫిర్యాదు చేసిన తండ్రి.



**జవహర్నగర్, (సింగిడి):** క్యాబ్ డ్రైవర్ అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూర్లో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూర్లో తోట సాంబమూర్తి, కుమారుడు తోట హరీష్ కుటుంబం కౌకూరు పరిధిలోని భరత్ నగర్ లో నివాసం ఉంటున్నారు. హరీష్ కుమార్ (25) క్యాబ్ డ్రైవర్ గా జీవనోపాధి పొందుతున్నాడు. ఈనెల 26వ తేదీన హరీష్ కుమార్ ఉదయం 9 గంటలకు తన కారును తీసుకొని ఇంటి నుండి బయటకి బయలుదేరి వెళ్లి మధ్యాహ్నం 12:30 గంటలకు తన తండ్రి తో ఫోన్లో మాట్లాడిన తర్వాత సాయంత్రం తిరిగి ఇంటికి రాలేదు. ఈ మేరకు అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు తండ్రి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### బ్రహ్మ ముహూర్తాన

## నగర సంకీర్తన.

-సమాజంలో ఆధ్యాత్మిక పురోగతిని పెంపొందించుకోవడానికి సంకీర్తన ఊరేగింపు.



**చేవెళ్ల (సింగిడి):** ప్రజలకు ఆధ్యాత్మిక పురోగతి సమాజంలో భక్తిని పెంపొందించడానికి, బ్రహ్మ ముహూర్తాన భగవంతుని నామస్మరణలతో నగర సంకీర్తన (ఊరేగింపు) నిర్వహిస్తున్నామని భక్తులు అత్తెల్లి అనంతరెడ్డి, నరోత్తం రెడ్డి బోజిరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ, శుద్ధ ఏకాదశి నగర సంకీర్తన భాగంగా ప్రతినెల తెల్లవారుజా మున భక్తులు, గుంపులుగా ఉదయం 5:30 గంటలకు చేవెళ్ల పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయం నుండి పురవీ ధుల లో తిరుగుతూ వాయిద్యాలతో, నామస్మరణతో పవి త్రమైన కీర్తనలు పాడుతూ నగర వీధుల్లో ఊరేగింపుగా తిరుగుతూ, మళ్ళీ ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు చేరుకుంటామని అన్నారు. ఏకాదశి రోజున చేసే ఈ సంకీర్తన ఆధ్యాత్మిక పరివర్తనకు, మనశ్శాంతికి, పాప విముక్తికి దోహదప డుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో భక్తులు, గవ్వల మల్లేష్ రమణ రెడ్డి శేఖర్ రెడ్డి పాగా వెంకటేష్ మధుకర్ రెడ్డి పాలగుట్ట బాలయ్య చాకలి శ్రీనివాస్ అవుసుల దామోదర్ గ్రామస్తులు,పెద్దలు పాల్గొన్నారు.

### కాలనీవాసుల ఫిర్యాదుకు

## స్పందించిన చైర్పర్సన్..

### పాడైన రహదారికి మరమ్మతులు

**అమరచింత, (సింగిడి):** మున్సిపాలిటీ కేం ద్రంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో మిషన్ భగీరథ పైపుల వల్ల సిసి రహదారి గుంతల మయమైంది. కాలనీవాసులు ఫిర్యాదు మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణరవి యాదవ్ వైస్ చైర్మన్ రాధా అరుణ్ కుమార్ స్పందించారు. శుక్రవారం కాలనీలో సిమెంటు కంకరతో గుంతలను మూసి వేశారు. కొనసాగుతున్న పనినిపరిశీలించారు. సమస్యను వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టిన చైర్పర్సన్వైస్ చైర్మన్ లకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యను పరిష్కరించడంపట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జింకరవి, ఎస్ఎం అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## టిప్పర్ లారీ క్యాబిన్లో మంటలు తప్పిన ప్రమాదం.

**చేవెళ్ల (సింగిడి):** గ్రావెల్ లోడుతో వస్తున్న టిప్పర్ లారీలో అకస్మాత్తుగా మంటలు చెలరేగిన ఘటన షాబాద్ పరిధిలో చోటుచేసుకుంది. శుక్రవారం దాదాపు 11:50 సమయంలో షాద్ నగర్ నుండి షాబాద్ వైపు కు గ్రావెల్ లోడ్ తో ఒక లారీ వెళుతుండగా, లారీ అంతరం గేట్ దగ్గరకు చేరుకోగానే అకస్మాత్తుగా ఇంజిన్ లో మంటలు చెలరేగాయి, వెంటనే డ్రైవర్ లారీని రోడ్డు పక్కన ఆపి వాహనం నుండి దిగిపోయాడు. అగ్నిమాపక దళం వచ్చి మంటలను అదుపు చేసింది, ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.

# లక్కవరంలో ఏఎల్ఎంఎస్సీ నూతన కమిటీ ఎన్నిక



**కోదాడ, (సింగిడి):** అనంతగిరి మండలం లక్కవరం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం నూతన ఆరోగ్య లక్ష్మీ కమిటీ ఏర్పాటు చేశారు. సర్పంచ్ ఆళ్ల నవ్య సురేందర్ రెడ్డి చైర్మన్ గా, 11 మంది సభ్యులతో కలిసి కమిటీ ఏర్పాటు చేశారు. సర్పంచ్ ఆళ్ల నవ్య సురేందర్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో సరుకులు నాణ్యమైనవి అందజేయాలని, బాలింతలకు సరి అయిన భోజనాన్ని అందించాలని సూచించారు.

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం
6-7-2026

## శ్రీవాణి పాఠశాలలో ఆకట్టుకున్న విద్యావైజ్ఞానిక ప్రదర్శన




**యైటింక్లయిన్ కాలనీ, (సింగిడి):** స్థానిక శ్రీవాణి పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన విద్యా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం, ఆవిష్కరణ నైపుణ్యంతో ప్రదర్శించిన వివిధ ప్రాజెక్టులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలకు ముఖ్య అతిథిగా ప్రొపెల్ ట్రైనర్ దిలీప్ కుమార్ హాజరై పాల్గొన్నారు. ఆలోచనలు ఉన్నతంగా ఉంటే విద్యార్థులు నూతన ఆవిష్కరణలను కనుగొనవచ్చన్నారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సైతం విద్యార్థుల్లో దాగి ఉన్న టాలెంట్స్ ను గుర్తించి తగిన విధంగా ప్రోత్సహించాలని, తద్వారా అనేక అద్భుతలు సృష్టిస్తారని పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యా సంస్థలు విద్యార్థుల భవిష్యత్తుకై మేధస్సు పెంపు కొరకు కొత్త విధానాలను ప్రవేశపెడుతు న్నారని అన్నారు. చిన్నారులు ఆత్మస్థైర్యంతో ఇలాంటి ప్రదర్శనలు చేసే విధంగా కృషి చేసిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులను అయన ప్రత్యేకంగా అభినందించారు. సీడ్ జెర్మినేషన్, సోర్స్ ఆఫ్ వాటర్, సోలార్ సిస్టం, టైప్స్ ఆఫ్ ప్లాంట్స్, లేయర్స్ ఆఫ్ సాయిల్స్, లేయర్స్ ఆఫ్ అట్మాస్ఫియర్, అగ్రికల్చర్, కూలర్, ఏటీఎం, వాల్కనో ఎరప్షన్, సోలార్ ఎక్లిప్స్, పార్ట్స్ ఆఫ్ ప్లాంట్స్, కైండ్స్ ఆఫ్ అనిమల్స్ పై రూపొందించిన ప్రాజెక్టులను ప్రదర్శనలో వీక్షించి చిన్నారులను అభినందించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గూళ్ళ లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపాల్ మానస, ఇంచార్జ్ అశోక్ లతో పాటు విద్యార్థుల పోషకులు పాల్గొన్నారు.

## తాగునీటికి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలి

-సురక్షిత నీరు అందించాలి కార్మిక కుటుంబాలకు

-కార్పొరేటర్ మందల రమా కిషన్ రెడ్డి



**యైటింక్లయిన్ కాలనీ,(సింగిడి):** సింగరేణి యాజమాన్యం వేసవి కాలన్ని దృష్టిలో పెట్టు కొని కార్మిక కుటుంబాలకు తాగునిటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని రామగుండం కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్ మందల రమ కిషన్ రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం అర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్యకు వినతి పత్రం అందజే శారు. డివిజన్ పరిధిలోని యైటింక్లయిన్ కాలనీలోని కార్మిక కుటుంబా లకు సరఫరా చేసే తాగునీటిలో అంతరాయం ఏర్పడటమే కాకుండా దుర్గంధ పూరితమైన డ్రైనేజీ నీరు సరఫరా కావడం వల్ల కార్మిక కుటుంబాలకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాబోయే వేసవి తీవ్రత వలన నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్యామ ఏర్పాట్ల చేసి కార్మిక కుటుంబ సభ్యులకు సురక్షిత త్రాగునీరు ప్రతిరోజు సరఫరా చేయాలని, 16 డివిజన్లో ఉన్న బోర్ వెల్ అన్నింటిని వెంటనే రిపేర్ చేయించాలని జిఎంను కోరారు. అలాగే రాబోయే ఉగాది పండుగను పురస్కరించుకొని 8వ కాలనీ, పరిసర ప్రాంత ప్రజలందరూ ముందుగా పోచమ్మ తల్లి అమ్మవారికి బోనాలు సమర్పించుకుంటారని, సాధ్యమైనంత త్వరగా 16వ డివిజన్ పరిధిలో గల పోచమ్మ ఆలయ ప్రహరీ గోడ మరమ్మత్తులు చేయించి సున్నం వేయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జిఎం త్వరతిగతినా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ మందల రమ కిషన్ రెడ్డి తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో డివిజన్ నాయకులు కటకం సతీష్, ఆకుల నవీన్, అవనిగంటి శ్రావణ్, గుమ్మడి రామ్ చరణ్,సంజీవ్ తదితరులు ఉన్నారు.

## సిద్దూర్ గ్రామైక్య సంఘ భవనం భూమి పూజ చేసిన సర్పంచ్ దుర్పతి బాయి




**నిర్మల్ ప్రతినిధి(భైంసా)(సింగిడి):** భైంసా మండలంలోని సిద్దూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామైక్య సంఘ భవనం నిర్మాణం కోసం శుక్రవారం మొగ్గు వేయడం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ అభివృద్ధికి మరో ముందడుగుగా ఈ కార్యక్రమం జరగడం గ్రామ ప్రజలకు ఆనందకర విషయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్పతి బాయి, ఉప సర్పంచ్ అవినాష్, ఈ సీ రాజ్ కుమార్, ఏఈ శివ , వార్డు సభ్యులు లు ఆకాష్, భూష ణ్, మాజీ సర్పంచ్ మారుతి, లింగ గ్రామ మాజీ సర్పంచ్ గణేష్, పంగ్రి గ్రామ మాజీ సర్పంచ్ దిగంబర్ పటేల్ , ఐకెపి రాములు, గ్రామ పెద్దలు గణేష్, యువ కులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు అందరూ కలిసికట్టుగా సహకరించాలని నాయకులు పిలుపునిచ్చారు.

## 10లో ఉత్తమఫలితాలు సాధించాలి

విద్యార్థులతో కలెక్టర్ అభిలాష అభినవ్ ముఖాముఖి



**నిర్మల్ ప్రతినిధి,((సింగిడి): :** పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకాంక్షించారు. శుక్రవారం లక్ష్మణచందా మండలంలోని వడ్యాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు. కలెక్టర్ నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. గణితం, ఇంగ్లీషు తదితర ముఖ్య విషయాలకు సంబంధించి పలు ప్రశ్నలు అడిగి, వారి సమాధానాలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యంపై సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా, ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత శ్రేణి మార్కులు సాధించాలని సూచించారు. అనంతరం పాఠశాలలో ఉన్న వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# క్యాతనపల్లి దాడి ఘటనపై స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి..

### కావాలనే బీఆర్ఎస్ నాయకులు మాపైన ఉద్దేశ్య పూర్వకంగా దాడులు : మంత్రి వివేక్



మేము మా ఎక్స్ అఫిషియో ఓటు హక్కు వినియోగించు కోవడానికి వెళ్ళగా మమ్మల్ని అడ్డుకొని మా పైన దాడులు చేశారు బాల్క సుమన్ రోడ్డు కోన్ నీ మా కార్ల పైన విసిరాడు, కావాలనే మా పైన ఉద్దేశ్య పూరితంగా దాడులు చేయడం జరిగింది

**చెన్నూర్ (సింగిడి):** మంచిర్యాల జిల్లా చెన్నూరులో కేతనపల్లి దాడి ఘటనపై స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కావాలనే బీఆర్ఎస్ నాయకులు మాపై ఉద్దేశపూర్వకంగా దాడి చేశారు దాడుల్లో ఒక కానిస్టేబుల్ కు తల పగిలి తీవ్ర గాయాలు అయ్యాయి, మా కాంగ్రెస్ కార్యకర్త కు కూడా గాయాలు అయ్యాయి...
గత వారం నుండి క్యాతనపల్లి మున్సిపాలిటీ పాలక వర్గ ఎన్నికను అడ్డుకుంటున్న అని నా పైన దుష్ప్రచారాలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులుఈ ఎన్నికల్లో సభ్యులందరూ స్వేచాయుత వాతావరణంలో ఎన్నికల్లో పాల్గొన్నారుగత ఎన్నికల్లో ప్రజలకు ఓటు వేసే హక్కును బాల్క సుమన్ హరించారు ఈసారి కాంగ్రెస్ పార్టీ ఎలాంటి బెదిరింపులకు పాల్పడకుండా ప్రజా పాలనను నడిపించాము ఇప్పటి వరకు ఏ ఒక్క బీ ఆర్ ఎస్ నాయకులను అరెస్టులు, తప్పుడు కేసులు పెట్టలేదు మంత్రి వివేక్ మొదటి రోజు ఆలస్యంగా వచ్చి ఎన్నికలు జరపకుండా వారు ఎన్నికల్లో పాల్గొనకుండా ఉన్నారు రెండవ రోజు
2023 ఎన్నికల్లో నేను నామినేషన్ వేయడానికి వెళ్లినప్పుడు కూడా చట్ట ప్రకారం నడుచుకుంటూ వెళ్ళాను మేము ఎక్కడ కూడా ఎవరిపైనా చేయి చేసుకోలేదు నేను ఎప్పుడూ వాయిలెన్స్ నీ ప్రోత్సహించను నేను మెదక్ లో ఇన్చార్జి గా ఉంది కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసాను ప్రజలు అన్ని గమనిస్తున్నారు రాబోయే కాలంలో ప్రజలే బుద్ధి చెబుతారు కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు అవడంతో బాల్క సుమన్ ను అరెస్ట్ చేయడం జరిగింది దీనిలో నా పాత్ర ఉందని కావాలనే బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారు
మీకు బలం ఉన్నప్పుడు మీరు ఎన్నికలు సజావుగా జరుపుకొని పదవులు తీసుకోండి. ఎక్స్ ఎమ్మెల్యే గా పని చేసిన వ్యక్తి ఒక ఎమ్మెల్యే పైన దాడులు చేయడం సిగ్గు చేటు హరీష్ రావు కేటీఆర్ వెళ్ళి జైల్లో కలుస్తున్నారు. అంటే వారే దాడులకు ప్రోత్సహిస్తున్నారు చట్టవ్యతిరేకంగా వారు చేయడంతో చట్టం తన పని తాను చేసుకుపోతుంది అని మంత్రి వివేక్ అన్నారు. అనంతరం ఇటీవల బిఆర్ఎస్ నాయకులు దాడిలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జావిద్ ఖాన్ ను పరమశించి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి వివేక్ కోరారు..

## రైతులకు యంత్ర పరికరాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్

**నిర్మల్ ప్రతినిధి, (సింగిడి):** శుక్రవారం భైంసా పట్టణంలోని ఎస్ఎస్ ఫ్యాక్టరీలో ాబఎ-వీఅంంఅశీఅ శీఅ ాస్త్రతీఅఎబశ్రీబతీఖ్రీ వీవఎష్టుఅఅఓ్‌అశీఅ (ాహీూఎీ) వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆధునిక వ్యవసాయ పనిముట్లను 50 శాతం సబ్సిడీతో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో మిర్జాపూర్ గ్రామానికి చెందిన పంచగూడి రాణి, గజ్జి, గంగామణి, వాలేగాం గ్రామానికి చెందిన జ్యోతి, వానల్‌పాడ్ గ్రామానికి చెందిన శకుంతల బాయి లకు రోటవేటర్లు అందజేయగా, కోతల్ గావ్ కు చెందిన సాయినాథ్ రావుకు పవర్ రీడర్‌ను అందించారు. అదేవిధంగా స్ప్రే పంపులు, రోటవేటర్లు తదితర ఆధునిక వ్యవసాయ పరికరాలను రైతులకు పంపిణీ చేశారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పరిక



రాల పంపిణీ కార్యక్రమం గ్రామీణ వ్యవసాయ రంగానికి ఊతమిచ్చే చర్యగా భావిస్తున్నారు. పెరుగుతున్న సాగు ఖర్చులు, కార్మికుల కొరత వంటి సమస్యల నేపథ్యంలో స్ప్రే పంపులు, రోటవేటర్ల వంటి పరికరాలు రైతులకు సమయంతో పాటు ఖర్చు తగ్గింపులో సహాయపడే అవకాశముందని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ తరహా పథకాలు సక్రమంగా



అమలు అయితే చిన్న, మధ్య తరహా రైతుల ఉత్పాదకత పెరగడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావచ్చన్నారు. పరికరాల పంపిణీతో పాటు వాటి వినియోగంపై శిక్షణ, సాంకేతిక సహాయం కూడా అందిస్తే రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలవాలి

**మంచిర్యాల, (సింగిడి):** గ్రామస్థాయిలో ప్రజల సంక్షేమం కోసం సర్పంచ్ లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల లో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో సర్పంచ్ లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, డివిజనల్ పంచాయతీ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచుల విధులు, అధికారాలపై సర్పంచులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ గ్రామీణాభివృద్ధి శిక్షణా సంస్థ వారు రూపొందించిన కరదీపికలోని అన్ని అంశాలపై సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి ఇంటికి త్రాగునీరు అందాలని, ప్రతిరోజు ఇంటింటి నుండి తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాలని తెలిపారు. ఉపయోగకరమైన చెత్తను వేరు చేసి



సెగ్రిగేషన్ షెడ్ల ద్వారా సేంద్రియ ఎరువుల తయారీకి వినియోగించాలని తెలిపారు. గ్రామాలలో వ్యర్థ పదార్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని తెలిపారు. గ్రామాలకు మంజూరైన నిధులను నిబంధనల ప్రకారం ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని తెలిపారు. గ్రామాలలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని, తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు అందిస్తున్న ఉచిత ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.
గ్రామాలలో అభివృద్ధి పనుల అమలులో ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా ఉన్నట్లయితే విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని, వేసవిలో నిర్వహించే సమ్మర్ క్యాంప్ లకు సైతం విద్యార్థులు పూర్తిస్థాయిలో హాజరవుతున్నారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంగన్వాడి కేంద్రం పరిధిలోని పిల్లలు హాజరయ్యేలా పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామాలలో ఇంటి పనులు ఎలాంటి బకాయి లేకుండా పూర్తిగా వసూలు చేయాలని, గ్రామాలకు మంజూరయ్యే నిధులను నిబంధనలకు లోబడి ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని తెలిపారు. వీధి కుక్కల అంశంలో సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్పంచ్ లు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## మాలి కులస్తులను ఎస్టి జాబితాలో చేర్చాలి

ఎమ్మెల్సీ కి వినతి పత్రాన్ని అందించిన మాలి సంఘం నాయకులు

**కొమురం భీం (సింగిడి):** మాలి కులస్తులను ఎస్టి జాబితాలో చేర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడానికి అపాయింట్ కల్పించాలని కోరుతూ ఉమ్మడి ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విఠల్ కు తెలంగాణ రాష్ట్ర మాలి కులస్తులు శుక్రవారం (మెమొరాండం) వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాలి సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మాలి కులస్తులు గత 40 సంవత్సరాలుగా ఎస్టీ హోదా కావాలని ఎన్నో పోరాటాలు చేస్తున్నామన్నారు. ఆర్థికంగా సామాజికంగా విద్యా ఉద్యోగ పరంగా చాలా వెనుకబడి ఉన్నామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు మాలీలకు ఆంధ్రా రాయలసీమ ప్రాంతంలో ఉన్నవారికి ఎస్టీ హోదా



కల్పిస్తూ, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాలీలకు బీసీ హోదా ఇవ్వడం వలన చాలా నష్టపోతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక మాలీలకు ఎస్టీ హోదా కల్పిస్తానని అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చాలా సందర్భాలలో వాగ్దానం చేసారన్నారు. గత ఎన్నికలలో బిజెపి తరపున పోటీలో ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలు మాలీలకు ఎస్టీ హోదా కల్పిస్తామని హామీలు ఇచ్చి గెలిచాక ఇప్పటి వరకు ఏ ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ మాలి కులస్తుల పట్ల ఏ ఒక్కరోజు మాట్లాడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసేందుకు అవకాశం కల్పించాలని మాలిలకు ఎస్టీ హోదా కల్పించేందుకు కృషి చేయాలని వారు ఎమ్మెల్సీ దండేవిట్టల్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లేండుగురే శ్యాంరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంత్ రావు, ఉపాధ్యక్షులు నాందేవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్లే శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు సెండే వాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి నీకోడే గంగారామ్, ఉపాధ్యక్షులు గోపాల్, ఆదే శ్రీనివాస్, వాంకిడి మండల అధ్యక్షుడు బాపూరావు, కాగజ్ నగర్ మండల అధ్యక్షుడు విజయ్, సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరా కేంద్రాన్ని పరిశీలించిన చైర్మన్ దత్తాత్రి

**నిర్మల్ ప్రతినిధి,(సింగిడి):** బైంసా పట్టణంలో గల మిషన్ భగీరథ నీటి సరఫరా కేంద్రాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తాత్రి 14 వ వార్డు కౌన్సిలర్ నిమ్మల ప్రవీణ్ సందర్శించారు. గత రెండు రోజుల నుండి మిషన్ భగీరథ మంచినీరు పసుపు రంగులో వస్తున్నాయని పట్టణ ప్రజల ఫిర్యాదు మేరకు, నేడు మిషన్ భగీరథ బైంసా ఏఈ శ్రీమన్ దృష్టికి చైర్మన్ తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించినటువంటి మిషన్ భగీరథ




అధికారులు ఇలాంటి పసుపు రంగు నీరు రాకుండా, సంబంధిత కెమికల్స్ వాడి, మంచి




నీరు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎస్పీ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ ప్రాసిక్యూటర్ రివ్యూ కమిటీ సమావేశం



### హాజరైన ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నేరస్తులకు శిక్షలు ఖరారు అయ్యేలా నాణ్యమైన దర్యాప్తు చేయాలి ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్

**నిర్మల్ ప్రతినిధి, (సింగిడి):** శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ అధ్యక్షతన పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో కలిసి డిస్ట్రిక్ట్ ప్రాసి క్యూటర్ రివ్యూ కమిటీ సమావేశం నిర్వహిం చడం జరిగింది. సమావేశంలో ముఖ్యంగా గ్రేవ్ కేసుల్లో కోర్టులలో వచ్చిన అక్విటల్ (విముక్తి) తీర్పులపై సమగ్రంగా సమీక్ష చేపట్టారు. కేసులు అక్విటల్ కావడానికి గల కారణాలు, దర్యాప్తు లోపాలు, సాక్ష్యాధా రాల సమర్పణలో ఉన్న సమస్యలు, సాక్షుల హాజరు, ప్రాసిక్యూషన్ నిర్వహణ తదితర అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. అలాగే, సంబంధిత కేసుల్లో అప్పీల్‌కు వెళ్లే అవకాశాలపై న్యాయపరమైన అంశాలను పరిశీలించి, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. భవిష్యత్తులో ఇలాంటి కేసుల్లో బలమైన సాక్ష్యాధారాలు సమర్పించేందుకు దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్



సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నేరస్తులకు శిక్షలు ఖరారు అయ్యేలా దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరచడం, కోర్టు విచారణలో సాంకేతిక ఆధారాలను సమర్థంగా విని యోగించడంపై అధికారులు దృష్టి సారించాలని సమావేశంలో స్పష్టం చేశారు. జిల్లాలో న్యాయవ్యవస్థతో సమన్వయం పెం పొందించి, బాధితులకు న్యాయం అందేలా కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. పబ్లిక్ ప్రాసి క్యూటర్లు చేసిన సేవలను గుర్తించి, వారిని సత్కరించారు. సమా వేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జా నకి షర్మిల ఐపీఎస్ తో పాటు, అడి షనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూ టర్లు సుదర్శన్ రెడ్డి, సతీష్, అరుణ, దేవేందర్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సమ్మయ్య, ఎస్ఐ ఉన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



**మంచిర్యాల, (సింగిడి):** సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీరాం పూర్ జీఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ లో స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు ఉద్యోగుల సమస్యలను జీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్యదర్శి బాజీ సైదా, బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోతుకూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, జీఎం కమిటీ చర్చల ప్రతినిధులు బద్రి బుచ్చయ్య, గొర్రె నర్సయ్య, సురేష్ పాల్గొన్నారు.

## పారదర్శకంగా క్వార్టర్స్ కౌన్సిలింగ్.. సీనియారిటీ ప్రకారం కేటాయింపు



**యైటింక్లయిన్ కాలనీ, (సింగిడి):** కార్మిక సంక్షేమంలో భాగంగా యాజమాన్యం నిర్వహించు క్వార్టర్ కౌన్సిలింగ్ పూర్తి పారదర్శకంగా నిర్వహించి క్వార్టర్లను కేటాయించడం జరుగుతుందని ఎస్వోటూ జీఎం మాలోత్ రాముడు అన్నారు. శుక్రవారం అర్జీ-2 డివిజన్ పరిధిలోని సీఈఆర్ క్లబ్ ఆవరణలో కార్మికులకు నిర్వహించిన క్వార్టర్ కౌన్సిలింగ్ కు అయన ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. 212 క్వార్టర్లకు 107 మంది ఉద్యోగులు కౌన్సిలింగ్ కు హాజరయ్యారు. ఇందులో 84 మంది కార్మికులు క్వార్టర్ తీసుకోగా అధికారులు సీనియార్టీ ప్రకారం క్వార్టర్ కేటాయిస్తూ అలాట్మెంట్ ఆర్డర్లను అందజేశారు. ఈ కౌన్సిలింగ్ లో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ అర్జీ-2 బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఏజీఎం(పర్సనల్), ఏరియా అధికార ప్రతినిధి అరవిందరావు, డీవైపీఎం వేణుగోపాల్, సివిల్ ఎస్ఈ ప్రతాపరాజు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మొహమ్మద్, జూనియర్ ఇన్స్పెక్టర్ పీపీ రాజయ్య, జూనియర్ అసిస్టెంట్ శ్రీలేఖ, సేవా సమితి కోఆర్డినేటర్ అనూష, క్వార్టర్ సెక్షన్ గార్డ్ రాజ్ కుమార్, ఇంటలిజెన్స్ గార్డ్ మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.


## చెరువులు అన్నాక్రాంతమవ్వకుండా కాపాడాలి: కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి, (సింగిడి):** శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లేక్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెరువులను పరిరక్షించాలని చెప్పారు. చెరువు గట్లను బలంగా తీర్చిదిద్ది, వర్షాకాలం ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ఎక్కడైనా చెరువు భూములు అన్యాక్రాంతం అయినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చెరువు సరిహద్దు భూములను శాస్త్రీయం గుర్తించాలని స్పష్టం చేశారు. అవసరమైన చోట రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు సంయుక్తంగా సర్వేలు చేపట్టాలని సూచిం చారు. చెరువు గట్లపై మొక్కలు పెంచుతూ, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నీటిపారుదల శాఖ ఈఈ అనిల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులు సమర్థవంతమైన సేవలు అందించాలి.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు




**నిర్మల్ ప్రతినిధి, (సింగిడి):** శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, 2025- 2026 సంవత్సరపు త్రైమాసిక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు అన్ని బ్యాంకుల ద్వారా 8409.62 కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేయబడ్డాయని తెలిపారు. 64.56 లక్ష్యాన్ని సాధించినట్లు వివరించారు. బ్యాంకులు ప్రజల ఉన్నతికి మరింత తోడ్పాటును అందించాలని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రుణాలు, సబ్సిడీ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. బ్యాంకులు అందించే పథకాల ద్వారా ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఆర్బీఐ ఎజిఎం రాములు, నాబార్డు డిడిఎం వీరభద్రుడు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi సోమవారం 6-7-2026

## మంత్రి సహకారంతో చంద్రఘడ్ కోటను అభివృద్ధి చేస్తాం
### టీపీసీసీ చైర్మన్ కేశం. నాగరాజు గౌడ్



**అమరచింత, (సింగిడి)** రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో అతి పురాతనమైన 400 ఏళ్ల చరిత్ర గల చంద్రఘడ్ కోటలో అభివృద్ధి పనులు చేపడతామని టీపీసీసీ, కల్చరల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజుగౌడ్ అన్నారు. గురువారం ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి చంద్రఘడ్ కోటను సందర్శించారు. ఆదివారం రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి కోటను పరిశీలించి కోట అభివృద్ధి కోసం రూ.25 లక్షల రూపాయలు ను ప్రకటించారు. కోటపై సుందరీకరణ పనుల కోసం ఈ నిధులను ఖర్చు చేయనున్నట్లు ఆయన తెలిపారు. పర్యాటక కేంద్రంగా త్వరలో ఈ కోటను అభివృద్ధి చేసేందుకు మంత్రి వాకిటి శ్రీహరి సంసిద్ధత వ్యక్తం చేశారని తెలిపారు. కోటపై సుందరీకరణ వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారన్నారు. కేశం నాగరాజు గౌడ్ తో కలిసి పర్యాటక డి. ఈ. వెంకటేష్ గౌడ్ కోటలోని పరిసరాలను పరిశీలించారు. 25 లక్షలతో సుందరీకరణ పనులను చేపడతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో అమరచింత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ చంద్రఘడ్ గ్రామ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి శంకర్, తోపాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలికేపాడులో దోమల నివారణకు స్ప్రే



**వనపర్తి ప్రతినిధి, (సింగిడి)** గోపాల్ పేట మండలం పాలికే పహాడ్ గ్రామంలో దోమల బెడద అధికం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని ప్రజలు గ్రామ సర్పంచ్ నక్క బంగారయ్య యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సర్పంచ్ గురువారం గ్రామంలోని పలువీధుల్లో దోమల నివారణకు స్ప్రే చేయించి దోమల బెడద నుండి ప్రజలకు ఉపశమనం కల్పించారు. ప్రజలు ఈ సమస్యను గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లడం, వెంటనే ఆ సమస్యను పరిష్కరించేందుకు ఆయన ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ నక్క బంగారయ్య యాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు.

## హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా పసుపుల మాధవ్ ఎన్నిక






**వనపర్తి ప్రతినిధి, (సింగిడి)** హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ వనపర్తి జిల్లా కమిటీని ఎంపిక చేసినట్లు హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ జాతీయ అధ్యక్షుడు నందం నరసింహారావు తెలిపారు. హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ జిల్లా అధ్యక్షుడిగా వనపర్తిజిల్లా కేంద్రంలోని వెంగళరావు నగర్ కాలనీకి చెందిన పసుపుల మాధవ్, రేవల్లిమండలంచీర్కపల్లి గ్రామానికి చెందిన బంకల శంకర్ ప్రసాద్ జిల్లా సంక్షేమకార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ జిల్లా అధ్యక్షుడు పసుపుల మాధవ్ మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు ఎంతో ఆనందంగాఉందని, ఈ నియామకం జూన్ 2027 వరకు చెల్లుబాటు అవుతుందని చెప్పారు. మాపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించారని, మానవ హక్కులను ప్రోత్సహించడం, సమాజానికి సేవ చేయడానికి అంకితభావంతో కృషి చేస్తామని చెప్పారు. సమానత్వపుహక్కు, స్వేచ్ఛ హక్కు, దోపిడీకి వ్యతిరేక హక్కు, మత స్వేచ్ఛ హక్కు,సాంస్కృతిక విద్యా హక్కు, రాజ్యాంగ పరిహార హక్కుల కోసం పనిచేస్తామని ఆయన చెప్పారు. మాపై నమ్మకంతో పదవులు అప్పగించినందుకు జాతీయ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు

## రజకులు, బీసీ సంఘం
## నాయకుల కొవ్వొత్తుల ర్యాలీ



**మల్హర్ (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామం పసి పాప మృతి ఘటనపై న్యాయం కోరుతూ జక్కం రాజేందర్ మలహర్ మండల్ బీసీ కుల సంఘాల ఇంచార్జ్ బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని మరియు ఉద్యోగం ఇవ్వాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీసీ కుల సంఘాల తరపున బుధవారం రోజున బాధిత కుటుంబాల తరపున రజకులు మరియు బీసీ సంఘం నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కోడి పుంజుల ఓదెలు, చల్ల మహేంద్రాచర్ల చెందు బొబ్బిలి గణేష్ పైడాకుల మహేష్ నడిగొట్టు రవి. పైడాకుల బన్నీ. సుంకరి సత్తి మరియు బిసి కులస్తులు పాల్గొనడం జరిగింది

## ఓడినా" ప్రజాసేవలోనే"
### సొంత డబ్బులతో తాగునీరు బోరు వేయించిన జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి సేవా స్ఫూర్తిని అభినందించిన ప్రజలు



**చేవెళ్ల (సింగిడి):** ఎన్నికలలో గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ నిజమైన ప్రజాసేవకుడిగా, జూకన్న గారి స్వాతి శ్రీకాంత్ రెడ్డి ప్రజల మన్ననలు పొందుతున్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 12 వ వార్డు లో తాగునీటి సమస్య నెలకొన్న నేపథ్యంలో సమస్యను తెలుసుకున్న జుకన్న గారి స్వాతి శ్రీకాంత్ రెడ్డి ప్రజల దాహార్తిని తీర్చేందుకు సొంత డబ్బులతో బోరు వేయించాడు.. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓడిన గెలిచిన ప్రజలకు నాయకుడిగా కాకుండా సేవకుడిగా పని చేస్తానని మాటిచ్చారని గుర్తు చేశారు. గెలిస్తే పొంగిపోను, ఓడితే కుంగిపోను" ప్రజలకు సేవ చేయడమే తమ జీవిత లక్ష్యం అని అన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తూ, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, ప్రజా సమస్యలను పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడు కృషి చేస్తానని అన్నారు. వార్డులోని, ప్రజలు సేవాస్ఫూర్తిని అభినందిస్తూ నిస్వార్థంగా సేవలందిస్తూ, నిస్సహాయులకు సహాయం చేస్తున్న " మీ సేవ మాకు " స్ఫూర్తి" అని అభినందించారు. ఇలాగే మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో వార్డు లోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పొదుపు సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ



**భీమదేవరపల్లి, (సింగిడి)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో పురుషుల పొదుపు సంఘం (xx) భవన నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు నల్లగొని రమేష్, పాలకవర్గ సభ్యులతో కలిసి భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నల్లగొని రమేష్ మాట్లాడుతూ, పాలకవర్గ సభ్యులు, సంఘ సభ్యుల సహకారంతో సంఘం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని తెలిపారు. సభ్యులందరికీ అవసరమైన ఆర్థిక, సంక్షేమ సేవలను పూర్తిస్థాయిలో అందిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామంలో పెరుగుతున్న సభ్యుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రెండవ సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. సంఘం మరింత ఉన్నత స్థితికి చేరుకోవడానికి ప్రతి సభ్యుడు బాధ్యతగా భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మర్రి చంద్రమౌళి, పాలకవర్గ సభ్యులు గజ్జెల తిరుపతి, గెంట్యాల మోహన్, అల్తాఫ్, మ్యాదర సదానందం తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ బలోపేతానికి భాగస్వాములు అవ్వండి..

జనసేన పార్టీ పార్లమెంట్ సభ్యుడు
దిరాగ్ ప్రతీక్ గౌడ్
చేవెళ్లలో జనసేన 'ఉద్యమి'
సభ్యత్వ నమోదు ప్రారంభం.
లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక
పూజలు నిర్వహించిన దిరాగ్ ప్రతీక్ గౌడ్.



**చేవెళ్ల, (సింగిడి):** తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేవెళ్ల పార్లమెంట్ అధ్యక్షుడు దిరాగ్ ప్రతీక్ గౌడ్ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టే ముందు చేవెళ్లలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇది కేవలం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మాత్రమే కాదని, ఒక సామాజిక--రాజకీయ ఉద్యమమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ వాటి పరిష్కార దిశగా స్పష్టమైన చర్యలు కనిపించడం లేదన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దిశ, కొత్త రాజకీయ శక్తి అవసరమని వ్యాఖ్యానించారు. గతంలో దోపిడి పాలనను చూశామని, ఇకపై అభివృద్ధి దిశగా నూతన ఉత్తేజంతో ముందుకు సాగాల్సిన సమయం వచ్చింద న్నారు. జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ కే పరిమితమైన పార్టీ కాదని, హైదరాబాద్ లో ఆవిర్భవించిన తెలంగాణ ఆధారిత రాజకీయ శక్తి అని స్పష్టం చేశారు. సభ్యత్వం ద్వారా యువతకు రాజకీయ అవగాహనతో పాటు నాయకత్వ శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలోని యువకులను నాయకులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. యాక్టివ్ సభ్యత్వం పొందిన వారికి ప్రమాద బీమా సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన పక్షంలో రూ. 5 లక్షలు, శాశ్వత దివ్యాంగులైన పక్షంలో రూ. 2 లక్షల బీమా అందజేస్తామని చెప్పారు. ప్రమాదవశాత్తు ఆసుపత్రి ఖర్చులకు రూ. 50 వేల వరకు భరోసా సాయం అందించ నున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అనివార్య కారణాలతో బాధపడిన వారికి ఇప్పటికే చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. సాధారణ యువతకు రాజకీయ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ఫిబ్రవరి 26 నుంచి మార్చి 10 వరకు కొనసాగుతుందని, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా తన తాత, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే దిరాగ్ ప్రతాప్ లింగం గౌడ్ రాజకీయ ప్రస్థానాన్ని స్మరించారు. బాల్యం నుంచే రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్న ప్రతాప్ లింగం, ఆర్య సమాజ్ వెంటాడి, వందేమాతరం రామచంద్రరావు, రామానంద తీర్థులతో కలిసి నిజాం పాలకుల వ్యతిరేకంగా ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. స్వాతంత్ర్యానంతరం పనిచేసిన ఆయన, 1977 సార్వత్రిక ఎన్నికల్లో జనతా పార్టీ తరఫున చేవెళ్ల అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి, కాంగ్రెస్ అభ్యర్థి కొండా వెంకట రంగారెడ్డిపై విజయం సాధించారని వివరించారు. ప్రతాప్ లింగం గౌడ్ 1982లో గుండెపోటుతో మరణించారని తెలిపారు. పేదల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన ఆయన, మొయినాబాద్ మండలం సూరంగల్ గ్రామంలో నిరుపేదలకు భూములు దానం వంటి సేవచేసిన కార్యమాలను అయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,అజయ్, దివాకర్,మహేం దర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..

## నూతన భవన కాంప్లెక్స్ గదులను ప్రారంభించిన అధ్యక్షురాలు, కార్యవర్గ సభ్యులు

**ఆర్మూర్, (సింగిడి):** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ జాతీయ రహదారి పక్కనే గల భీంగల్ తాలూకా వ్యవసాయ దారుల సంఘం నూతన భవన కాంప్లెక్స్ గదులను గురువారం రోజున భీంగల్ తాలూకా వ్యవసాయ దారుల సంఘం గౌరవ అధ్యక్షురాలు బద్దం సునీత రెడ్డి, స్థానిక సర్పంచ్ భోగ ఆనంద్, వ్యవసాయదారుల సంఘం చైర్మన్ రఘుపతి రెడ్డి, మాజీ చైర్మన్ గోపిడి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు ముందుగా వ్యవసా య దారుల సంఘం వ్యవస్థాపకులు బద్దం నరసారెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి గల నివాళులు అర్పిం చారు. అనంతరం అధ్యక్షురాలు భీంగల్ వ్యవసాయ దారుల సంఘం గౌరవ అధ్యక్షురాలు బద్దం సునీత రెడ్డి తో పాటు, స్థానిక సర్పంచ్ భోగా ఆనంద్, వ్యవసాయ దారుల సంఘం చైర్మన్ రఘుపతి రెడ్డి,మాజీ చైర్మన్ సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు వ్యవసాయదారుల సంఘం నూతన భవన కాంప్లెక్స్ గదులను వారి చేతుల మీదుగా



ప్రారంభించారు.

అనంతరం సమావేశం ఏర్పాటు చేసుకొని, పలు తీర్మానాలు నిర్ణయించారు. అనంతరం విచ్చేసిన వ్యవసాయదారుల సంఘం సభ్యులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



మోర్తాడ్ ఉపసర్పంచ్ సామ శ్రీనివాస్, ధోన్ పాల్ మాజీ ఉపసర్పంచ్ రమేష్, మాజీ సర్పంచ్ లు, బి.జీ. గంగారాం, దోన్ పాల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, బద్దం పెద్ద నడిపి గంగారాం, ఆయా గ్రామాల రైతులు, వడ్డాట్ సర్పంచ్ ఎర్రం శ్రీను, తదితరులు,పాల్గొన్నారు.

**శ్రీసేవాలాల్ జయంతి వేడుకలకు ఆహ్వానం**

**భూపాలపల్లి బ్యూరో, (సింగిడి)::** 28న బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 వజయంతి వేడుకలకు రావాలని సేవాలాల్ ఉత్సవ కమిటి సభ్యులు పలువురు ప్రముఖు లను ఆహ్వానించారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు,కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా సూపరిండెంట్ అఫ్ పోలీస్సిరి శెట్టి సంకీర్త్, జిల్లా రెవిన్యూ అధికారి పోరిక హరికృష్ణ, ఎస్ఈ మల్హార్ నాయక్, భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివా సులు, జెనకో అధికారులకు ప్రత్యేకఆహ్వాన పత్రిక అందజేశారు.కార్యక్రమంలో సేవా లాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుగులోత్ సంతోష్ నాయక్, సేవాలాల్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ నాయక్, ఉపాధ్యక్షులు సంగవత్ భాస్కర్ నాయక్, కోశాధికారి భూక్యా సురేష్నాయక్, సహాయ కార్యదర్శి బానోత్ నరేష్ నాయక్, కౌన్సిలర్ ఇస్లావత్ రాజు నాయక్,బానోత్ మహేశ్వర్, గడ్డం రాజునాయక్, రాహుల్నాయక్ పాల్గొన్నారు.

### పోనకల్ నుండి హైదరాబాద్ వరకు బస్సును
## ప్రారంభించిన భట్టాపూర్, ఏర్గట్ల ఉపసర్పంచ్‌లు

**ఆర్మూర్, (సింగిడి):** నిర్మల్ జిల్లా మామడ మండలం లోని పోన్కాల్ గ్రామం నుండి ఏరుగట్ల మండ లంలోని గుమ్మిరాల్, దోంచంద, తాళ్ల రాంపూర్, ఏరుగట్ల మీదుగా మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్, పాలెం గ్రామాల మీదుగా మోర్తాడ్ బస్టాండ్ వరకు, మోర్తాడ్ బస్టాండ్ నుండి ఆర్మూర్ బస్ స్టేషన్ వరకు, ఆర్మూర్ బస్టాండ్ నుండి హైదరాబాద్ జేబీఎస్ వరకు ఆర్టిసి బస్సు కు భట్టాపూర్ ఉప సర్పంచ్ మూడ్ దయానంద్, ఏరుగట్ల గ్రామ ఉపసర్పంచ్ సున్నపు లక్ష్మీ శ్రీనివాస్, స్టేషన్ మేనే జర్ యాదగిరి ఆర్మూర్ బస్ స్టాండ్ లో పూజా కార్యక్రమా లు నిర్వహించి బుధవారం రోజున ప్రారంభిం చినట్లు ఉప సర్పంచ్లు తెలిపారు. ఈ సందర్భంగా భట్టా పూర్, ఏర్గట్ల గ్రామాల మూడ్ దయానంద్, సున్నపు లక్ష్మి శ్రీనివాసులు మాట్లాడుతూ, రెండు జిల్లాల ప్రజలకు ఉపయోగపడే విధంగా, ముఖ్యంగా బాల్కొండ నియోజకవర్గం లోని ఏరుగట్ల, మోర్తాడ్, మండలాల ప్రజలు వైద్య నిమిత్తం కోసం వెళ్తున్నారని, విద్యార్థులు చదువు కోసం వెళ్తున్నారని, ఈ రెండు జిల్లాల ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఫిబ్రవరి 7న ఆర్మూర్ డిపో మేనేజర్ ను కలిసి వినతిపత్రం అందజేయడమే కాకుండా, తమ రెండు జిల్లాల, రెండు, 3 మండలాల ప్రజల, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని బస్సును కొనసాగించాలని, అంతేగాకుండా ఈ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం వల్ల పక్క మండలం అయిన, ముప్ కాల్ , సావెల్, ఇబ్రహీంపట్నం, మండలాల ప్రజలకు సైతం సౌకర్యం ఏర్పడుతుందని, ఆర్మూర్ డిపో మేనేజర్ కు విన్నవించడంతో, వారు స్పందించి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించడం జరిగిందని వారు తెలిపారు. నిర్మల్ జిల్లా మమడ మండలం లోని పోన్ కాల్ గ్రామం నుండి ఉదయం 4:30 గంటలకు బయలుదేరి, ఎర్రగట్ల మండలంలోని గుమ్మిరాళ్,దోమచందా,తాళ్ళరాంపూర్,ఎయిర్గట్ల, మోర్తాడ్



మండలంలోని తిమ్మాపూర్,పాలెం గ్రామాల మీదుగా బస్సు బయలుదేరి మోర్తాడ్ బస్టాండ్ లో కొద్ది సేపు ఆగి అక్కడి ప్రయాణికులను సైతం ఎక్కించుకొని, ఆర్మూర్ బస్ స్టాండ్ కు వెళ్లి, ఇక్కడి నుండి హైదరాబాద్ జేబీఎస్ వరకు ఉదయం 10 గంటల వరకు చేరుతుందని ఉప సర్పంచులు పేర్కొన్నారు. తిరిగి జేబీఎస్ నుండి 11:15 నిమిషాలకు ఆర్మూర్ కి బయలుదేరి సాయంత్రం నాలుగు గంటల లోపు ఆర్మూర్ చేరుకుంటుందని, మళ్లీ హార్మోన్ నుండి రాత్రి ఎన్ని 30కి బయలుదేరి నైట్ ఆల్ నిర్మల్ జిల్లా మామడ మండలంలోని ఫోన్ కాల్ గ్రామంలో రాత్రి 10 గంటలకు చేరు కొని అక్కడే నైట్ ఆల్ట్ ఉంటుందని వారు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ఆయా గ్రామాల ప్రజలు, ముఖ్యంగా విద్యా భ్యసించే విద్యార్థులు, వైద్య చికిత్స నిమిత్తం వెళ్లే వారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. బస్సు సౌకర్యం పునరుద్ధరించిన మేనేజర్ కు, ఆయా గ్రా మాల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడి
### ఐదు బొలెరో వాహనాలు పట్టివేత కేసు నమోదు

**కోహెడ,(సింగిడి):** వింజపల్లి గ్రామంలోని మోయతుమ్మెద వాగు నుంచి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదు బొలెరో వాహనాలను పోలీసులు పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు గ్రామానికి వెళ్లిన పోలీసులకు లోడుతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించాయి. వాటిని ఆపి పరిశీలించగా అక్రమ రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. పట్టుబడిన వాహనాలు టీజీ36-టీఏ-3516, టీజీ36-టి-2367, టీజీ36-టి-0533, టీజీ36-టి-2812, టీజీ36-టి-3153 నంబర్లకు చెందినవిగా పోలీసులు తెలిపారు. వాహనాల యజమానుల పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కోహెడ ఎస్సై పి. అభిలాష్ హెచ్చరించారు.





## బాధితులకు అక్కడే పట్టాలి ఇచ్చి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలి
### బిబిబి ఆర్.పి.ఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకరికంటి



**ఖమ్మం ,(సింగిడి):** ఖమ్మం జిల్లా కేంద్రం వెలుగుమట్ల ప్రాంతంలో గత పది సంవత్సరాలుగా నివాసం ఉంటున్న నిరుపేదల గుడిసెలను బలవంతంగా కూల్చివేయడం దుర్మార్గమైన, హేయమైన చర్య. భూదాన్ భూముల్లో పేదలు నిర్మించుకున్న ఇళ్లను ధ్వంసం చేసి, భారీ పోలీసు బలగాలతో రెవెన్యూ యంత్రాంగం ఖాళీ చేయించడం మానవ హక్కుల ఉల్లంఘనగా రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ( ఆర్.పి.ఐ అత్త వాలే )పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకరికంటి సంజీవరావు అభివర్ణిస్తూ తీవ్రంగా ఖండించారు . ప్రజా పాలన, ఇందిరమ్మ రాజ్యం అనే ముసుగులో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపై దౌర్జన్యానికి పాల్పడటం అన్యాయం. రాజ్యాంగబద్ధంగా ప్రతి మనిషికి జీవించే హక్కు ఉంది. భూదాన్ భూములపై ప్రభుత్వానికి ఏకపక్ష హక్కులు లేవు. పది సంవత్సరాలుగా అక్కడ నివసిస్తున్న పేదలను రోడ్డున పడేయడం అమానుషం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి, భూదాన్ భూముల్లోనే పేదలకు అక్కడే పట్టాలి ఇచ్చి, శాశ్వత గృహ నిర్మాణం చేపట్టి ,అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి. నిరాశ్రయులైన కుటుంబాలకు తక్షణమే తగిన నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి అన్నారు. పేదల పక్షాన ఆర్.టి.ఐ (అతేవాలే) పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తుంది. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరికంటి సంజీవ రావు తెలిపారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 31.07 కుంటల భూదాన్ భూమి మొత్తం కబ్జా అయినట్లు ఉందని , ఇది పేదలకే అప్పగించాలని కోరారు. ఈ విషయంపై తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు , కేంద్రమంత్రి ఆతావాలే దృష్టికి తీసుకెళ్లగా ఆయన కూడా పేదలకు అక్కడే భూములు పట్టాలిచ్చి , ఇల్లు నిర్మించి ఇవ్వాలని చెప్పడం జరిగిందని నకరికంటి సంజీవరావు తెలిపారు . వెలుగుమట్ల సందర్శన కూడా ఆయన సానుకూలంగా స్పందించినట్లు ప్రకటించారు. కాగా ఈ భూముల విషయంలో అక్కడ ఉన్న సర్వే పక్కన ఉన్న సర్వే ఇతర ఖాళీగా ఉన్న భూముల విషయంలో కూడా దృష్టి సారించి , ప్రభుత్వానివా , ప్రైవేటు వా ? అనేది కూడా నిర్ధారించాలని సూచించారు.

## కుమ్మెర ఘటనకు నిరసనగా ముల్కనూర్‌లో ధర్నా

**భీమదేవరపల్లి, (సింగిడి):** నాగర్కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జాతర సందర్భంగా రజక, దళిత కుటుంబాలపై జరిగిన పాశవిక దాడిని ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం హనుమ కొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబే ద్కర్ సెంటర్లో రజక సంఘం ఆధ్వర్యంలో ధర్నా, రాస్తా రోకో నిర్వహించారు. కుమ్మెరలోని మల్లికార్జున స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా దర్శనానికి వెళ్లిన దళిత రజక కుటుంబాల మహిళలను కొంతమంది అగ్ర కుల భూస్వాములు గుడిలోకి రానీయకుండా అడ్డుకోవ డం అమానుషమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిలో ఒక చిన్నారి మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులపై హత్యా కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దళి



తులు, బలహీన వర్గాలపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కఠినచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ద్యాగల సారయ్య, ఏదులపురం తిరుపతి, ఆదరి శ్రీనివాస్, నడిగోడి నరేష్, డబ్బ శంకర్, తూముల స్వామి, గుడి కందుల రాజు, కండే సుభాష్, మంద రాజు, రజక సంఘం నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

## సముద్రాలలో ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు నిషేధం
### గ్రామ సభలో కీలక తీర్మానం ఉల్లంఘిస్తే జరిమానా

**కోహెడ, (సింగిడి):** సముద్రాల గ్రామపం చాయతీలో గురువారం పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహిం చిన జనరల్ బాడీ సమావేశంలో ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని నిషేధిస్తూ కీలక తీర్మానం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకు న్నట్లు సర్పంచ్ అట్ల శ్రీనివాస్ తెలిపారు. ప్లాస్టిక్ గ్లాసుల్లో వేడి టీ, కాఫీ వంటి పానీయాలు సేవించడం వల్ల ఆరోగ్యానికి హానికరమని, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందుకే గ్రామంలో ఇకపై ప్లాస్టిక్ గ్లాసుల వినియోగం పూర్తిగా నిషేధిస్తున్నట్లు వెల్లడించారు. సమావేశం అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు



సభ్యులు కలిసి గ్రామంలోని రెండు టీ హోటళ్లను సందర్శిం చి ప్లాస్టిక్ గ్లాసుల స్థానంలో స్టీల్ లేదా గాజు గ్లాసులు వినియోగించాలని హోటల్ యజమానులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించా రు.గ్రామ ప్రజలంతా ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ఈ నిర్ణయానికి సహకరించాలని కోరారు.

## పీఎం ఈజిపి పై అవగాహన కార్యక్రమం





**గద్వాల ప్రతినిధి (సింగిడి):** జిల్లా పరిశ్రమల కేంద్రం, ఎంటర్ ప్రెనుయర్ షిప్(ఈ డి సి) ఆధ్వర్యంలో ధరూర్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పి ఎం ఈ జి పి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు పి ఎం ఈ జి పి స్కీం పై అవగాహన కల్పించారు. వీటితో పాటు కేంద్ర ప్రభుత్వం అమలులో ఉన్న పథకాలు, ఉపాధి కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువతి యువకులకు చేతి వృత్తులు చేసుకునేవారికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని వివరించారు. ఐ పీ ఓ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం అమలు లో ఉన్న పథకాల గురించి వివరిస్తూ ఈ పథకాలకు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో అలాగే ఎంత శాతం సబ్సిడీ వస్తుంది, అని ఏ ఏ రంగాలు వారు దీనికి అర్హులు అని అంశాలను వివరించారు. దరఖాస్తు సమయంలో ఏమైనా సమస్య లు ఉన్నట్లు అయితే జిల్లా పరిశ్రమల శాఖ కార్యలయంలో సంప్రదిస్తే వారి సమస్యలకు పరిష్కారం దొరికే విధంగా ప్రయత్నిస్తారని తెలిపారు. ట్రైనర్ మహేశ్ పి ఎం ఈ జి పి స్కీమ్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమోహన్ , ఈజీ ఎం ఎంట్రైనర్ మహేష్ ,ఈడీసీ మేనేజర్ దయాకర్, అసిస్టెంట్ మేనేజర్ శ్యామల ,ఔత్సాహిక యువకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ప్రత్యామ్నాయం చూపండి.: ఖమ్మం టీడీపీ నేతలు

**ఖమ్మం, (సింగిడి):** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాల యంలో వెలుగుమట్ల భూదాన్ భూములను ప్రభు త్వం స్వాధీన పరుచుకునే క్రమంలో నిరుపేదలైన ప్రజల ఇళ్లను కూల్చడం పై స్పందించిన ఖమ్మం జిల్లా టిడిపి నేతలు కేతినేని హరీష్, వాసిరెడ్డి భాస్కరరావు, లు విలేకరులతో మాట్లాడుతూ నిరుపే దలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసు కుంటే ముందస్తు నోటీసులు ఇవ్వకుం డా కాళ్లపై పడినా కనికరం చూపలేదని, నిలువ నీడ లేకుండా చేసి రోడ్డున పడే శారని బాధితుల కన్నీటి బాధ పట్టనట్లు పూర్తి చేశారని మండిపడ్డారు, పొద్దంతా కష్టపడి పనులు చేసుకునే కూలీలపై దౌర్జన్యం చేసి నేలమట్టం చేయడం అత్యంత దారుణమఅన్నారు, రోజువారి కూలీలు అప్పులు తెచ్చి ఇల్లు నిర్మించు కుంటే అకస్మాత్తుగా ఉదయాన్నే జేసిబి లతో 2వేల మంది పోలీసుల సహాయ ంతో అభాగ్యుల ఇళ్లు కూల్చివేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు, బిక్కు బిక్కుమంటు ఎటు పోవాలో ఎక్కడ ఉండాలో తేలిక చంటి పిల్లలతో పునరా వాస కేంద్రాల్లో తల





దాచుకోవాల్సి పరిస్థితిని చూస్తే అత్యంత దారుణమని అన్నారు, గత 8 సంవత్సరాలుగా ఇళ్ళ నిర్మాణాలు జరుగుతుంటే కరెంటు మీటర్లు ఎందుకు ఇచ్చారని, ప్రభుత్వ భూములలో భారీ నిర్మాణాలు చేపట్ట వద్దని తెలపని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, జర్నలిస్ట్ రఘు, ఈ ఘటనకు కులం రంగు పూయడమే కాక పక్క రాష్ట సీఎం చంద్రబాబు హస్తం ఉందని అసత్యపు ప్రచారం చేయడం దుర్మార్గపు చర్య అని ఖండించారు, టిడిపి పార్టీ స్థాపించినప్ప టికీజర్నలిస్టు రఘు, తమరు పుట్టి ఉం డరు నీకు తెలుసో లేదో తెలుగు రాష్ట్రా ల్లో ఏ గ్రామానికి వెళ్లిన తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్,చంద్రబాబు, హయాంలోనే ఇళ్ల స్థలాలు సొంతింటి కల నెరవేరిందని చెబుతారు,చరిత్ర చూసుకో వేల ఎకరా ల్లో పరిశ్రమలు స్థాపించి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పించిన చంద్ర బాబు ఈకొద్దిపాటి భూమికి చంద్రబాబు హస్తం ఉందని తప్పు మాట్లాడారు, తక్షణమే జర్నలిస్టు రఘు, దాసరి శ్రీనివాస్, తమ మాటలను వెనక్కి తీసుకోవాలి లేకుంటే దానికి తగిన మూల్యం చెల్లిం చుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్నెటి పృథ్వీ, నాగండ్ల లక్ష్మణ్, వెంకన్న, శివ తదితరులు ఉన్నారు.

### వధూవరులను ఆశీర్వదించిన
## పంచాయతీ పాలకమండలి





**సుల్తానాబాద్, (సింగిడి):** నూతన వధూవరులను కాల్వశ్రీరాంపూర్ మం డలం మిర్జంపేట్ గ్రామపంచాయతీ పాలకమండ లి సభ్యులు ఆశీర్వదించారు. గురువారం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మిర్జాంపేట్ గ్రామంలో సిరికొండ స్వరూప కొమురయ్య కుమా రుడు సూర్య నూతన దంపతులను గ్రామ సర్పం చ్ శైలజ సదానందం, ఉప సర్పంచ్ మూల శ్యామ ల కుమారస్వామి, మూడో వార్డు సభ్యులు కల్వల కిషన్ రెడ్డి తోపాటు ఉయ్యాల రాజా సబ్, గోపు హేమలత కొమురయ్య, గొర్రె సుమలత ఉదయ్ కుమార్, బొంగొని సరిత శశికుమార్, ఉల్లి రాజ మణి రమేష్, బండ మల్లారెడ్డి, ఉయ్యాల చంద్ర య్య , సాగర్ లు ఆశీర్వదించారు.

# 'లెనిన్'లో ట్విస్ట్‌లు

## ఎవరి ఊహలకీ అందవు: నాగార్జున




సునీల్, శివాజీ, అఖిల్, భాగ్యశ్రీ, నాగార్జున, బ్రహ్మాజీ, సూర్యదేవర నాగవంశీ

"సీమలో జరుగుతున్న మహాభారతమే 'లెనిన్' సినిమా. ఇందులో ఎక్కడా అఖిల్ కనిపించడు.. లెనిన్ మాత్రమే కనిపిస్తాడు. ఈ చిత్రం చూశాక అతన్ని అందరూ తమ ఇళ్లకు తీసుకెళ్లిపోతారు" అన్నారు అక్కినేని నాగార్జున. అఖిల్ అక్కినేని, భాగ్యశ్రీ జంటగా నటించిన ఈ చిత్రాన్ని మురళీ కిశోర్ అబ్బూరు తెరకెక్కించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 10న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం రాత్రి తిరుపతిలో ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. నిర్మాత నాగార్జున మాట్లాడుతూ.. "మురళీ ఈ స్క్రిప్ట్ వినిపించడానికి వచ్చినప్పుడు.. ఇది శ్రీరామాపురంలో జరిగే కథని చెప్పారు. మా నాన్న పుట్టిన ఊరు పేరు కూడా అదే అవడంతో కాస్త సెంటిమెంట్‌గా అనిపించింది. కథ విన్నాక చాలా పాత్రలు.. దాంట్లోని విభిన్నమైన కోణాలు కనిపించాయి. దీంట్లోని ట్విస్ట్‌లు కచ్చితంగా ఎవరి ఊహలకీ అందవు. ఇందులో ఓ అందమైన ప్రేమ కథ ఉంది. దీనికి భారతి పాత్ర గుండె చప్పుడులా ఉంటుంది. ఆ పాత్రని భాగ్యశ్రీ చాలా అద్భుతంగా చేసింది. ఇది రాయలసీమ నేపథ్యంలో సాగే కథ. అఖిల్ ఇప్పటిదాకా అర్బన్ కథలే చేశాడు.. ఈ చిత్రానికి సెట్ అవుతాడా అని కాస్త భయపడ్డా. కానీ, ఈ సినిమా చూశాక నేనే కాదు.. అందరూ ఆశ్చర్యపోయారు. అఖిల్ లెనిన్‌గా మారిపోయాడు. ఈ సినిమా చూశాక ప్రతి ఒక్కరూ లెనిన్ స్నేహాన్ని.. అతని ప్రేమను.. తన పగను ప్రేమిస్తారు. అతన్ని మీతో పాటు ఇళ్లకు తీసుకెళ్లిపోతారు. మాకూ అదే సంతోషం. జులై 10న వస్తున్నాం.. మనవాడు కొడుతున్నాడు" అన్నారు.

సినిమా సింగిడి Cinma Singidi

సోమవారం
6-7-2026




# 'రామాయణ'లో నా పాత్ర చిన్నదే

**కాజల్ అగర్వాల్**

బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, స్టార్ హీరో యశ్ ప్రధాన పాత్రల్లో, నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ'. ఈ భారీ ప్రాజెక్టులో తాను మండోదరి పాత్రలో నటిస్తున్నట్లు నటి కాజల్ అగర్వాల్ తాజాగా వెల్లడించారు. అయితే, తొలి భాగంలో తన పాత్ర నిడివి తక్కువే ఉంటుందన్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కాజల్ మాట్లాడుతూ.. సినిమా గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "మేము ఇప్పటివరకు 'రామాయణ' మొదటి భాగానికి సంబంధించిన షూటింగ్ మాత్రమే పూర్తి చేశాం. ఈ సినిమాలో నేను మండోదరి పాత్ర పోషిస్తున్నాను. లంకలో వచ్చే సన్నివేశాలు తక్కువగా ఉంటాయి. కాబట్టి నా పాత్ర నిడివి సహజంగానే తక్కువగా ఉంటుంది. అయినప్పటికీ ఇలాంటి భారీ ప్రాజెక్టులో భాగం కావడం చాలా సంతోషంగా ఉంది. యశ్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం గొప్ప అనుభవం. యశ్ ఒక అద్భుతమైన నటుడు. సినిమా కోసం ఆయన బాగా శ్రమిస్తున్నారు. నమిత్ మల్హోత్రా నిర్మాణంలో తెరకెక్కుతున్న 'రామాయణ' రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొదటి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి విడుదల కానున్నాయి. ఈ సినిమాలో రణ్‌బీర్, యశ్, సాయి పల్లవితో పాటు సన్నీ దేవోల్, రవి దూబే, రకుల్ ప్రీత్ సింగ్, అరుణ్ గోవిల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇక, కాజల్ ప్రధాన పాత్రలో నటించిన డ్రామా థ్రిల్లర్ 'ది ఇండియా స్టోరీ' జులై 24న థియేటర్లలోకి రానుంది. చేతన్ డీకే దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శ్రేయాస్ తల్పడే కీలక పాత్ర పోషించారు. మరోవైపు, గోపీచంద్ మలినేని దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఓ సినిమాలోనూ కాజల్ కథానాయికగా అలరించనున్నారు.

## అడిగి తీసుకుంటే భిక్ష.. వాళ్లు పిలిచిస్తే గౌరవం

అవార్డులు అడిగి తీసుకుంటే భిక్ష అవుతుందని.. అదే వారు పిలిచి ఇస్తే గౌరవమని నటుడు రాజేంద్ర ప్రసాద్ అన్నారు. చిత్ర పరిశ్రమకి అందించిన సేవలకి గానూ ఆయన ఇటీవల భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆయన ఆదివారం



హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు. "నాకు పద్మశ్రీ రావడం ఆలస్యమైన మాట వాస్తవం. అదంతా ఒక ప్రక్రియ ప్రకారం జరుగుతుంది. ఆ విషయంలో నేను వెనకబడ్డానేమో నాకు తెలియదు. కానీ, నేనెప్పుడూ అవార్డుల గురించి ఆలోచన చేయలేదు.. ఆరా తీయలేదు. పీవీ నరసింహారావు ప్రధానిగా ఉండగా 'ఆయన్ని అవార్డు అడగకపోయారా? కాదంటారా?' అని ఒకరు సూచన చేశారు. కానీ, మనం అలా అడిగి తీసుకోవడం భిక్ష. వారు ఇవ్వడం విలువ, గౌరవం. నాకు ఈరోజుకు గౌరవంతో వచ్చింది. నేను ఏరోజూ డబ్బుల గురించి ఆలోచించలేదు. మంచి సినిమాలు తీద్దామనే ఉద్దేశంతో విజయ చాముండేశ్వరి పతాకంపై 'మేడమ్', 'రాంబంటు' చిత్రాలు నిర్మించా. వీటిలో 'మేడమ్' చిత్రానికి గానూ నంది అవార్డుల్లో ఉత్తమ నటి స్పెషల్ జ్యూరీని ప్రకటించారు. ఏఎన్నార్ స్వయంగా చేసిన ప్రతిపాదన వల్లే ఆ అవార్డు దక్కింది. అయితే 'రాంబంటు' తీశాక నిర్మాతగా మనం పనికిరామని అర్థమైంది. ఆ దెబ్బకి అన్నపూర్ణ స్టూడియోస్ పక్కన అర ఎకరం అమ్మేశా" అన్నారు. తానిప్పటికే ఐదు తరాల నటులతో కలిసి పని చేశానని.. నేటి దర్శకులు తన కోసం కొత్త పాత్రలు రాయడం అదృష్టమని పేర్కొన్నారు. ప్రస్తుతం 'క్విక్ గన్ మురుగన్'కి సీక్వెల్‌గా 'క్విక్ గన్ మురుగన్ 2' చేయనున్నట్లు చెప్పారు. దీనికి మూడు, నాలుగు భాగాలు కూడా వస్తాయన్నారు. అలాగే ప్రస్తుతం ఓ సినిమాలో వేంకటేశ్వరస్వామి పాత్రలో నటిస్తున్నట్లు రాజేంద్ర ప్రసాద్ తెలియజేశారు.

## సంక్రాంతి లక్ష్యంగా..

ఈ సంక్రాంతికి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించారు కథానాయకుడు రవితేజ. ఇప్పుడాయన వచ్చే ముగ్గుల పండగ కోసం మరో సినిమాని సిద్ధం చేసే పనిలో పడ్డారు.



ప్రస్తుతం తను 'ఇరుముడి'ని ముగించే పనిలో ఉన్న సంగతి తెలిసిందే. ఇది వచ్చే నెలలో థియేటర్లలోకి రానుంది. అయితే ఈలోగానే దర్శకుడు హసిత్ గోలితో కలిసి ఓ కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టనున్నారు .రవితేజ. ఇందులో ఆయనతో పాటు హీరో శ్రీవిష్ణు కూడా కలిసి సందడి చేయనున్నట్లు తెలిసింది. ఇది హసిత్ శైలికి తగ్గట్లుగా వైవిధ్యభరితమైన వినోదాత్మక కథతో ముస్తాబు కానుందని తెలుస్తోంది. ఈ సినిమా ఈ నెలలోనే పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలవుతుందని.. వచ్చే నెల నుంచి రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభమవుతుందని సమాచారం. సంక్రాంతి లక్ష్యంగానే బరిలో దింపేందుకు చిత్ర వర్గాలు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

### లోకేశ్ కనగరాజ్ నిర్మాణంలో

## రెజీనా చిత్రం?

'ఖైదీ', 'విక్రమ్', 'కూలీ' లాంటి విజయవంతమైన చిత్రాలతో దర్శకుడిగా ప్రేక్షకుల్ని మెప్పించారు లోకేశ్ కనగరాజ్. త్వరలో 'డిసి' చిత్రంతో కథానాయకుడిగా తెరపై సందడి చేయడానికి సన్నద్ధమవుతున్న ఆయన.. ఇప్పుడు నిర్మాతగా ఓ మహిళా ప్రాధాన్య చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. రాబోయే ఈ సినిమాలో కథానాయికగా రెజీనాను ఎంపిక చేశారట లోకేశ్. విశాల్ వెంకట్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారని, ఇప్పటికే ఈ చిత్ర షూటింగ్ కూడా మొదలైనట్లు సమాచారం. త్వరలో ఈ సినిమాకి సంబంధించిన పేరు, కథాంశంతో పాటు తదితర వివరాల్ని అధికారికంగా ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నారని తమిళ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.




Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737